ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 249, పేజీలు : 10+4 వెల : 8.00

రూ. 1500 కోట్ల హెరాయిన్ పట్టివేత 2లో
దేవాదయ శాఖపై రెవెన్యూ పెత్తనం ఏమిటి: స్వామి స్వరూపానంద 7లో

# వికేంద్రీకరణకు 'విశాఖ గర్జన'


శనివారం జెఎసి సమావేశంలో పలువురు నేతలు

### పరిపాలనా రాజధానికి మద్దతుగా 15న భారీ ర్యాలీ
### మూడు ప్రాంతాల అభివృద్ధికి ముక్తకంఠంతో ఆమోదం తెలిపిన జెఎసి
### అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా జెఎసి ఆవిర్భావం: మంత్రి గుడివాడ
### ఎమ్మెల్యే పదవి రాజీనామాకు సిద్ధమన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

**విశాఖపట్నం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిపాదించిన అభివృద్ధి వికేంద్రీకరణకు మేధావులు, ప్రముఖులతో ఏర్పడిన జెఎసి ఏకగ్రీవంగా తీర్మానించింది. మూడు రాజధానులకు మద్ధతుగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని శనివారం జెఎసి ప్రకటించింది. విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటు, వికేంద్రీకరణకు మద్ధతుగా జెఎసి ఏర్పాటైంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్ కన్వీనర్‌గా, కో-కన్వీనర్‌గా దేముడులను ప్రకటించారు. ఈనెల 15న విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ఏర్పాటుకు మద్ధతుగా భారీ ర్యాలీ నిర్వహించాలని జెఎసి నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మండల, నియోజకవర్గస్థాయి సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్టు జెఎసి ప్రకటించింది. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖకు రాజధాని, అన్ని ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా జెఎసి ఏర్పాటు చేశామన్నారు. విశాఖ రాజధానిపై రెఫరెండానికి సిద్ధమని ప్రకటించారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వికేంద్రీకరణకు, విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ఏర్పాటుకు మద్ధతుగా తన పదవికి రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు.

విశాఖపట్నానికి వాయు, జల, రైలుమార్గాల ద్వారా అనుసంధానం ఉందని, హైదరాబాద్, చైన్నె, బెంగళూరు వంటి పెద్ద నగరాలతో పోటీపడే సామర్థ్యం ఉందన్నారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల వికేంద్రీకరణ తర్వాత పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మరోసారి తేల్చి చెప్పారు. వికేంద్రీకరణ కోసం రాజీనామాకు సిద్ధమని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రకటించారు. అక్కడే ఉన్న జెఎసి కన్వీనర్, పూర్వపు ఆచార్యులు లజపతిరాయ్‌కు ధర్మశ్రీ రాజీనామా లేఖను అందించారు. టిడిపి నేత అచ్చెన్నాయుడుకు దమ్ముంటే వికేంద్రీకరణకువ్యతిరేకంగా, అమరావతికి మాత్రమే మద్ధతుగా మళ్లీ టెక్కలి నుంచి మళ్లీ పోటీ చేయాలని ధర్మశ్రీ సవాల్‌చేశారు. ఎపిఅభివృద్ధికి ఆధునిక చిహ్నంలా నిలుస్తోందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికికోసం సిఎం జగన్ తీసుకున్న నిర్ణయం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్శిటీ పూర్వపు ఉపకులపతి బాలమోహన్ దాస్, ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి కెకె రాజు, కొయ్య ప్రసాద్ రెడ్డి తదితర్లు ప్రసంగించారు. రాజకీయప్రతినిధులు, లాయర్లు, రిటైర్డ్ ఆచార్యులు, ప్రొఫెసర్లు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మద్దతు లేని
# 3 రాజధానుల ఉద్యమం
### ఏకైక రాజధానిగా అమరావతే ఉండాలన్న రైతులు

**సచివాలయం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ప్రజల్లో లేని ఉద్యమాన్ని ప్రభుత్వం బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తుందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండేళ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు రాజధానులు ఉండాలంటూ ప్రకటించినప్పటికి ఏ ఒక్క ప్రాంతం నుంచి కూడా డిమాండ్ రాకపోవడం ఇందుకు నిదర్శనం. అమరావతి రాజధానిగా ఏర్పాటుచేసి నాలుగేళ్లు గడవక ముందే అధికార ప్రభుత్వం రాజధాని మార్పుపై రాజకీయ లబ్ధికోసం ప్రయత్నించడం సరికాదని పలుస్వచ్ఛంద సంస్థలు మేధావుల ఫోరం, కమ్యూనిస్టు నేతలు, అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ఏకైకరాజధానిగాఅమరావతిని కొనసాగించాలన్న ఉద్యమానికి అన్ని ప్రాంతీయ పార్టీలు, జాతీయపార్టీలు మద్ధతు పలుకుతుండడం విశేషం. ఈ సందర్భంలో న్యాయస్థానాలు సైతం రాజధానిపై స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వ నిర్ణయంపై పురలాచించుకోవాలని సూచించడం అందరికీ తెలిసిన విషయమే. రాజ్యాంగబద్ధంగా శాసనమండలి, శాసనసభల్లో ఆమోదం పొందకుండా మూడు రాజధానుల ఏర్పాటు సాధ్యం కాదని తెలిసి ప్రజలను గత రెండేళ్లుగా అయోమయానికి గురిచేయడంలో అధికార ప్రభుత్వం సఫలీకృతమైంది. రాజధానిగా అమరావతిని నిర్ణయించే ≫2


శనివారం అమలాపురంలో మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి

### రావులపాలెం కాల్పుల ఘటనలో
## ఏడుగురు అరెస్టు
### జువైనల్ కోర్టుకు మైనర్

**అమలాపురం,అక్టోబరు 8, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం కాల్పుల ఘటనలో ఏడుగుర్ని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సీహెచ్.సుధీర్ కుమార్‌రెడ్డి తెలిపారు.ఇదే కేసులో గతంలో ఒకరిని అరెస్ట్ చేసామని, శనివారం మరో ఆరుగురిని అరెస్ట్ చేసామని, అందులో ఒకమైనర్ ఉన్నాడని అమలాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. రావులపాలెంకు చెందిన గుడిమెట్ల ఆదిత్యారెడ్డిపై సెప్టెంబర్ 27న కాల్పులు జరిగిన ఘటనపై సాగిరాజు అప్పల త్రినాధవర్మ, పొలుమాటి సుధీర్‌కుమార్, పితాని భగత్ నాగదుర్గాప్రసాద్, కడలి సుధీర్‌కుమార్, యర్రంశెట్టి మురళీకృష్ణ, ఎస్.కె.రబ్బానీతో పాటు బాల నేరస్తుడును అరెస్ట్ చేసామని తెలిపారు. వ్యసనాలకు బానిసలై, సులువుగా డబ్బు సంపాదించాలనే దురభిప్రాయంతో అందరూ ఏకస్తులై ధనికులు, వడ్డీలకు అప్పులిచ్చేవారి మీద నిఘా పెట్టుకుని ≫2

## ప్రేమించలేదని
# కడతేర్చాడు..
### యువతిపై కత్తితో దాడిచేసి కిరాతకంగా హత్య
### మానవ మృగాన్ని అదుపులోకి తీసుకున్న పెదపూడి పోలీసులు

**కాకినాడ, అక్టోబరు 8, ప్రభాతవార్త బ్యూరో:** సభ్య సమాజం తలదించుకునే విధంగా మానవ మృగం ఓ యువతిపై కత్తితో దాడిచేసి హత్య చేసి కాలరాయడం సంచలనం రెకెత్తించింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో కోరాడ గ్రామపరిధిలోని గుబ్బలవారి పాలెంకి చెందిన గుబ్బల వెంకట సూర్యనారాయణ అనే యువకుడు గత కొంతకాలంగా ఆ యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే ఆమె నిరాకరించిందనే సాకుతో ఆ యువతిని అతి కిరాతకంగా రోడ్డుపై నరికి చంపడం స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మృతురాలు తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ కరపగ్రామంలో క్లినిక్ సెంటర్లో పనిచేస్తోంది. డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. గుబ్బల వెంకట సూర్యనారాయణ అనే ఉన్మాది యువకుడు బిక్కవోలు మండలం బాలవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతను గత కొంతకాలంగా తన అమ్మమ్మ కోరాడ గ్రామంలో ఉంటూ సిప్పింగ్ కంపెనీలలో ఉద్యోగం చేస్తున్నాడు.

గత కొంతకాలంగా ఫోన్ చేసి ఆ అమ్మాయిని తరచుగా ఇబ్బందికి గురిచేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఆ ప్రాంతంలో కోరాడ నుండి కాండ్రేగులకు స్కూటీపై వెళ్తున్న యువతిని వెనుక నుండి ఢీకొట్టి పడిపోయిన యువతిపై విచక్షణా రహితంగా కత్తితో వెనుక నుండి దాడి చెయ్యడం జరిగింది. తీవ్ర రక్త స్రావంతో కొన ఊపిరితో ఉన్న ఆమెను స్థానిక రైతులు 108కు ఫోన్ చేసి వచ్చే సరికి ఆమె చనిపోవడం జరిగింది. దీంతో సూర్యనారాయణను రైతులందరూ చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పెదపూడి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఆమెను జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి తండ్రి లేదని తల్లి హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకోవడానికి వెళ్లడం జరిగింది. వీటన్నింటిపై వివరాలను సేకరించి గుబ్బల వెంకట సూర్యనారాయణపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని పెదపూడి ఎస్సై పి.వాసు తెలిపారు. హత్యకు గురైన ఆమె మృతదేహాన్ని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, కాకినాడ ఎంపి వంగా గీతలు జీజీహెచ్ ఆసుపత్రిని సందర్శించారు. మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

యువతి హత్య ఉదంతం తీవ్రంగా కలిసివేసిందని, నిందుతుడికి వారం రోజుల్లోగా చార్జిషీట్ వేసేలా చర్యలు చేపడతామని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. యువతిపై విచక్షణా రహితంగా దాడి చెయ్యడం దారుణమన్నారు. నిందితుడికి శిక్షపడేలా చర్యలు చేపట్టి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

## ఆక్వా రైతులకు నష్టం కలిగిస్తే
# చర్యలు తప్పవు: సిఎం
### ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపార సిండికేట్‌లు పెంచడంపై సిఎం జగన్ అసహనం
### వ్యవసాయంతో పాటు ఆక్వారంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేస్తాం
### ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుకోసం ఫిషింగ్ హార్బర్లు: సిఎం



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆక్వా రైతులకు నష్టంకలిగించాలని చూస్తే ఎంత మాత్రం సహించమని సిఎం జగన్మోహనరెడ్డి హెచ్చరించారు. ఆక్వా ఫీడ్ ధరలను వ్యాపారులు సిండికేట్ మారి భారీగా పెంచడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. మేత ధరలు పెంచి ఆక్వా ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అసహనం వ్యక్తం చేసారు. ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టంపై ఆరాతీసి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సిదిరి అప్పలరాజుతో పాటుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ,సీనియర్ ఉన్నతాధికారులు విజయానంద్, పూనం మాల కొండయ్య,కన్నబాబు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు.

ఉత్పతి వున్నా చేపలు, రొయ్యలు పెంపకానికి వాటి మేత ధరలు అధికంగా పెరగడం సమస్యగా మారింది. ఆక్వారంగంపై పెట్టుబడికి తగిన రేటు, ఉత్పత్తి,.ఎగుమతి రంగాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే సందర్భంగా ఆక్వాఫీడ్ ధరలను వ్యాపారులు జట్టు కట్టి పెంచేసారు. అయితే ఆక్వా ఉత్పత్తుల ధరలు తగ్గించారని వివరించారు.దీని వలన ఆక్వారంగం తమకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందని వివరించారు.ఈ ఇబ్బందులను రైతు సంఘాలు,ఇతర నిఘా వర్గాలు ద్వారా సీఎం జగన్‌కు సమాచారం అందించింది. పలువురు రైతులు సైతం సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసారు. వీటన్నింటిని తీవ్రంగా తీసుకున్న సిఎం జగన్ ఆయా వ్యవహారంపై తగిన రీతిలో చర్యలు తీసుకోవాలని అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఆక్వా రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. తన దృష్టికివచ్చిన అంశాలను తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి జగన్ రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి మేత విషయంలో రైతులకు ఇక్కట్లు కలిగిస్తున్న అంశంపై మంత్రులు,.అధికారుల కమిటీ నివేదికను అనుసరించి చర్యలు తీసుకున్నామన్నారు.ఫీడ్ మార్కెట్ ధరకు భిన్నంగా పెంచి అమ్ముతున్న ఆక్వాఫీడ్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తామన్నారు.ఆకార్వరంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టిందన్నారు.

మనం రాష్ట్రఆక్వారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోన్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. మత్స్యసంపద ఉత్పత్తి, ఎగుమతి రంగాల్లో అనువ్య ఫలితాలను సాధిస్తామన్నారు. రాష్ట్రంనుంచి అధికంగా ఆక్వారంగం నుంచి ఎగుమతులు బాగానే ఉన్నాయన్నారు.అయితే ఆక్వా రైతులకు వ్యాపారుల నుంచి రావాల్సినంత సహకారం లేదంటున్నారన్నారు.ఈ సమస్యను అధిగమించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి వీలుగా రైతులకు సహకరించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆక్వా ఉత్పత్తుల క్వాలిటీ పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్బీకెల ద్వారా ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో మెరైన్ ఉత్పత్తుల్లో 46 శాతం రాష్ట్రంనుంచే జరుగుతున్నాయన్నారు. అందుకనే ఈ రంగాన్ని తగినవిధంగా ప్రోత్సహించాలన్నారు.సింగిల్ డెస్క్ పద్దతిలో పరిశ్రమలకు అనుమతుల విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. అత్యంత పారదర్శక విధానంలో భాగంగా ఈ మార్పులను ≫7



## సచివాలయాల్లోనే ఇక
# రిజిస్ట్రేషన్ సేవలు
### ప్రయోగాత్మకంగా కృష్ణా జిల్లాలో 103 సచివాలయాలు ఎంపిక
### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సమస్త సేవలు అందిస్తున్న గ్రామ వార్డు సచివాలయాలు కేంద్రంగా స్థిరాస్థి క్రయ, విక్రయాలు, ఇతర లావాదేవీల రిజిస్ట్రేషన్ చేపట్టేలా ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలను వెల్లడించారు.

ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాలోని సచివాలయాల్లో ప్రయోగత్మకంగా ప్రారంభమైన రిజిస్ట్రేషన్ సేవలు, మరికొన్ని సచివాలయాలకు విస్తరించేందుకు ప్రభుత్వం తాజాగా పలు సచివాలయాలను ఎంపిక చేసిందన్నారు. ఈమేరకు కృష్ణా జిల్లాలో ప్రయోగాత్మకంగా 103 సచివాలయాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ప్రభుత్వం అందించిన 9 ప్రతిపాదనలకు త్వరిత గతిన పరిష్కరించాలని ప్రధానమంత్రి కార్యాలయాన్ని విజయసాయి రెడ్డి ≫2



### రాష్ట్రంలో మూడు రోజుల పాటు
## రాహుల్ పాదయాత్ర

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ పూర్వపు అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 14న ఎపి లోకి ప్రవేశిస్తుంది.మూడు రోజులపాటు ఈ యాత్ర జరుగుతుంది.ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతున్న రాహుల్ యాత్ర కర్ణాటక, ఎపి సరిహద్దులకు ఈ నెల 14న చేరుకుంటుంది. ఎపిలోని అనంతపురం జిల్లా డీహీరేహాళ్‌కు చేరుకుంటుంది.14న జరిగే యాత్ర తరువాత రాహుల్ తన పాదయాత్రకు నాలుగు రోజుల పాటు విరామం ఇవ్వనున్నారు.ఆ తరువాత తిరిగి 18 ఎపిలో యాత్రను రాహుల్ యాత్రను కొనసాగిస్తారు.21దాకా ఎపిలోనే యాత్ర సాగిస్తారు. యాత్రకు అనుమతిని కోరుతూ పిసిసి నేతలు గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, రాజీవ్ రతన్‌లు శనివారం డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని కలుసుకున్నారు. యాత్ర రూట్ మ్యాప్‌ను అందించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ఎపిలో ముగిసిన తరువాత హైదరాబాద్‌లో ప్రవేశిస్తుంది.

## దారీ తెన్నూ లేని
# కష్టాల 'కొండ'!
### పుణ్యక్షేత్రానికి అవతల కిలోమీటర్ల క్యూలైన్లు
### ఔటర్‌రింగురోడ్డుపై కనీస సౌకర్యాలు కరవే
### తిరుమలలో సామాన్యభక్తుల మొర వినేవారే లేరు!

**పద్మనాభమ్/తిరుమల**

కష్టాలు తీరితే నీకొండకు వచ్చి మొక్కులు తీర్చుకుంటామని వేడుకున్న లక్షలాదిమంది భక్తులకు ఏడకొండలపై కిలోమీటర్లు దూరం వెలుపల వ్యాపించిన క్యూలైన్లు కనీస సౌకర్యాలకు దూరం చేశాయి. గత మూడురోజులుగా పెరిగిన విపరీత భక్తుల రద్దీతో వెంకన్న దర్శనానికి 48 గంటలుపైగానే సమయం పడుతుండటంతో సామాన్యభక్తులకష్టాలు ఏపాటివో అర్థమవు తుంది. మారిన వాతావరణంతో చిరుజల్లులు, అప్పుడప్పుడు జోరువర్షానికి తోడు చలి గాలులు వీస్తుండటంతో క్యూలైన్లలోనే భక్తుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. పుణ్యక్షేత్రంలో జనసంచారం మధ్య ఉన్న భక్తుల అదనపు క్యూలైన్లను సాలకట్ల బ్రహ్మోత్సవాల ముగింపుతో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీతో కొండకు ఐదుకిలోమీటర్లు వెలుపల ఔటర్‌రింగురోడ్డుపై ఏర్పాటుచేశారు. పాపవినాశనమ్‌కెళ్లే మార్గంలో గోగర్భమ్‌డ్యామ్ వద్ద నుంచి ఈ అదనపు క్యూలైన్లలో సర్వదర్శనం భక్తులు ప్రవేశిస్తే మేదరమిట్ట, ఎస్వీ మ్యూజియం, నారాయణగిరి ఉద్యానవనాలు మీదుగా వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకోవాల్సి ఉంది. ఇంతదూరం చుట్టి రావడానికి సుమారుగా 20గంటలు పైగా సమయం పడుతోంది. శుక్రవారం ఉదయం 6గంటలకు గోగర్భమ్‌డ్యామ్ వద్ద క్యూలైన్లలో ప్రవేశించిన కర్నాటక భక్తులు శనివారం



మధ్యాహ్నం 2గంటలకు ఏటిసి క్యూలైన్‌కు చేరుకున్నారు. తమకెందుకీ కష్టాలు స్వామీ అంటూ భక్తులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

ఇదివరకు అదనపు క్యూలైన్లు తిరుమలలోనే రాంభగీచా అతిధిగృహాలు, పాత అన్నప్రసాదం భవనం సమీపం, లేపాక్షి కూడలి నుంచి భక్తులు ప్రవేశించేవారు.ఈ ప్రాంతాలు నిత్యం భక్తుల కదలికలతో, స్థానికులతో కిటకిటలాడుతుంది. ఇప్పుడు అదనపు క్యూలైన్లు తిరుమల వెలుపల అటవీ ప్రాంతంలో కిలోమీటర్లు దూరంఉండటంతో ఎప్పుడు చిరుతపులులు, విషసర్పాలు, జంతువులు వస్తాయోననే భయానికి తోడు కనీసం తాగునీరు, అన్నప్రసాదాలు, చిరుతిండ్లుకూడా దొరకని దుర్భర పరిస్థితిగా మారింది. శనివారం ఉదయానికి తిరుమలలో 1.50లక్షలమంది వరకు భక్తులు ఉన్నారు. ఈరద్దీ శనివారం సాయంత్రానికి మరింత పెరిగింది. పెరిగిన రద్దీతో సుమారు 2లక్షలమందిపైగా భక్తులు తిరుమలకొండపై ఉన్నట్లు అంచనా. ఆదివారంకూడా కలసి రావ ≫2

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
### శ్రీకాకుళంపై తీవ్ర ప్రభావం

**విశాఖపట్నం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** 9న తేదీన బంగాళాఖాతంలో మరో అల్పపీడన ద్రోణి ఏర్పడుతుందని దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్ర అధికారులు ప్రకటించారు. దీని ప్రభావం శ్రీకాకుళం జిల్లాపై అధికంగా ఉంటుందని, ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే అల్పపీడన ప్రభావంతో గత రెండురోజుల నుంచి కోస్తా, రాయలసీమలోని పలు చోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలో గత నాలుగు రోజులుగా పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలతో పాటు ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లాల్లోని పలుచోట్ల అక్కడక్కడ చినుకులు పడ్డాయి. ఆదివారం పలుచోట్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. 9వ తేదీ ఏర్పడే అప్పపీడనం శ్రీకాకుళం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపనుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

వార్త, విజయవాడ, ఆదివారం, 9 అక్టోబరు 2022




# చంద్రునిపై మొక్కలపెంపకం!

## ఆస్ట్రేలియా వర్సిటీ పరిశోధనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భూమిపైలాగ జీవరాశులకోసం ఏళ్లతరబడి శాస్త్రవేత్తలు ప్రయోగాలు, పరిశోధనలుచేస్తున్నారు. మార్స్ పై అన్వేషణ నిరంతరం కొనసాగుతోంది. చంద్రుడిపై కొత్త ఏదైనా చేపట్టేఅవకాశాలుకూడా శాస్త్రవేత్తలు పరిశోధిస్తున్నారు. ఇందులోభాగంగా 2025 నాటికి చంద్రుడిపై మొక్కలుపెంచుతామని ఆస్ట్రేలియాకు చెందినపరిశోధకులు చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకప్రణాళిక కూడా ప్రకటించారు. లూనారియా వన్ అనే ఆస్ట్రేలియన్ స్టార్టప్ చంద్రునిపై మొక్కలను పెంచే ప్రణాళికలను ప్రకటించింది. చంద్రుని ఉపరితలంపై మొక్కలజీవితం వృద్ధిచెందుతుందా లేదా అనిపరిశోధించడానికి తన ప్రాజెక్టును ప్రారంభించింది. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీలోని అసోసియేట్ ప్రొఫెసర్, కంపెనీ సైన్స్ సలహాదారు కైట్లిన్ బేయర్డ్ మాట్లాడుతూ మొక్కల అంకురోత్పత్తి పరిజ్ఞానం ఉపయోగించుకునే అవకాశమే ఈ మిషన్ అన్నారు. ప్రాజెక్టుకోసం మొక్కలు ఎంత త్వరగా మొలకెత్తుతాయి. చెడువాతావరణపరిస్థితుల్లో ఎంతమేర తట్టుకుంటాయన్న అంశం ఆధారంగా ఎంపికచేస్తామన్నారు. పరిశోధన స్థిరమైన ఆహార ఉత్పత్తి కొత్తపద్ధతులను తెరుస్తోందని, ఆహార భద్రతను ప్రోత్సహిస్తుందని ఈ బృందం భావిస్తోంది. చంద్రునిపై మొక్కలను పెంచేందుకు ఒక వ్యవస్థను నిర్మిస్తే భూమిపై అత్యంత సవాలుగా ఉన్న కొన్ని వాతావరణాల్లో ఆహారాన్ని పెంచే వ్యవస్థను నిర్మించుకోవచ్చని బేయర్డ్ పేర్కొన్నారు. ఈ మిషన్‌కోసం డీహైడ్రేట్‌చేయబడిన నిద్రాణమైన విత్తనాలు, మొక్కలు ప్రత్యేకంగా రూపొందించిన గది ద్వారాపంపించబడతాయని, దీన్ని పంపించేందుకు బెరెషీట్2, అంతరిక్ష నౌక సహాయం తీసుకుంటారు. ఇజ్రాయిలీ మూన్‌మిషన్‌ని చంద్రునిపై దిగిన తర్వాత అవి మొలకెత్తుతాయని, నీటి ద్వారా మరోసారి క్రియాశీలకం అవుతాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలకు అందుబాటులో ఉంచిన డేటాతో వాటిపెరుగుదల ఆరోగ్యం 72 గంటలపాటు పర్యవేక్షిస్తారు. ఈ బృందంలో ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్, దక్షిణాఫ్రికా, అమెరికాలకుచెందిన శాస్త్రవేత్తలున్నారనితెలిపారు.



శనివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిలభారత వైశ్ మహాసమ్మేళన్ రెండో రోజు కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్ కుమార్ సంఘీ

# ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి విధానం మేలు

## అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్‌లో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

**ప్రయాగ్‌రాజ్:** ఒక జిల్లా..ఒక ఉత్పత్తి అనే ప్రభుత్వ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైశ్ వర్గాలకు అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 75 జిల్లాలు ఉన్నాయని, ప్రతి జిల్లా ఏదో ఒకదానికి ప్రసిద్ధి అని సంఘీ గుర్తు చేశారు. ప్రభుత్వ విధానాన్ని అనుసరించడం వల్ల వ్యాపారంలో మరింత అభివృద్ధికి అవకాశముంటుందన్నారు. యుపిలో రెండు రోజులపాటు జరిగిన అఖిలభారత వైశ్ సమ్మేళన్‌లో గిరీష్‌సంఘీ పాల్గొని ప్రసంగించారు. యుపి మంత్రులు నందిగోపాల్ నంది మాలక్ష్మీ, కపిల్‌దేవ్ అగర్వాల్, రవీంద్ర జైస్వాల్, వైశ్ మహా సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌సంఘీ, యుపి అధ్యక్షుడు సుధీర్ ఎస్.హల్వాసియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
విదేశాల్లో ఉన్న ఎన్ఆర్‌ఐల జనాభా మన దేశ జనాభాలో ఒక్క శాతమే అయినా, వారి జీడీపీ దేశ జీడీపీకి సమానంగా ఉన్నదని గిరీష్‌సంఘీ పేర్కొన్నారు. వైశ్యులు నిస్వార్థంగా పని చేస్తే అమెరికాను మనం అధిగమించగలమని, చైనాను ఓడించడం మనకు ఎడమచేతి వాటమని సంఘీ అన్నారు. యుపి మహా సమ్మేళన్ వైశ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపాల్ ఎం మోర్ మాట్లాడుతూ.. రాబోయే పదేళ్ల వైశ్ వర్గానికి చెందుతాయన్నారు. ఈ పదేళ్లలో చిన్న,పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని ఓ సీనియర్ మంత్రి తనతో చెప్పారని ఆయన తెలిపారు. లక్నోలోని పార్కుకు, రోడ్డుకు వైశ్ సమాజ్‌కు చెందిన దివంగత దౌజీగుప్తా పేరు పెట్టాలని యుపి ప్రభుత్వాన్ని కోరామని, అది ఇంకా జరగలేదని గుర్తు చేశారు. కార్యక్రమం కోఆర్డినేటర్ వివేక్ అగ్రహరి, స్వాగత వక్త సంజయ్‌గుప్తా కుల జనాభా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయగా, సభికులు చప్పట్లతో మద్దతు తెలిపారు.



1-2 గేట్ల నుండి విడుదల అవుతున్న నీరు

## శ్రీశైలం రిజర్వాయర్ నుండి

# కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలం ప్రాజెక్టు, అక్టోబరు 8,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటి విడుదల కొనసాగుతుంది. జలాశయం వచ్చిచేరుతున్న వరద నీటి అంచనవేస్తు దిగువకు నీటిని విడుదల చేసే ప్రక్రియ జలాశయం ఇంజనీర్లు కొనసాగిస్తున్నారు.అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.
ఈ నేపథ్యంలోనే శ్రీశైలం 5 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేసిన అధికారులు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో అధికారులు 3 గేట్లను మూసివేసి కేవలం 2 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి దిగువ సాగర్‌కు 55,692 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల నుండి 62,025 క్యూసెక్కులనీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 42,317 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 51,324 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,55,666 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుతుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.9198 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణ రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రంల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,297 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

# ఏడుగురు అరెస్టు

>> వారింట్లో అనుకూలమైన సమయంలో నేరాలకు పాల్పడాలనుకున్నారని తెలిపారు.ఎంచుకున్నవారిని బంధించి వారింట్లో ఉన్న నగలు,నగదును దోచుకుని,వారిని కిడ్నాప్ చేసి,అధిక మొత్తంలో ఇంకా డబ్బులు డిమాండ్ చేసి తీసుకోవాలని వారి నిర్ణయం అని తెలిపారు. ఆ నేరం చేసే సమయంలో ఎవరైనా అడ్డువచ్చినా, పట్టుకోవాలని ప్రయత్నించినా అవసరమైతే కాల్పులు జరిపి చంపాలని,వారిని బంధించే సమయంలో యాసిడ్ కూడా వారిపై చల్లాలని,మత్తు ఇంజక్షన్ కూడా చేయాలని,ఒకవేళ ఇంటిలోపల ఉన్నవారు తలుపులు తీయకపోతే బాంబులు వేసి తలుపులు బద్దలు కొట్టి లోనికి వెళ్లాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని తెలిపారు.ఆదేరోజు రాత్రి నిందితులందరూ రావులపాలెం అరటిమార్కెట్‌లో సమావేశమయ్యి,రాత్రి గం: 10ల సమయంలో పిర్యాధి అయిన గుడిమెట్ల ఆదిత్యారెడ్డి ఇంటికి వెళ్లి బంధించి డబ్బు, నగలు దోచుకుని కిడ్నాప్ చేయాలని ఆదిత్యారెడ్డి మురళీకృష్ణతో చర్చించారన్నారు.అతని సమాచారం మేరకు పొలుమాటి సుధీర్‌కుమార్,ఆదారి సాయి,పితాని భగత్ నాగదుర్గాప్రసాద్,కడలి సుధీర్‌కుమార్, సాగిరాజు అప్పల త్రినాధరావు, రాజేష్‌వర్మలు రావులపాలెం అరటి మార్కెట్ నుంచి రాత్రి గం: 10ల ప్రాంతంలో ఆదిత్యారెడ్డి ఇంటికి వెళ్లి మెట్లపైభాగంలో కాపుకాసి అతనితో మాట్లాడడం ప్రారంభించారని చెప్పారు. పొలుమాటి సుధీర్‌కుమార్, ఆదారి సాయిలు కిడ్నాప్ చేయడానికి అవసరమైన సామాగ్రిని ఒక బ్యాగ్‌లో ఉంచి, బిల్డింగ్ మెట్ల క్రింద భాగంలో కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆతనిపై ఒక రౌండ్ కాల్పు జరపగా,ఆ రౌండ్ గురితప్పగా ఆదిత్యారెడ్డి వారిపై కేకలువేస్తూ క్రింద పడవేసి ముద్దాయి చేతిలో ఉన్న పిస్టల్‌ను లాక్కున్నాడని ఎస్పీవివరించారు.ఆ సమయంలో పిస్టల్ మ్యాగ్జిన్ క్రిందపడగా,ఎదురుగా ఉన్న కిళ్లీ కొట్టు అసామి ముద్దాయిలవైపు రాగా, రెండవ్యక్తి తన చేతిలో ఉన్న బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారన్నారు.ఈ కేసులో నాటుబాంబులు చుట్టడానికి సహకరించిన వారిని,రెండు ధపాలుగా స్వాధీనం చేసుకున్న తుపాకులను సరఫరా చేసినవారిని ముద్దాయిలుగా గుర్తించి అరెస్ట్ చేసామని ఎస్పీ తెలిపారు. పరాయిలో ఉన్న మిగిలిన ముద్దాయిల గురించి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామన్నారు. అమలాపురం సీసీఎస్,రావులపాలెం పోలీసుల సంయుక్త దర్యాప్తులో పై కేసును చేధించామని ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# రిజిస్ట్రేషన్ సేవలు

>>కోరారు. పిఎం గతి శక్తి స్కీం కింద కర్నూల్, కొప్పర్తిలలో ప్రతిపాదించిన ప్రాజెక్టులు, భోగాపురం, ఎయిర్‌పోర్టు తదితర ప్రాజెక్టులు, భోగాపురం ఎయిర్‌పోర్టు తదితర ప్రాజెక్టుల కొరకు 782 కోట్ల రూపాయల ఆర్థిక సహకారం కోరుతూ సమర్పించిన ప్రాజెక్టులు త్వరగతిన క్లియర్ చేయాలని కోరారు. వర్షాకాలంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, దాని ప్రభావానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వాతావరణ శాఖ నిపుణులు, వ్యవసాయ శాఖ నిపుణులు, విపత్తు నిర్వహణ నిపుణులు ఆ కమిటీలో సభ్యులుగా చేర్చాలని ఆయన కోరారు.

# ఉద్యమం

>> సందర్భంలో అప్పటికే ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్సీ పూర్తి మద్దతు ప్రకటిచండంతో పాటు 33వేల ఎకరాలు సరిపోదంటూ ప్రకటించడం గమనార్హం. అయినప్పటికీ 2019 ఎన్నికల్లో వైఎస్సార్సీ అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి మూడు రాజ ధానులు ఏర్పాటుచేస్తామంటూ అధికారికంగా సిఎం ప్రకటించారు.
ప్రభుత్వ బిల్లును వ్యతిరేకిస్తూ రాజధాని రైతులుకూడా న్యాయస్థానాన్ని ఆశ్రయిం చడంతో న్యాయస్థానం కూడా ఇరు వర్గాల వాదనలు విని రాజధాని రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

## వికేంద్రీకరణకు మద్దతుగా

# చోడవరం ఎమ్మెల్యే రాజీనామా

## స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా అంటూ లేఖ విడుదల

## ఉతుత్తి రాజీనామా అంటూ విమర్శల 'జడివాన'

**విశాఖపట్నం, అక్టోబరు 8, ప్రభాతవార్త:** చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. పాలనా వికేంద్రీకరణకు (మూడు రాజధానులు) మద్దతుగా, విశాఖను పాలనా రాజధానిగా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈమేరకు ఆయన తన రాజీనామా లేఖను కొత్తగా ఏర్పాటైన నాన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ హనుమంత లజపతిరాయ్‌కు అందజేశారు. కాగా అదేబాటలో పయనించడానికి తాను కూడా సిద్ధం అంటూ భీమిలి ఎమ్మెల్యే, విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా ప్రకటించారు. ఇదిలా ఉండగా పాలనా వికేం ద్రీకరణకు మద్దతుగా కరణం ధర్మశ్రీ తన పదవికి రాజీనామా చేస్తూ విడుదల చేసిన రాజీనామా లేఖపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే ధర్మశ్రీ తన పదవికి స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా చేశానని ప్రకటించినా లేఖలో పొందుపర్చిన అంశాలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తూ విడుదల చేసిన లేఖ సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతోంది. దీన్ని చూపిస్తూ స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా లేఖ ఇలా ఉండాలని, ధర్మశ్రీ రాజీనామా డ్రామా ఉతుత్తిదే అంటూ సెటైర్లు మిన్నంటాయి. ధర్మశ్రీ విడుదల చేసిన రాజీనామా లేఖలో మొదటి పేరాలో మూడు రాజధానులకు టీడీపీ వ్యతిరేకంగా ఉందని అందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు పేర్కొన్నారు. అంతేగాకుండా రెండవ పేరాలో వికేంద్రీకరణకు మద్దతుగా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు భిన్నమైన కారణాలు చూపారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రాజీనామా లేఖ స్పీకర్ ఫార్మెట్‌లో లేదన్న ఆరోపణలు గుప్పుమన్నాయి.

# కష్టాల 'కొండ'

>>దంతో దసరా సెలవులు, పెరటాసి మాసం మూడవశనివారం కావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి దేశంలోని పలురాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. పిల్లలు,వృద్ధులు చివరకు మహిళలు కూడా క్యూలైన్లలోకి చేరి 48గంటలపైగా నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సంయమనం అవసరమంటున్న టిటిడి:**
అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం శనివారం మూడవవారం కావడం, దసరా సెలవులు ముగింపుతో అనూహ్యంగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఇప్పటికే 2లక్షలమందికి పైగా భక్తులు కొండపై ఉండగా రాత్రి వరకు కాలినడకన అలిపిరి ,శ్రీవారిమెట్లు మార్గంలో నడచివచ్చేవారి సంఖ్య అనూహ్యంగా ఉంది. ఇక తమతమ వాహనాల్లో,ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకునే భక్తులతో అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు కిలోమీటర్లు దూరం బారులుతీరి తనిఖీకి అర్ధగంటపైగానే నిరీక్షించాల్సివస్తోంది. కొండపై దాదాపు ఐదు
కిలోమీటర్లు దూరం వెలుపల విస్తరించిన భక్తుల క్యూలైన్లు...వైకుంఠం క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవడానికి 20గంటలుపైగా సమయం నిలబడే నడుస్తూ వెళ్ళాల్సి వస్తుండటం టిటిడి అధికారులు భక్తుల సహనాన్ని పరీక్షిస్తున్నారని మండిపడుతున్నారు. సామాన్యభక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని, తమ ఆవేదన పట్టించుకునేవారేదీ అంటూ గగ్గోలుపెడుతున్నారు. క్యూలైన్లలోనే నిలబడిన భక్తులు తమకు దర్శనం చేయించండీ స్వామీ అంటూ వేడుకుంటుండగా మరోపక్క టిటిడి అధికారులు క్యూలైన్లలో ఓపికతో, సంయమనంతో వేచివుండటం తప్పదన్నట్లు ప్రకటన చేస్తున్నారు. భక్తులు తొందరపడవద్దని, దసరా సెలవులు, వారాంతంలో నిరీక్షించి వెంకన్నను దర్శించుకోవడం తప్ప మరొకటి లేదని ప్రసారాల సాధనాల ద్వారా వినిపిస్తున్నారు. వెరసి గత మూడురోజులుగా తిరుమలకొండపై సామాన్యభక్తుల మొర వినేవాడే కరువయ్యాడు. తిరుమలలో గత బుధవారం వరకు ఐదారుమంది వరకు కనిపించిన బోర్డు సభ్యులు గురువారం నుంచి కనీసం భక్తులకు సౌకర్యాల కల్పన...అందుతున్న సహాయంపై పలకరించే వారే కరువయ్యారంటే భక్తులపట్ల ఎంత ప్రేమ అభిమానాలున్నాయో అర్థమవుతుంది.
రెండున్నరేళ్ళ తరువాత సాధారణ పరిస్థితులు నెలకొనడం...కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న దర్శనానికి అనూహ్యంగా భారీగా భక్తుల సంఖ్య పెరగడంతో దసరా సెలవులు కావడంతో మరింతగా తిరుమలకిటకిటలాడుతోంది. ఇది వరకు రాంభగీచా అతిథిగృహాల వద్దనుంచి మొదలవుతున్న సర్వదర్శనం క్యూలైన్లు పాతఅన్నదానం, షాపింగ్ కాంప్లెక్స్, లేపాక్షి కూడలి మీదుగా ఎస్ఎంసి, జనరేటర్ ఏరియా, ఏటిసి కూడలి మీదుగా సర్వదర్శనం కాంప్లెక్స్‌లోనికి భక్తులు వచ్చేవారు. ఇప్పుడు తిరుమల ఆవతల ఔటర్‌రింగురోడ్డుపై అదనపు క్యూలైన్లలో అనుమతిస్తుండటంతో మరింతగా దర్శన సమయం పడుతుంది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:08/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 584442
2nd Prize Rs.7000/- 89909
3rd Prize Rs.3500/-
20660 21043 26213 27776 41702
51763 62872 84080 84385 96786
4th Prize Rs.200/-
1710 2502 2878 4264 6578 6872 7846
9486 9631 9900
5th Prize Rs.100/-
0599 0804 1423 1704 2222 2623 4932
5322 6337 7109
6th Prize Rs.50/-
0015 1907 3808 5463 7189 8160 9300
0243 2101 3986 5540 7217 8399 9320
0429 2121 4010 5591 7283 8438 9330
0595 2234 4026 5689 7451 8530 9578
0671 2306 4034 5811 7455 8562 9749
0674 2485 4076 5875 7464 8620 9755
0699 2607 4296 6075 7469 8647 9815
0839 2641 4474 6211 7506 8653 9892
0857 2661 4521 6257 7686 8782 9938
0961 2666 4719 6270 7743 8937 9964
0967 3607 4781 6496 7744 8953
1200 3671 4893 6544 7857 9011
1289 3737 4923 6561 8081 9045
1453 3804 4952 6798 8112 9216
1842 3805 5205 6914 8123 9291

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 649185
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
11234 40551 40982 48829 62285
69010 72420 82596 89252 97221
4th Prize Rs.200/-
0148 0408 0816 3194 4119 4978 5064
5425 6187 9731
5th Prize Rs.100/-
0751 1357 1364 1983 2603 4222 4697
7546 7602 9018
6th Prize Rs.50/-
0044 1828 2988 4013 5201 7001 8872
0111 1866 3013 4093 5246 7418 9039
0114 1887 3147 4219 5481 7462 9196
0403 1889 3168 4264 5503 7469 9375
0579 2027 3252 4445 5523 7504 9449
0630 2088 3267 4464 5540 7632 9540
0754 2208 3390 4481 5739 7653 9589
0931 2234 3659 4515 5995 7853 9769
1062 2271 3677 4535 6574 7923 9922
1094 2354 3721 4818 6581 8001 9947
1197 2385 3745 4840 6595 8113
1259 2389 3859 4885 6634 8325
1276 2450 3910 4928 6695 8627
1772 2542 3923 4974 6714 8763
1786 2922 3990 5180 6769 8851

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:08/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 418329
2nd Prize Rs.7000/- 17088
3rd Prize Rs.3500/-
13298 14878 27886 31910 47848
50635 50738 52203 70247 91309
4th Prize Rs.200/-
0787 0958 1533 2149 2881 3926 4320
5064 8405 9264
5th Prize Rs.100/-
1338 1757 2262 2685 3166 3487 5098
6075 6678 7561
6th Prize Rs.50/-
0020 1223 2747 4224 5705 7252 8487
0041 1527 2767 4362 5707 7334 8590
0058 1570 2872 4390 6051 7345 8835
0062 1650 2919 4501 6209 7610 8971
0244 1664 3230 4751 6353 7617 9169
0285 1738 3293 4843 6378 7644 9187
0410 1743 3445 4984 6379 7758 9265
0458 1746 3557 5080 6409 7796 9550
0482 1765 3566 5118 6479 7801 9780
0674 1785 3644 5232 6629 7903 9811
0689 1820 3697 5484 6847 7917
0741 2169 3895 5512 6964 7927
0890 2294 3903 5545 7147 7948
0927 2413 3914 5550 7162 8134
1078 2566 4042 5599 7213 8241

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 592871
2nd Prize Rs.7000/- 14911
3rd Prize Rs.3500/-
10127 14441 20990 25878 30230
68794 68832 71320 82676 87988
4th Prize Rs.200/-
0560 3208 3497 4535 5615 7733 7865
8150 8480 9884
5th Prize Rs.100/-
0700 0902 3118 3329 3605 4791 6543
7668 7721 9640
6th Prize Rs.50/-
0044 1825 3051 4754 5767 7511 9121
0192 1829 3193 4774 5795 7778 9187
0306 1965 3269 4890 5882 8155 9258
0559 1978 3468 4959 5954 8156 9260
0601 1982 3487 5007 5982 8164 9426
0625 2019 3523 5060 6114 8335 9490
0727 2021 3646 5080 6218 8381 9509
1046 2082 3755 5092 6418 8485 9520
1115 2375 3786 5107 6483 8510 9605
1116 2394 3827 5207 6516 8678 9978
1117 2395 3864 5300 6583 8691
1189 2778 3925 5398 6728 8736
1263 2990 4390 5403 6872 8888
1520 3014 4486 5662 7254 8921
1585 3050 4511 5725 7364 8975

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:08/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 381863
2nd Prize Rs.7000/- 42681
3rd Prize Rs.3500/-
00095 05170 07125 58432 59872
60376 60547 68535 69930 74878
4th Prize Rs.200/-
0838 1722 2203 4228 5858 6079 6331
7790 7952 8371
5th Prize Rs.100/-
0400 0440 0581 1220 3452 4602 4610
4705 6914 9044
6th Prize Rs.50/-
0457 2036 3126 4958 6790 7625 8912
0471 2134 3156 4973 6802 7646 9067
0555 2215 3547 5052 6923 7720 9073
0760 2265 3558 5086 6948 7788 9089
0782 2441 3732 5174 6997 7874 9192
0806 2470 3909 5514 7007 8095 9376
0813 2599 4003 5524 7014 8146 9414
1296 2640 4144 6255 7073 8208 9613
1315 2751 4184 6410 7079 8263 9874
1405 2792 4372 6474 7144 8317 9877
1537 2809 4389 6488 7290 8379
1693 2952 4545 6528 7304 8455
1702 2973 4572 6531 7326 8712
1924 3017 4672 6582 7381 8760
1982 3039 4952 6631 7461 8873

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 146947
2nd Prize Rs.7000/- 89353
3rd Prize Rs.3500/-
07976 09107 25438 32229 45198
47969 74467 74744 83342 91738
4th Prize Rs.200/-
0224 0821 1148 2074 2115 2322 2893
5367 7068 8676
5th Prize Rs.100/-
0279 1139 2318 3293 4890 5446 5647
7173 8313 9682
6th Prize Rs.50/-
0258 1347 2490 3492 5475 7080 8935
0346 1349 2563 3555 5690 7126 8975
0397 1375 2692 3624 5759 7282 9163
0400 1433 2796 3866 5816 7337 9194
0456 1445 2812 3933 6098 7629 9447
0541 1625 2844 4302 6167 7931 9503
0546 1948 2866 4314 6230 8052 9598
0718 1972 2934 4399 6289 8063 9648
0814 2089 3039 4783 6327 8111 9841
0915 2143 3092 4801 6350 8147 9996
0979 2212 3168 4886 6638 8263
0989 2266 3241 4999 6733 8554
1098 2418 3304 5221 6806 8606
1164 2429 3385 5233 6913 8696
1290 2480 3478 5267 6993 8788

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:08/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 689453
2nd Prize Rs.7000/- 02606
3rd Prize Rs.3500/-
15775 47827 51079 68137 72907
76443 76958 86686 87416 88719
4th Prize Rs.200/-
0502 2215 3103 3339 4172 4817 5272
6840 7017 9838
5th Prize Rs.100/-
0711 2125 2319 2765 4488 5262 7044
7448 8067 9588
6th Prize Rs.50/-
0046 1693 3195 4695 5901 6996 9016
0108 1718 3274 4771 6025 7024 9057
0227 1748 3318 4909 6167 7092 9466
0365 1885 3324 4932 6168 7203 9499
0609 1893 3455 5282 6170 7283 9520
0732 1930 3833 5367 6204 7473 9720
0778 2174 3860 5441 6227 7559 9751
0785 2179 3876 5455 6259 7564 9844
0799 2293 3915 5466 6421 7582 9940
1143 2357 3925 5669 6579 7695 9988
1223 2640 4262 5686 6602 7719
1335 2665 4309 5693 6655 8113
1409 2918 4341 5695 6844 8450
1518 2926 4345 5710 6848 8491
1556 3006 4663 5742 6887 8959

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 396377
2nd Prize Rs.7000/- 25080
3rd Prize Rs.3500/-
14996 18858 28508 45318 63964
65829 79179 81512 82470 99400
4th Prize Rs.200/-
0146 0350 0991 2697 5529 7094 8051
8119 8767 9985
5th Prize Rs.100/-
0818 3923 5522 6157 6904 7818 8431
8651 9501 9769
6th Prize Rs.50/-
0132 1074 2318 4260 5618 7015 8776
0172 1101 2362 4291 5745 7065 8792
0289 1427 2758 4312 6233 7252 8926
0300 1469 2823 4467 6290 7255 9060
0333 1644 3029 4486 6324 7287 9203
0358 1666 3100 4541 6338 7454 9366
0407 1873 3121 4590 6347 7488 9438
0416 1938 3140 4612 6363 7931 9474
0460 1973 3161 4764 6498 8066 9655
0564 1995 3318 4961 6641 8084 9940
0579 2033 3402 5047 6782 8200
0584 2102 3496 5059 6789 8396
0731 2173 3683 5414 6895 8414
0842 2201 3711 5433 6988 8631
0857 2291 3789 5617 6999 8722

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:08/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 576899
2nd Prize Rs.7000/- 83300
3rd Prize Rs.3500/-
09852 15314 27717 28533 57259
59242 70584 74669 85883 93233
4th Prize Rs.200/-
3982 4313 4542 5203 5296 5872 6342
7497 8462 8818
5th Prize Rs.100/-
2729 4503 5437 5699 5773 7520 8417
8487 9065 9944
6th Prize Rs.50/-
0151 1475 3116 4724 6239 7407 8994
0163 1581 3125 4901 6464 7469 9046
0219 1598 3136 4906 6630 7571 9176
0232 1643 3204 5020 6711 7591 9295
0359 1663 3310 5104 6908 7693 9343
0377 1679 3313 5154 6915 7908 9365
0421 2009 3386 5212 6952 7928 9578
0473 2276 3480 5446 7107 8050 9760
0498 2285 3631 5652 7132 8069 9795
0563 2315 3922 5827 7134 8223 9877
0630 2324 3939 5889 7166 8297
0657 2371 3990 5892 7216 8622
1156 2498 4215 6061 7249 8786
1411 2685 4390 6128 7373 8802
1425 2865 4426 6183 7389 8946

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 435277
2nd Prize Rs.7000/- 56445
3rd Prize Rs.3500/-
14187 18819 22780 48157 50461
68047 70129 73515 87014 91904
4th Prize Rs.200/-
0183 2361 3593 3726 3821 3988 5067
6514 9638 9816
5th Prize Rs.100/-
0413 0559 1046 1226 2161 3411 3674
5784 6659 7432
6th Prize Rs.50/-
0082 1913 3353 4720 6225 7379 9183
0094 2014 3551 4784 6295 7621 9243
0296 2142 3686 4836 6328 7663 9391
0475 2231 3711 4907 6330 7668 9464
0490 2244 3723 5053 6432 7720 9665
0524 2377 3805 5156 6451 7813 9674
0892 2427 3855 5234 6543 8115 9695
0929 2439 3967 5364 6604 8175 9789
1170 2494 3993 5472 6806 8384 9862
1195 2535 4189 5521 6888 8420 9932
1206 2798 4488 5532 6900 8681
1425 2852 4592 5646 6907 8791
1687 2909 4650 5689 6989 8977
1821 3170 4711 5978 7037 9004
1858 3291 4717 6104 7363 9058

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:08/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 153919
2nd Prize Rs.7000/- 64945
3rd Prize Rs.3500/-
18515 29318 31347 42134 42841
53134 64536 75539 86738 97534
4th Prize Rs.200/-
2843 3243 3783 4567 5924 6325 6736
7110 7446 9260
5th Prize Rs.100/-
2440 2748 3463 4024 4853 4861 6352
8220 8337 9210
6th Prize Rs.50/-
0055 1517 3276 4388 6037 7568 8802
0163 1528 3315 4406 6217 7569 9021
0229 1668 3516 4729 6230 7581 9084
0353 1855 3524 4757 6311 7720 9305
0369 2195 3541 5052 6356 7761 9478
0401 2241 3580 5124 6640 7797 9682
0433 2322 3757 5246 6743 7886 9857
0437 2367 3865 5254 6811 7995 9878
0607 2789 3890 5293 6833 8007 9934
0765 2976 3922 5314 6853 8249 9936
0904 2995 3991 5330 7028 8393
0924 3038 4104 5389 7222 8605
1029 3060 4187 5433 7308 8681
1101 3246 4230 5599 7359 8692
1400 3270 4269 5950 7443 8765

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 952968
2nd Prize Rs.7000/- 41975
3rd Prize Rs.3500/-
17553 28945 39237 39797 41550
52323 63623 74570 85634 96722
4th Prize Rs.200/-
0169 3428 4771 5272 7666 7717 8081
8251 8590 9547
5th Prize Rs.100/-
2456 2810 3710 4561 5552 6828 7070
8014 8518 8588
6th Prize Rs.50/-
0094 1146 2385 3859 6039 7740 9071
0110 1177 2495 3975 6210 7855 9133
0131 1264 2660 4193 6540 8084 9147
0147 1302 2718 4651 6561 8299 9152
0183 1320 2736 4687 6608 8343 9222
0323 1399 2799 4699 6755 8553 9299
0333 1604 3031 5204 6820 8685 9522
0347 1635 3233 5280 6996 8712 9567
0584 1639 3248 5457 7053 8713 9782
0657 1678 3408 5506 7060 8846 9794
0659 1680 3499 5849 7162 8854
0663 1813 3539 5859 7435 8897
0753 1875 3641 5900 7445 8941
0889 1934 3753 6004 7479 8984
1060 2026 3793 6032 7611 9001

## వారం - వర్జ్యం

9-10-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
పూర్ణిమ రా.12-49; ఉత్తరాభాద్ర సా.4-48
వర్జ్యం తె.04-42 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనుకోని అతిథుల రాక ఆనందం కలిగిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. నూతన గృహ యోగం.

**మిథునం:** అదనపు ఖర్చులుంటాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. స్త్రీలకు శుభ యోగం.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.


**ధనుస్సు:** వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రారంభించిన పనులు పూర్తి. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మీనం:** వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి గురించి చేసే చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
62.62 కోట్లు
మరణాలు-65.59 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2785
మరణాలు - 12

**తెలంగాణలో**
తాజా కేసులు- 83
మృతులు -0

# రాయదుర్గం సోలార్‌పార్కు మరో లేపాక్షి నాలెడ్జ్ హబ్ కాకూడదు

## - కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో:** రాయదుర్గం సోలార్ పార్కు ఏర్పాటు ప్రతిపాదన తీరు అనేక అనుమానాలను రేకెత్తిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొందరు అధికార పార్టీ నాయకుల స్వార్థానికో ప్రైవేట్ సంస్థల స్వీయ ప్రయోజనాలకో వేలాది ఎకరాల రైతుల భూములు బలి కాకూడదన్నారు. ఇది ఇంకో లేపాక్షి నాలెడ్జ్ హబ్ కుంభకోణంగా మారిపోకూడదన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి రైతుల భూములు కొనుగోలు చేయకుండా కేవలం లీజు ఒప్పందాలతో సుమారు 15 వేల ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించడం, నోడల్ ఏజెన్సీగా సోలార్ పార్కుల ఏర్పాటులో ఎంత మాత్రం అనుభవం లేని నెడ్‌క్యాప్ సంస్థను నియమించడం అనుమానాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సోలార్ పార్కుల ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ చూడాల్సి ఉందన్నారు. ఈ సంస్థ 2015 నుంచి ఇప్పటిదాకా రాష్ట్రంలోని అనంతపురం, కర్నూలు, కడప, కృష్ణా జిల్లాల్లో సుమారు నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులను అభివృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం ఆయా పార్కుల్లో పలు ప్రైవేటు సంస్థల ఆధీనంలో విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. సోలార్ పవర్ కార్పోరేషన్ రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి, మౌలిక వసతులను కల్పించి, ఆసక్తి కల్గిన ప్రైవేట్ సంస్థలకు వాటిని అప్పజెప్పడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకుంటున్న సోలార్ పార్కునకు నోడల్ ఏజెన్సీగా సోలార్ పవర్ కార్పోరేషన్‌ను ఎందుకు నియమించలేదో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాడల అభివృద్ధిలో విశేష అనుభవమున్న ఏపిఐఐసి సంస్థ ద్వారా అయినా భూ సేకరణ జరిపితే కొంత గ్యారంటీ ఉంటుందన్నారు. సదరు సంస్థ ద్వారా ఎందుకు భూ సేకరణ చేయడం లేదో ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో పావగడ పరిసరాల్లో లీజు ప్రతిపాదికన సోలార్ పార్కును గతంలో ఏర్పాటు చేశారన్నారు. అయితే అక్కడ పండ్ల మొక్కలు, ఇతర చెట్లకు, బోరు బావులకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చారన్నారు. ఇక్కడ మాత్రం అన్ని రకాల భూములకు ఒకే లీజు రేటు నిర్ణయించడం సహేతుకమన్నారు. సోలార్ పార్కుకు రైతులు భూములివ్వడం వల్ల ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే రైతు భరోసా సాయాన్ని కోల్పోవాల్సి ఉంటుందన్నారు. సుమారు 4670 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్‌పార్కులను ఏర్పాటు చేస్తామని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదానీ సంస్థ 2020లోనే ఒప్పందం చేసుకున్నా, ఈ నాటికీ ఒక్క మెగా వాట్ కూడా నెలకొల్పలేదన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వస్తాయన్న భావనతో, వాటిలో తమ పిల్లలకు ఉద్యోగావకాశాలుంటాయన్న ఆశతో కొడికొండ పరిసరాల్లో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు 8800 ఎకరాల విలువైన భూములిచ్చిన రైతులు ఏళ్ల తరబడి ఎలా విలపిస్తున్నారో కళ్లారా చూస్తున్నామన్నారు. రాయదుర్గం సోలార్‌పార్కు ముసుగులో సేకరించే 15 వేల ఎకరాల భూముల రైతులకు అలాంటి చేదు అనుభవం రాకుండా ఉండాలంటే పారదర్శకంగా వ్యవహారాలు నడపాలని కాలవ సూచించారు. రైతుల నుంచి భూములను కొనుగోలు చేయాలని, లేని పక్షంలో సోలార్ పవర్ కార్పోరేషన్ లేదా ఏపిఐఐసి సంస్థలతో ఒప్పందాలుండేలా చూడాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# మూడు రాజధానుల నినాదంతో బైకు ర్యాలీ

## ర్యాలీలో అపశ్రుతి గాయపడిన ఎమ్మెల్యే గణేష్



**గొలుగొండ (విశాఖపట్నం), అక్టోబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మూడు రాజధానులకు మద్దతుగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ తలపెట్టిన బైకు ర్యాలీ అపూర్వ ఆదరణతో సాగింది. మండలంలో ఎఎల్‌పురం మేజర్ పంచాయితీలో ఎమ్మెల్యే గణేష్ బైకు ర్యాలీ ప్రారంభించి పాల్గొన్నారు. మూడు రాజధానులతోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి పదంలో నడుస్తాయని నినాదంతో.. ప్రజలకు అర్ధమయ్యేలా నినాదాలతో.. ప్రధాన రహదారి వెంట భారీగా హాజరైన బైకులతో సాగిన ర్యాలీలో ఆయా పంచాయితీల్లో సర్పంచ్‌లు ఘనస్వాగతం పలుకుతూ హారతులు పట్టారు. ఎఎల్ పురం నుంచి లింగంపేట, చోద్యం కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం, గొలుగొండ జోగంపేట కూడలి మీదుగా పప్పుశెట్టిపాలెం కూడలి వద్దకు చేరుకుంది. అక్కడనుంచి అరిల్లోవ అటవీ ప్రాంతంలోకి ప్రవేశానికి ముందు పప్పుశెట్టిపాలెం పాత జంక్షన్ దాటుతుండగా బైకు బైకు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఎమ్మెల్యే రోడ్డుపై పడిపోవడంతో వెంటనే కారు తీసుకొని వచ్చి నర్సీపట్నం తరలించారు. దీంతో బైక్ ర్యాలీలో స్వల్ప అపశృతి చోటుచేసుకోవడంతో అభిమానులు నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. అక్కడనుంచి ఎమ్మెల్యే కారు వెంట బైకు ర్యాలీ సిహెచ్ ఏర్రవరం మీదుగా చీడిగుమ్మల జెడ్పీటీసి సుర్ల వెంకటగిరిబాబు ఇంటి వరకు కొనసాగించారు. అక్కడనుంచి వెనుతిరిగారు. చీడిగుమ్మలలో ర్యాలీ అనంతరం బహిరంగ సమావేశం అనుకున్నా ప్రమాదంతో సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించకుండానే నర్సీపట్నం వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జెడ్పీటీసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, వైస్ ఎంపిపిలు సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, వైసిపి సర్పంచ్‌లు ఎలమంచిలి రఘురామచంద్రరావు, పందిరి సత్యంనాయుడు, నల్లబెల్లి శ్రీనివాసరావు, పోలిరెడ్డి రాజుబాబు, శింగంపల్లి నాయుడు, కసిపల్లి అప్పారావు, జువ్వల దేముడు, పెదిరెడ్ల అప్పలనాయుడు, మాకిరెడ్డి విజయలక్ష్మీ, పత్తి రమణ, జాగు రామకృష్ణ, అల్లు రాజుతో పాటు, ఎంపిటీసిలు, ముఖ్యనాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే గణేష్ కాలుకు గాయం**

బైకు ర్యాలీలో పప్పుశెట్టిపాలెం పాత జంక్షన్ వద్దకు వచ్చేసరికి బైకులు జోరు పెరగడంతో ఎమ్మెల్యేతో తమ బైకు వెళ్ళాలనే ఉత్సాహంలో బైకు బైకు ఢీకొని ప్రమాదానికి దారితీసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే బైకుపై నుంచి రోడ్డుపై పడిపోయారు. కాలిబోటన వేళికి గాయం కాగా మోకాలు రోడ్డుకు ఆనుకోవడంతో ఇబ్బంది పడ్డారు. మొదట స్వల్పం అనుకున్న గాయం ఆసుపత్రికి చేరేసరికి ఫ్యాక్చర్‌గా నాయకులు చెబుతున్నారు.

దీంతో కాలుకు కట్టుకట్టి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచనతో క్యాంప్ కార్యాలయానికి వెళ్ళారు. ఈ గాయంలో ఉత్సాహంగా సాగిన ర్యాలీ తదనంతరం గమ్యం పూర్తి చేసిన నాయకులు, కార్యకర్తలు ఏవ్వరు అధైర్య పడవద్దని స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధైర్యం చెప్పారు.

# నవంబర్ 1న వెంకన్న పుష్పయాగం, ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారికి నవంబర్ 1వ తేదీ మధ్యాహ్నం ఆగమోక్తంగా టిటిడి అధికారులు పుష్పయాగం నిర్వహించనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి. ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం నవంబర్ 1న వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. నవంబర్ 1న ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె,చందనం ,పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్ప యాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం ఆలయ నాలుగుమాఢవీధుల్లో శ్రీమలయప్పస్వామి భక్తులకు దర్శన మిస్తారు. ఈ కారణంగా ఆలయంలో ఆర్జితసేవలను టిటిడి రద్దుచేసింది.

# వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అంతరిక్ష విజ్ఞాన కార్యక్రమాలు, ప్రదర్శనలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2022 వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. శనివారం పలు కార్యక్రమాలలో ప్రముఖులు పాల్గొన్నారు. విజయనగరం సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్ కళాశాలలో ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరులో అంతరిక్ష విజ్ఞానాన్ని తెలిపే ప్రదర్శనలు జరిపారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలకు చెందిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఇక్కడ ఆదివారం ముగింపు ఉత్సవం జరగనుంది. షార్‌కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొంటున్నారు. పుట్టపర్తిలో ఇప్పటికే కార్యక్రమాలు ముగిశాయి. తమిళనాడులోని వెల్లూర్, చెన్నై, పుదుచ్చేరిలోని కరైకల్‌లోనూ ఆదివారం ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రముఖులు హాజరు కానున్నట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ప్రత్యేకించి పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి హాజరు కానున్నారు. ఇదిలావుంటే సోమవారం ఒరిస్సాలోని కటక్‌లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అదేరోజు శ్రీహరికోటలో సౌండింగ్ రాకెట్ ప్రయోగిస్తున్నారు. ఆ రోజు పలు పాఠశాలల విద్యార్థులు షార్‌కు రానున్నారు.



రాకెట్ల నమూనాలు ఆసక్తిగా తిలకిస్తున్న మోహన్‌బాబు

10, 11 తేదీలలో శ్రీసిటీ పారిశ్రామికవాడలో విజ్ఞాన కార్యక్రమాలు జరగనున్నాయి. శనివారం తిరుపతి సమీపంలోని రంగంపేటలో ఉన్న మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో వివిధ రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలతో స్పేస్ ఆన్ వీల్స్ ప్రారంభించారు. ఇస్రో శాస్త్రవేత్త షార్ వాల్ప్ జీఎం ఎల్.శ్రీనివాసులు అంతరిక్ష కార్యక్రమాల గురించి వివరించారు. విశ్వవిద్యాలయ అధినేత మోహన్‌బాబు, ఉపకులపతి ప్రొఫెసర్ నాగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

**2024లో టిడిపి విజయానికి నాంది కావాలి**

**పరిటాల సునీత, బికె.పార్థసారధి**

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి పరిటాల సునీత, హిందూపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటరు నమోదుపై ఇవాళ అనంతపురం నగరంలో పరిటాల సునీత స్వగృహంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బి.కె.పార్థసారధి, రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరాఉ మాట్లాడుతూ.. డిగ్రీ చదువుతున్న వారితో ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మనం తీసుకోవాలన్నారు. 2019 అక్టోబర్ 1వ తేదిలోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. 2022 అక్టోబర్ 1 నుంచి నవంబర్ 7వ తేది వరకు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఫారం-18తోపాటు ఆధార్‌కార్డు, ఓటరు కార్డు, ఫోటోలు, సర్టిఫికెట్లు జత చేయాలన్నారు. వీటిని పూర్తి చేసిన ఫారాలు తహశీల్దార్, ఆర్డిఓ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2024లో టీడీపీ విజయానికి నాంది కావాలని పరిటాల సునీత,



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం పార్లమెంట్ తేదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారధి పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నట్లుగానే చదువుకున్న వారు, ఉద్యోగులు కూడా ఇబ్బందులు పడుతూన్నరన్నారు. ప్రధానంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్‌రెడ్డి ఓటరుగా నమోదు చేసుకునే విధానం గురించి నాయకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గెలిపించిన అనంతరం నిరుద్యోగులు, ఉద్యోగుల సంక్షేమం కోసం పాటు పడతానని హామీ ఇవ్వడం జరిగింది.

# మళ్లీ గెలవలేరనే రాజీనామాలంటూ కొత్త డ్రామాలు

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు



**మంగళగిరి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** రాజధానులపై అంశంలో సీఎం జగన్,వైకాపా మంత్రుల వైఖరిపై తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు.సీఎం జగన్ పెయిడ్ ఆరిస్టులతో వికేంద్రీకరణ సమావేశాలు పెట్టిస్తున్నారని తెదేపా నేత నక్కా ఆనంద్‌బాబు అన్నారు.పదవులు కాపాడుకునేందుకే వికేంద్రీకరణ సమావేశాలు జగన్మోహనరెడ్డి పెయిడ్ ఆర్టిస్టులతో నడిపించేవేనని ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు.మళ్ళీ గెలవలేమని తెలిసీ వైకాపా ఎమ్మెల్యేలు రాజీనామాలంటూ కొత్తడ్రామాలకు తెరలేపారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి దుర్మార్గపు ఆలోచనలు అమలు చేయడానికి మంత్రులంతా మద్దతు పలకటం సిగ్గుమాలిన చర్యని మండిపడ్డారు.కాంగ్రెస్‌లో ఉండగా జగన్మోహనరెడ్డిని ధర్మాన,బొత్స తిట్టినట్లు మరెవ్వరూ తిట్టలేదని గుర్తుచేశారు.విశాఖను జేగ్యాంగ్ దోపిడికి అడ్డాగా మార్చుకుని ప్రజలిన మభ్యపెట్టేయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర విచ్ఛినం కోసమే రాజధాని మారుప అంశం ఎత్తుకున్నారని విమర్శించారు.ప్రాంతీయ,కుల తత్వాలు రెచ్చకొట్టేందుకే జగన్మోహనరెడ్డికి అధికారం ఇచ్చారా అని నిలదీశారు. --ఏపి మాజీ టిడిపి అధ్యక్షుడు కళా వెంకట్రావు మాట్లాడుతూ...సీఎం దగ్గర పదవులను కాపాడుకునేందుకే..అమరావతి రైతులపై ఇష్టారాజ్యంగా మంత్రులు మాట్లాడుతున్నారని తెదేపా సీనియర్ నేత కిమిడి కళా వెంకట్రావు అన్నారు.అమరావతి నుంచి అరసవల్లి వరకు వెళ్తున్న రైతులపై మంత్రులు వ్యాఖ్యలు చేయడం సరికాదన్న కళా వెంకట్రావు దీనిపై గవర్నర్ స్పందించాలన్నారు.న్యాయబద్ధంగా చేస్తున్న పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు మానుకోవాలని కళావెంకట్రావు హితవు పలికారు. --మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ...మానవులు చేసే పనులు కాకుండా దానవులుచేసే దుష్టకార్యాలు వైకాపా నేతలుచేస్తున్నారని శాసనమండలి ప్రధాన ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు.ఇదిగో కార్యాలయాలు వచ్చేస్తున్నాయి...అదిగో సీఎం వచ్చేస్తున్నారని మంత్రులు,వైకాపా నాయకులు చేస్తున్న వ్యాఖ్యలన్నీ ఉత్తరాంధ్ర భూముల దోపిడీ కోసమేనని ఆరోపించారు.అభివృద్ధి ముసుగులో వైకాపా చేస్తుంది ఉత్తరాంధ్ర భూదోపిడి హింసా,విధ్వంసాలేనని విమర్శించారు.రోడ్డున పడ్డ రైతులను దుర్భాషలాడటం రాక్షసత్వమని యనమల ఆక్షేపించారు.పరిపాలనా రాజధాని విశాఖ అనే ప్రచారాన్ని కూడా స్వార్థానికి వాడుకున్న నీచత్వం వైకాపా నేతలదని ఆగ్రహం వ్యక్తంచేశారు.గత మూడేళ్ళుగా ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఉత్తరాన కలిపేశారన్న యనమల...భోగాపురం ఎయిర్‌పోర్టు అటకెక్కించి,ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నిలిపేశారని దుయ్యబట్టారు.ఒక్కరోడ్డు,ఒక్క ప్రాజెక్టు కట్టలేదని,కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చకుండా 3రాజధానులేం చేస్తారనే చర్చ సర్వత్రా ఉందన్నారు.ఉత్తరాంధ్ర తిరోగమనం చెందుతుంటే ఇక్కడి సీనియర్ మంత్రులు ఏం చేస్తున్నారని నిలదీశారు.జగన్‌కు డబ్బా కొట్టడానికే మంత్రి పదవులు తప్ప ఉత్తరాంధ్ర ప్రజల పట్ల బాధ్యత పట్టట్లేదని విమర్శించారు.

# శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి

## - తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి



**తిరుమల,అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని పెరటాసిమాసం మూడవశనివారం ఉదయం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పలనిస్వామి దర్శించుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఆయన సన్నిధిలోకి చేరుకుని వెంకన్న మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్మెంట్ వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 వరకు ప్రతి ఆదివారాల్లో మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:15 గంటలకు బెంగుళూరు కంటోన్మెంట్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు కంటోన్మెంట్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు కంటోన్మెంట్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారు పేట, కృష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31 వరకు ప్రతి సోమవారాల్లో రాత్రి గంటలకు విశాఖ నుంచి బయలుదేరి, మంగళవారం ఉదయం గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం గంటలకు విశాఖ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# వర్షాలతో వీధులన్నీ బురదమయం

## - నిధుల లేమితో అభివృద్ధి శూన్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి. అక్టోబర్ మాసంలో 229మిమి.ల సాధారణ వర్షపాతం కురుస్తుంది.ఓ వైపు రుతుపవనాలు మరో వైపు అల్పపీడనాల వల్ల వర్షాలు ప్రారంభమయ్యాయి. అయితే మున్సిపల్ పరిధిలో నిధులు లేమితో కనీసం రోడ్డుమీద తట్టడుమట్టి పోసే పరిస్థితి లేదు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా మారింది. ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు మారింది.ఓ వైపు రోడ్లు బురదమయం కాగా పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఓ వైపు డెంగీ జ్వరాలు భయ భ్రాంతుల్ని చేస్తున్నాయి. ప్రధాన రోడ్లు సింగారించారు,కానీ వీదుల్లోనిరోడ్లు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.రోడ్లు జారుడు బండల్లా మారింది.కాలుమోపటానికి కూడా వీలు లేని దుస్థితి.

**శాఖల మధ్య సమన్వయ లోపం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారింది.వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఓ వైపు. వర్షపు నీటితో సమస్యలు మరో వైపు. దాంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే పరిపాలనలో సమన్వయంతో పని చేయాల్సిన ప్రభుత్వ శాఖలు ఎవరికి వారు అనటంతో జనం తల్లడిల్లుతున్నారు. శుక్రవారం జోరున వర్షం కురిసింది. దాంతో వీధులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు మోకాలు లోతుతో నిండుకున్నాయి. కొన్ని చోట్ల ఆర్‌అండ్‌బి రోడ్లు నిర్మించింది. కానీ మురుగునీటి కాలువల్లేదు. కురిసిన వర్షం నీరు రోడ్ల మీదనే నిలిచింది. ఇక కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు పురాతన కాలం నాటివి. అవి నేటి అవసరాలల్ని తీర్చలేకుంది. సినివాసవీధి, జయరామారావు వీధిలో రోడ్ల మీద రోడ్లు వేశారు. కానీ కాలువల ఎత్తు పెంచలేదు. దాంతో వర్షం కురిస్తే ఎక్కడ కాలువలో ఎక్కడ రోడ్డో? తెలియని దుస్తితి చోటు చేసుకుంది. జయరామారావు వీధిలో పరిస్థితి దయనీయంగా మారింది.



అధ్వాన్నంగా మారిన శ్రీకృష్ణమందిరానికి వెళ్ళేరోడ్డు మార్గం

**కొత్త కాలనీల్లో పరిస్థితి దయనీయం:-** మునిస్పల్ కేంద్రంగా ఉన్న ఈ మున్సిపాలిటిలో పట్టణంలో 18వేలు పైగా అసెస్‌మెంట్లున్నాయి. ఇవి కాక శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు వెలిసాయి. మున్సిపల్ పరిధిలో అన్ ఆథరైజడ్ లే అవుట్లు వెలిసాయి. ఇవి కాకుండా పట్టణానికి చెందిన లబ్దిదారులతో 2008లో ఏడు వేల ఇంటి స్థలాల్ని రాజీవ్‌నగర్‌ను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం 6వేల ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇవన్ని శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోనే వస్తాయి. అయితే ఇక్కడ వెసులు బాట్లు సదుపాయాల కల్పనలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఏదైనా సమస్య వచ్చినపుడు పరిష్కారానికి మున్సిపాలిటి తలలు పట్టుకోవాల్సిన దుస్థితి' చోటు చేసుకుంది. ఇక దక్షిణకైలాస్‌నగర్‌లో నివాసం ఉంటున్న వారి దుస్థితి తెలియంది కాదు. ఇక్కడి ప్రజలు దుస్థితిని పట్టించుకనే వారు లేరు. ఇక నగరివీధి, జయరామరావువీధి, కుమారస్వామితిప్ప ప్రాంతాలు జలమయం అయ్యాయి.

**అవగాహన లేని పనులతో . . .** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని పలు నిర్మాణాలు వివాదాస్పదంగా మారాయి.



# క్యూలైన్ భక్తుల సౌకర్యాలపై ఎమ్మెల్యే భూమన ఆరా

## - అన్నప్రసాదాలు పంపిణీ

**తిరుమల,అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో గతరెండురోజులుగా అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ.....తిరుమల వెలుపల ఐదుకిలోమీటర్లు భక్తులు లైన్లు చేరడంతో శనివారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. బ్రహ్మోత్సవాల ముగిసిన తరువాత భక్తులు భారీగా తరలివస్తుండటంతో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగిందని, పెరిగిన భక్తులకు సకాలంలో సౌకర్యాలు కల్పించడంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అటెండర్ నుంచి అధికారి వరకు భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై చొరవచూపుతుండటం మంచిదన్నారు. ఎన్నడూ లేనివిధంగా భక్తుల సంఖ్య పెరిగినా దర్శనం కోసం 48గంటలు వేచివుండాల్సి వచ్చినా అసహనం ,ఆవేదన లేదని ఎమ్మెల్యే భూమన చెప్పారు. ఇక్కడ భక్తులకు టిటిడి సిద్ధం చేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

# విభిన్న ప్రతిభావంతుల ఔట్‌సోర్సింగ్ పింఛన్లు పునరుద్ధరించాలి

**ఎ కొండూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త :** గత తెలుగుదేశం ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులుగా ఉండి, ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేసే వారికి నెలకు రూ.3వేలు పింఛను అందచేశారని, కాని నేడు వైసిపి ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈ ఏడాది ఆగస్టు నుండి ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 5వేల మంది ప్రతిబావంతుల పించన్‌లను తొలగించడం దారుణమని ఎన్‌టిఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పొన్నెబోయిన నాగేశ్వరరావు శనివారం ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించారు.

# ఇక దేశ రాజకీయాల్లోకి కెసిఆర్

**డా॥ వై. నాగేశ్వర్‌రావు**

తెలంగాణ రాష్ట్ర సమితి కనుమరుగైంది. దాని స్థానంలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) వచ్చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ రాజకీయాల్లో అడుగు పెట్టేందుకు టిఆర్‌ఎస్ పార్టీని బిఆర్‌ఎస్‌గా మార్చారు. కొత్తగా జాతీయ పార్టీ పెట్టకుండా కేవలం పేరు మార్పుతో ఎన్నికల గుర్తు కారు గుర్తును, గులాబీ రంగు జెండాను కోల్పోకుండా జాగ్రత్తలు పడ్డారు.. దేశ మంతా తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను అమలు చేసేందుకు కేంద్రంలో పగ్గాలు చేపట్టాలనే లక్ష్యంతో ముందుకు కదిలారు. మొత్తంగా. తెలంగాణ ఉద్యమ కేతనం టిఆర్‌ఎస్ భారత్ రాష్ట్ర సమితిగా ఆవిష్కారమైంది. సబ్బండ వర్ణాల సంక్షేమమే అజెండగా దేశంలో గుణాత్మక మార్పు దిశగా... విజయ దశమి పర్వదినాన తొలి అడుగు వేసింది. దేశ సేవకే బిఆర్‌ఎస్ అంకితం చేస్తామని బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. టిఆర్‌ఎస్ పేరును బిఆర్‌ఎస్‌గా మారుస్తూ చేసిన తీర్మానం కాపీపై దసరా పండుగ రోజు మధ్యాహ్నం 1.19 నిమిషాలకు సంతకం చేశారు. అంతకు ముందు ఆ తీర్మానం కాపీని సభ్యులందరికీ చదివి వినిపించారు. తీర్మానాన్ని టిఆర్‌ఎస్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ కీలక పరిణామంతో భారత రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం ప్రారంభమైందని చెప్పవచ్చు. ఒక ప్రాంతీయ పార్టీ నేరుగా జాతీయ పార్టీగా మార్పు చెందింది, తెలంగాణను ఏ విధంగా నేతే అభివృద్ధి చేసుకొన్నామో... అదే విధంగా దేశాన్ని బాగు చేసుకునేందుకు టిఆర్‌ఎస్ పార్టీ బిఆర్‌ఎస్ పరిణామం చెందింది. ఇక నుంచి బిఆర్‌ఎస్ పేరుతో జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టేందుకు కెసిఆర్ సన్నద్ధమయ్యారు. దేశ రాజకీయ రంగాన్ని ప్రభావితం చేసేందుకే జాతీయ పార్టీగా ముందడుగు వేస్తున్నామని, దేశ ప్రజల సమస్యల పరిష్కారమే అజెండగా జాతీయ జెండా పెట్టుకొన్నామని చెప్పారు. ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యం బాగా లేనందున అఖిలేశ్ యాదవ్ కెసిఆర్ వద్దకు రాలేకపోయారు. పార్టీ పేరు మార్పు కోసం టిఆర్‌ఎస్ అంతర్గత సమావేశం మాత్రమే నిర్వహించింది. ఈ సమావేశానికి కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, ఆయన కుమారుడు, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక విమానంలో వచ్చారు,ఆయన సమావేశంలో బిఆర్‌ఎస్‌కు పూర్తి మద్దతు ఇచ్చారు. కర్ణాటకలో బిఆర్‌ఎస్‌తో కలిసి పోటీ చేస్తామని చెప్పారు. బిఆర్‌ఎస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా గుర్తించనందున, గుర్తింపు రాగానే బిఆర్‌ఎస్ పార్టీ లాంచింగ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. జాతీయ పార్టీ ఏర్పాటు గురించి అనేక




చర్చలు చేశామని సిఎం కెసిఆర్ తెలిపారు. పేదరికం అనేది ఒక కులానికో,మతానికో పరిమితం కాలేదని,అగ్రవర్ణాల్లోనూ పేదలున్నారని చెప్పారు. వీరంతా పేదరికం కారణంగా అవకాశాలు కోల్పోతున్నారని చెప్పారు. స్థూలమైన విషయాల్లో మౌలిక మార్పు రాకుండా సామాజిక పరిస్థితుల్లో మార్పు సాధ్యం కాదన్నారు.'ఏ దేశమైనా...సమూహమైనా తాము నిత్యం అనుసరిస్తున్న సాధారణ పనివిధానం నుంచి బయట పడి వినూత్నంగా పనిచేస్తాయో.... సమాజాన్ని వినూత్నమైన పంథాలో నడిపిస్తాయో అటువంటి దేశాలు, సమూహాలు గుణాత్మకమైన మార్పును చూస్తాయని, మార్పు కోరుకోని సమాజాలు ఉండవని,అలాంటి సమాజాలు మారలేవని, ప్రజలను చైతన్య పరిచే సమాజాలే గొప్ప ఫలితాలను సాధిస్తాయని చెప్పారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా తానే ఉంటానని, సిఎంగా ఉంటూనే దేశ మంతా పర్యటిస్తానని కెసిఆర్ స్పష్టత ఇచ్చారు. తెలంగాణ తన కార్యక్షేత్రమని, రాష్ట్రాన్ని వదిలపెట్టబోమని, దీని విషయంలోఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. తెలంగాణ కోసం ఎట్లా అయితే కష్టపడి పనిచేసినమో...దేశం కోసం కూడా అట్లానే కష్టపడి పనిచేద్దామని పార్టీ శ్రేణులకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.జాతీయ పార్టీ పెట్టాలని ఆషామాషీగా నిర్ణయం తీసుకోలేదని, బలమైన పునాదుల మీద నుంచే ఈ నిర్ణయం తీసుకొన్నామని చెప్పారు. భారత దేశం రాష్ట్రాల సమాఖ్య. రాష్ట్రాలు,దేశం రెండు కలిసి అభివృద్ధి చెందితేనే సమగ్రాభివృద్ధి సాధ్యం. దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు చేసిన త్యాగాలు చాలా వరకు ఫలితం లేకుండా పోయాయి. ప్రధానంగా రెండు వివక్షలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఒకటి లింగ వివక్ష అయితే. రెండోది కుల వివక్ష, లింగ వివక్ష వల్ల దేశంలో సగం జనాభాగా ఉన్న మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు కావడం లేదు. దీని వల్ల నష్టం జరుగుతున్నది. దేశజనాభాలో 20శాతం ఉన్న దళితులు కుల వివక్షను ఎదుర్కొంటుండటంతో వారు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కాలేకపోతున్నారు.ఇటు మహిళా శక్తి, అటు దళిత శక్తి నిర్వీర్యం కావడం వల్ల అభివృద్ధి జరగటం లేదన్నారు. జాతీయ రాజకీయాల్లోకి వచ్చినందున మన మొట్ట మొదటి కార్యక్రమం రైతులకు సంబంధించిందేనని తెలిపారు. బిఆర్‌ఎస్‌కు అనుబంధంగా త్వరలోనే రైతు విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటామని వెల్లడించారు. మహారాష్ట్ర నుంచే కార్యక్రమం మొదలు పెడుతున్నామని, రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో కూర్చున్నవాళ్లంతా తెలంగాణ సాధించిన యోధులని, వీళ్లంతా ఇదే స్ఫూర్తితో దేశ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా విజయ తీరాలకు తీసుకెళ్లామో... దేశాన్ని కూడా విజయాల వైపు నడిపించుకొందామని, తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేసుకొన్నమో,దేశాన్ని కూడా అభివృద్ధి చేసుకొందామన్నారు. దేశంలో బిజెపికి,బిఆర్‌ఎస్‌కు మధ్యే పోటీ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, 2024 పార్లమెంట్ ఎన్నికలే బిఆర్‌ఎస్ లక్ష్యమని టిఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు.మహారాష్ట్ర,కర్ణాటకలో తమకు సానుకూల అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో కుమారస్వామితో కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. మోడీ అండ్ కో వ్యూహాలన్నీ మాకు తెలుసునని, వ్యూహాలను ఎదుర్కొని వారి బాగోతాలు బయటపెడుతామన్నారు. మోదీ,వేట కుక్కల్లాగా ఈడీ,ఐటీ,సిబిఐని విపక్షాలపై దాడులకు ఉపయోగించుకుంటారని,తాము ఈడీ,సిబిఐ దాడులకు భయపడేది లేదని, మా మీద కూడా దాడులు జరుగుతాయని తెలుసునని చెప్పారు.బిఆర్‌ఎస్ ఏర్పడ్డాక ఏడాదిన్నరలో 28 రాష్ట్రాల్లో పోటీ చేస్తామని చెప్పట్లేదని, మాకు సమయం పడుతుందని చెబుతూ రెండు సీట్లు ఉన్న బిజెపి ఆలస్యంగానే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. 2022 వరకు అందరికీ ఇండ్లు ఇస్తామని మోడీ చెప్పారని, కానీ ఆ హామీ నెరవేరలేదని, మోడీ మాత్రం రూ.435 కోట్లతో ఇళ్లు కట్టుకుంటున్నారని కెటిఆర్ ఆరోపించారు. జన్‌కీ బాత్ వినరని, మన్ కీ బాత్ మాత్రమే చెబుతారని ఎద్దేవా చేశారు. సాగు దండుగ కాదు, పండుగ అని నిరూపించిన వ్యక్తి కెసిఆర్ అని స్పష్టం చేశారు. 24 గంటలు ఉచితంగా విద్యుత్ ఇవ్వొచ్చని నిరూపించారని తెలిపారు. ఫ్లోరైడ్ సమస్యను మిషన్ భగీరథతో పరిష్కరించామని చెప్పారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్ చూసి ఎనిమిదేండ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. గోల్‌మాల్ గుజరాత్ మోడల్‌ను ఎండగట్టడమే తమ వ్యూహం అని వివరించారు. బిజెపి ప్రభుత్వం ప్రతి రంగంలో విఫలమైందని, భారత్ రాష్ట్ర సమితి ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిన రాష్ట్రం తెలంగాణ, ఈ మాట భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో చెప్పిందని,. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించిందని తెలిపారు. రైతులకు ఇంత అద్భుతమైన పథకాలు రైతుబంధు, రైతు బీమా, రైతు వేదికలు, రైతు సమితీలు ఎక్కడా లేవని తెలిపారు. ఈ పథకాలతో మన రైతులు పంజాబ్, హర్యానా రైతులతో తెలంగాణ రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. హరిత విప్లవంతో పంజాబ్, హర్యానా రైతులు దేశానికి అండగా ఉన్నారని,అలాంటి వారితో మన రైతులు పోటీ పడుతున్నారని తెలిపారు. ●

ఎనిమిది ఏళ్ల కింద తెలంగాణలో పవర్ సమస్య ఎలాఉందో ఒకసారి గుర్తు చేసుకోండని, ఇప్పుడు 24 గంటల విద్యుత్ వస్తుందని తెలిపారు. ఇవన్నీ దేశానికి రోల్‌మోడల్ లాంటివని, రైతుబంధు స్ఫూర్తితో క్రిషి బంధుపశ్చిమ బెంగాల్, పిఎం కిసాన్ లాంటి పథకాలు రైతుబంధు స్ఫూర్తితో వివిధ రాష్ట్రాల్లో వచ్చాయని కెటిఆర్ అన్నారు. మోస్ట్ ఇన్ కాంపిటెంట్,ఇన్ ఎఫిషియంట్ ప్రధాన మంత్రిమోడీ అని,ఆయన ప్రధాన మంత్రి కాదు ప్రచార్‌మంత్రి అనిఎద్దేవా చేశారు. ప్రెస్ మీట్ పెట్టడని,జన్‌కీ బాత్ వినడని, మన్‌కీ బాత్ మాత్రమే చెప్తాడని, బిల్డప్ తప్ప పనేం లేదన్నారు.దేశంలో వికాస్ ఎక్కడ తప్పిపోయిందని,అచ్చేదిన్ అయేంగే పతా నహీ అని, ఒక్క మనిషికే అచ్చేదిన్,దునియాలోనే ధనవంతుడు మోడీ అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను లిబరేషన్ డే అయితే,ఆగస్టు 15 ఎందుకు లిబరేషన్ డే కాదు,విమోచనం ఎందుకు కాదని ప్రశ్నించారు. బ్రిటీష్ వాళ్లు చేసిన అరాచకాలను ఎర్రకోటమీద నుంచి మోడీ ఎందుకు ప్రశ్నించారని అడిగారు.బిజెపి సొంతంగా అధికారంలోకి రావటానికి 40ఏళ్లు పట్టిందని, కేంద్రంలో అధికారంలోకి రావడానికి మాకు ఇంత సమయం పట్టకపోవచ్చునని అధికారమే పరమావధి కాదని,ప్రజలకు ఏం కావాలో అదే మా అజెండా అని కెటిఆర్ చెప్పారు. కెసిఆర్ తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని, మా పార్టీలో కంటెంట్,కటౌట్ ఉందని, మాకు విజయం దక్కుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాకుండా కాంగ్రెస్ జోడోయాత్ర చేయాలని చెప్పారు. తెలంగాణలో ఉన్న పరిస్థితి,పథకాలు యాత్రలో రాహుల్‌కు తెలుస్తాయన్నారు. దేశంలో రాజకీయ శూన్యతఉందని, ప్రతిపక్షం లోఉన్న కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందన్నా రు. కాంగ్రెస్ అస్తిత్వ పోరాటాలు చేస్తోందని, వచ్చే ఎన్నికల వరకు కాంగ్రెస్ ఉంటుందన్న నమ్మకం లేదని, పార్టీ అగ్రనేత రాహుల్ గత ఎన్నికల్లో ఎంపీ స్థానంలో ఓడిపోయారని, ఆ పార్టీ గురించి మాట్లాడటమే వృథా అని పేర్కొన్నారు.

---

# 'రాజ' వ్యూహాం!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

పికె కూడా పాదయాత్ర ప్రారంభించారు. 'ప్రశాంత్ కిశోర్ అనే నేను' అని చెప్పుకుంటున్న పికెకు రాజకీయ వ్యూహకర్తగా పేరుంది. కొందరు ఆయన్ని కింగ్ మేకర్‌గా కూడా భావిస్తూంటారు. ఆయన వ్యూహం రూపొందిస్తే ఎన్నికల్లో ఇక తిరుగు ఉండదనీ, సక్సెస్ ఖాయమనీ భావిస్తూంటారు.ఆయన వయసు 45సంవత్సరాలే గానీ, 60,70లు దాటిన నేతలకు కూడా మార్గదర్శనం చేస్తూంటారు. అటువంటి పికెకి హఠాత్తుగా తానూ పాదయాత్రలు చేయాలనే ఆలోచన రావడం, గత ఆదివారం (2 అక్టోబరు) గాంధీజయంతి రోజున శ్రీకారం చుట్టడం జరిగాయి. రాజకీయ వ్యూహాలు రచించడంలో ఆయన నైపుణ్యం మాటెలాఉన్నా, ప్రత్యక్ష రాజకీయాలలోకి దిగి ప్రజల ఓట్లు అడిగిన అనుభవం ఆయనకు ఇంకాలేదు. ఇప్పుడు చేస్తున్న పాదయాత్ర కూడా ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడానికి కాదనీ, ప్రజల ఓట్ల కోసం తాను రోడ్లపై నడవడం లేదనీ అంటున్నారాయన. గత ఆదివారం పశ్చిమ చంపారణ్ ప్రాంతంలోని (బీహార్) భితిహర్వాగాంధీ ఆశ్రమం నుంచి పాదయాత్ర ప్రారంభించిన ఆయన 3,500 కిమీ నడక తన లక్ష్యంగా ఎంచుకున్నారు. ఈ సుదీర్ఘ యాత్ర ద్వారా ఆయన సాధించే లక్ష్యం ఏమిటి?ఓట్లు అడగడానికి కానప్పుడు ప్రజల మధ్యకు వెళ్లవలసిన అవసరం ఏమిటి? అనే సందేహం కలుగుతుంది.దానికి ఆయన చెప్పే సమాధానాలు వేరే ఉన్నాయి. కానీ ఆయన స్వరాష్ట్రమైన బీహార్‌లో మాత్రం వేరే గుసగుసలే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న నితీష్‌కుమార్ ఒక స్థిరమైన విధానంతో లేకపోవడంతో ఆ అవకాశాన్ని తాను ఏదో విధంగా ఉపయోగించుకోవాలని పికె భావిస్తున్నారనీ, అందుకే ప్రజాస్పందన తెలుసుకోవడానికి పాదయాత్ర ప్రారంభించారనీ అంటున్నారు. అయితే నితీష్‌ను ఎదుర్కోగలసత్తా పికెకు ఉన్నదా? ఆయనకు స్వయంగా ఉన్న బలంఎంత? మద్దతిచ్చే వారి బలం ఎంత అన్నది ఈ సందర్భంగా ఆలోచించవలసిఉంది. పికెకు అటు ఉత్తరాది నేతలతోనేగాక, ఇటు దక్షిణాదిలోని సిఎంలు జగన్, కెసిఆర్,మాజీ సిఎం కుమారస్వామి, యెడ్యూరప్పలతో మంచిస్నేహ సంబంధాలే ఉన్నాయి. వారందరికి కూడా ఆయన ఎంతో కొంత 'వ్యూహకర్త'గా వ్యవహరించిన సందర్భాలున్నాయి. అనేక బ్యాలట్ పోరుల్లో ఆరితేరిన నితీష్‌కుమార్‌కు వ్యూహకర్తగా వ్యవహరించడమేగాక జెడి (యు)కు ఉపాధ్యక్షుడుగా కూడా కొంతకాలం ఉన్నారు. నితీష్‌కు చాలా సన్నిహితుడైన ఆర్‌జెడి చీఫ్ లాలూ యాదవ్‌తో కూడా తర్వాత పికె సాన్నిహిత్యం పెరగడంతో తొలుత బీహార్ కింగ్ మేకర్‌గా పేరు తెచ్చుకున్నారు.


ప్రశాంత్ కిశోర్

2021లో తమిళనాడు ఎన్నికలకు ముందు డిఎంకె అధినేత స్టాలిన్ పికెకు వ్యూహరచనకోసం దాదాపు 400 కోట్ల రూపాయల ఫీజు చెల్లించినట్లుగా అప్పట్లో వినిపించింది.అంత భారీమొత్తం నిజమైనా, కాకపోయినా కనీసం అందులో సగమో, దానిలో సగమో ఇచ్చినా కూడా పికెకు అది భారీ మొత్తమే అవుతుంది. మరికొందరు సిఎంల నుంచి కూడా ఆయన ఇలాగే ఫీజులు వసూలు చేసినట్లు కూడా చెబుతూంటారు. బిజెపి, జెడి(యు), కాంగ్రెస్, ఆప్, వైఎస్సార్సీ,డిఎంకె, టిఎంసి ఇలా చాలా పెద్ద పార్టీలే ఆయన ఖాతాలో కనిపిస్తాయి. 2011లో మోడీకి ఎన్నికల వ్యూహాలు రూపొందించడంతో ప్రచారంలోకి వచ్చిన పికెను తర్వాత కాంగ్రెస్ కూడా చాలా ఉప యోగించుకొంది. తన రాజకీయ ఎదుగుదలకు ఈ పార్టీలన్నింటిని పికె కూడా బాగానే ఉపయోగించు కొన్నట్లుగా కనిపిస్తుంది. ప్రతిపార్టీ నుంచిఎంతో కొంత లబ్ధిపొందిన పికె కాంగ్రెస్ బలహీనతలను కనిపెట్టి ఆ పార్టీ ఉప నాయకత్వాన్నే చేజిక్కించుకొనేందుకు వల వేశారంటే ఆయన 'వ్యూహరచన' ఏ స్థాయిలో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు. పికె ఎత్తుగడలను సకాలం లో గమనించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ని దూరం పెట్టింది గాని, లేకుంటే ఈపాటికి ఆయన ఆపార్టీ అధ్యక్షుడో,ఉపాధ్యక్షుడో అయి ఉండేవారనిపిస్తుంది. బిజెపికి రాష్ట్రస్థాయిలో కొంత ఉపయోగపడినా, జాతీయ స్థాయిలో పికెను దరిచేరనివ్వకపోవడంతో మిగిలిన ప్రాంతీయ పార్టీలకు చేరువ కావడానికి ప్రయత్నించి డిఎంకె నుంచి బాగా లబ్ధి పొందారు. తొలుత మమతా బెనర్జీ కూడా పికె వ్యూహాలకు ఆకర్షితురాలైనా, తర్వాత ఆయన వ్యూహాలకంటె తనకున్న ప్రజాదరణే ఎక్కువని భావించి ఆయన్ని పక్కకు తొలగించారుగాని లేకుంటే బెంగాల్‌లో కూడా కొన్ని పరగణాలను ఆయన తన ఖాతాలో వేసుకుని ఉండేవారు. అయితే ఉత్తరాదిలో తన ప్రభావం మసకబారుతున్నదని గ్రహించిన పికె దక్షిణాదిలో అడుగుమోపి వామనుడిలా విస్తరించడంతో చాలా పార్టీలు పికె మోజులో దొర్లిపోయాయి.కెసిఆర్ కూడా పికె వ్యూహాలకు చాలా ప్రాధాన్యం ఇచ్చారనీ, జగన్ ఇప్పటికి పికె సలహాలు తీసుకొంటూ ఉంటారనీ వినిపిస్తూంటుంది.ఇలాపార్టీల ఆదరణ బాగా సంపాదించిన పికె ఇప్పుడు ప్రజాదరణ కూడా సాధించడానికి పాదయాత్ర మొదలు పెట్టినట్లుగా కనిపిస్తుంది. ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా 'సరైన అభ్యర్థులు' ఉండాలనీ, వారిని ఎంపిక చేయడానికే తాను ఈయాత్ర జరుపుతున్నాననీఆయన చెబుతున్నారు. పార్టీలలో ఉన్న నాయకులుగాక ప్రజలలోఉన్న మంచివ్యక్తులను ఆయన ఎంపిక చేస్తారుట! అటువంటి వారి కోసమే తాను రోడ్డెక్కినట్లు ఆయన చెబుతున్నారు. అయితే పాదయాత్ర పూర్తయ్యేలోగా అటువంటి 'మంచి వ్యక్తులు' ఆయనకు ఎంతమంది దొరుకుతారో, అలాంటి వారిని ఎన్నికలకు పంపించి వారిచేత ఎటువంటి గెలుపుసాధిస్తారో,అసలు ఆయన వ్యూహమేమిటో ఇంకా తెలియవలసిఉంది. ఒక సమాంతర రాజకీయ వ్యవస్థ ఏదో నిర్మించడానికి ఆయన తహతహలాడుతున్నట్లు కనిపిస్తుంది గానీ, అది ఎంతవరకు సత్ఫలితాలిస్తుందో చూడాలి. ●

---

# రాజీతో బయటపడిన చైనా జెఫ్‌బెజోస్!

చైనా

**గన్ని మోహన్**

చైనాలో మీటూ ఉద్యమం పతాక స్థాయికి చేరినట్లే చేరి ఆపై నీరుగారుతోంది. ఎక్కువగా కోర్టుబయట పరిష్కారాలకే ఆసక్తి పెరుగుతోంది. ఎక్కువగా ప్రజాప్రతినిధుల పరంగానూ, పారిశ్రామిక,వాణిజ్యవేత్తలపరంగానే ఈ కేసులు నమోదవుతున్నాయి. కోర్టు వరకూ వెళుతున్నాయి. అదే చైనాలో అయితే కఠినాతికఠినమైన శిక్షలు ఖచ్చితంగా అమలవుతాయి. అయినా కానీ ఇటీవల ఒక క్రీడాకారిణి కేసులో ఈ కఠిన చర్యలు కూడా నీరుగారిపోయాయి. కారణం ప్రభుత్వంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపైఈ ఆరోపణలు రావడమే. ఇపుడు చైనా జాతీయులకు సంబంధించి అమెరికా కోర్టులో నమోదయిన ఒక కేసు విచిత్రంగా కోర్టు బయటపరిష్కారానికి వచ్చింది. అంటే ఆ బాధిత యువతిపై ఒత్తిడి పెరగడమా? లేక వివిధ ప్రలోభాలకు లోనుచేసి నిందితుల తరపు ప్రతినిధులు ఆమెను రాజీకి మొగ్గుచూపించేలా ప్రభావితం చేయడమా అన్నదే ఇపుడు ప్రశ్నార్థకంగా మారింది. చివరి వరకూ పోరాడతానని స్పష్టంచేసిన ఒక 25 ఏళ్ల విద్యార్థిని చివరకు రాజీకి వచ్చిందంటే ఆమెపై ఖచ్చితంగా ఒత్తిడి పెరిగిందనే చెప్పుకోవాలి. ఆసక్తికరంగా మారిన ఈ అంశం ఇపుడు చైనాలోని సోషల్‌మీడియా వెబ్‌సైట్లలో పతాకస్థాయి కథనాలు, పోస్టులతో వెల్లువెత్తుతోంది. ఈవారంలో వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై చైనా రాజకీయ పక్షాల్లోకూడా భారీ ఎత్తున చర్చజరుగుతోంది. నిందితుడు 49 ఏళ్ల కోటీశ్వరుడు. ఆయనను చైనాలో చెనా జెఫ్‌బెజోస్ అని కూడా పిలుస్తారు. ఆయనే రిచర్డ్‌లియు. బాధితురాలిపేరులో కూడా మొదటి పదం లియూతోనే మొదలయింది. ఆమెను లైంగికంగా వేధించినట్లు రిచర్డ్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఉద్యోగిగా చేస్తున్న ఆమెను పార్టీకి ఆహ్వానించి బలవంతంగా మద్యం అతిగా సేవించేటట్లు ఒత్తిడిచేసి ఆపై అత్యాచారం చేసారని రిచర్డ్‌పై అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆమెను తనవెంటే అపార్టుమెంట్‌కు తీసుకెళ్లి మళ్లీ లైంగిక హింసకు పాల్పడినట్లు చైనా బెజోస్‌పై చేసిన ఆరోపణలను మిన్నెసోటాకోర్టు విచారణకు స్వీకరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.టెక్ ఉత్పత్తులు విక్రయించే చిన్నస్టాల్‌నుంచి ఆన్‌లైన్ రిటైల్‌స్థాయికి వెళ్లిన ఆయన ప్రముఖ వాణిజ్యవేత్తల్లో ఒకడిగా నిలిచారు. 2015లో ఆయన ఇంటర్నెట్‌లో ప్రముఖ వ్యక్తి జాంగ్‌జటియన్‌ను పెళ్లిచేసుకున్నాడు. చైనా మీడియా మాత్రం వారిద్దరూపరస్పరం ప్రేమగా ఉన్నట్లు వార్తల్లో చూపిస్తుంటారు. అయితే ఈకేసులో రిచర్డ్‌ను తప్పించేందుకు ఆయన కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే వ్యక్తిగా చూపించేందుకు


రిచర్డ్‌లియు

ఎక్కువ తాపత్రయం కనిపించిందని బాధిత యువతి మద్దతుదారులు ధ్వజమెత్తారు. వాస్తవానికి ఈకేసు చైనా బయట దేశంలో విచారణకు వచ్చింది. మిన్నెసోటా కోర్టులో బాధితురాలు పోరాటానికి నిర్ణయించుకుంది.ఇందుకు సంబంధించిన రికార్డులుకూడా ప్రజలకు అందుబాటులోకి రావడంతో మీడియా, ప్రజలు కూడా అనూహ్యరీతిలో ఈకేసు వివరాలుతెలుసుకునే ఛాన్స్ వచ్చింది. ఈకేసులో ఇరువర్గాలు కోర్టుబయట ఒప్పందానికి రావడం వెనుక బాధితురాలికి అమెరికా కోర్టులో న్యాయం జరిగే అవకాశాలు ఎక్కువ ఉండటమేనని తేలింది. ఆమె తనకు 50 వేల డాలర్లు అంటే రూ.40 లక్షలు చెల్లించాలని, ఇదికేవలం తన మానసిక ఒత్తిడికి పరిహారం మాత్రమేనని చేసిన ఆరోపణల్లో బలంఉందని కోర్టుసైతం విచారణకు స్వీకరించింది. దీనితో రిచర్డ్‌లియూకు కాలం మూడిందన్న వార్తలు చైనా, అమెరికాల్లో వెల్లువెత్తాయి. ఆమె కేసు నమోదు చేసిన కొన్నిరోజులకే పోలీస్ బాడాక్యామ్, నిఘా కెమేరాలనుంచి కొన్ని విడియోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేసాయి. రిచర్డ్‌తోకలిసి ఆ యువతి డిన్నర్‌కు వెళ్లడం,రెస్టారెంట్ బయట మాట్లాడుకోవడం, ఆమె అపార్టుమెంట్‌దగ్గర ఉన్నట్లు కనిపించింది. అయితే ఆమె మద్దతుదారులు మాత్రం విచారణను ప్రభావితం చేసేందుకే వీటిని లీక్‌చేసారని ఆరోపించారు. ఒకదశలో బాధితురాలికి గోల్డ్ డిగ్గర్ అని కూడా నిందారోపణలు ఎదురయ్యాయి. చైనాలో ఫెమినిస్టు ఉద్యమకారిణి లియాంగ్‌షోవెన్ మాట్లాడుతూ రాజీకి వచ్చిన సమాచారం తనకు సందేశం పంపించారని, చివరివరకూ పోరాడాలని భావించినా ఆమెకు చాలా కష్టాలు ఎదురయినట్లు భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే ఈకేసులో రాజీ జరిగినా చైనాలో న్యాయవ్యవస్థ పనిచేసే తీరుకు పూర్తివిరుద్ధంగా ఉంది. అత్యున్నతస్థాయి కేసులు కోర్టులోపల మాత్రమే జరుగుతాయి. ఆన్‌లైన్‌పోస్టులు, వ్యాఖ్యలు కూడా భారీగా సెన్సార్‌చేస్తారు. అదే ప్రస్తుతం ఈ కేసులో బాధితురాలికి చైనాలోకంటే అమెరికాలో గెలిచే అవకాశాలే ఎక్కువ ఉండటం వల్లనే రిచర్డ్‌లియూ రాజీమార్గంలో వచ్చి తన సమస్యను పరిష్కరించుకున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈకేసువల్ల చైనాలో మీటూ ఉద్యమానికి సైతం విఘాతం కలిగినట్లయిందని కొందరు సోషల్‌మీడియాలో తమ అభిప్రాయాలతో హోరెత్తించారు. లైంగిక హింసకు గురైన బాధితులకు ఈకేసు విచారకరమయిన సంకేతం పంపించిందని కొందరు వ్యాఖ్యానించారు. మీటూ ఉద్యమం తర్వాత ఉద్యమకారులు వేధింపులకు గురవడం లేదా ఆచూకీ లేకుండా పోవడం కూడా జరిగాయి. ఈకేసుపై చైనాలో వచ్చిన సోషల్‌మీడియా పోస్టులు, విచాట్ ఖాతాలను చాలావరకూ బ్యాన్‌చేసారు. చైనా ప్రతిష్ట తగ్గకుండా అక్కడి పాలకులు చేసిన ప్రయత్నాలు ఒకటి. మొత్తంగా చూస్తే చైనాలోనే కాకుండా ప్రపంచదేశాల్లో ఎక్కడయినా లైంగిక వేధింపుల కేసులు కోర్టు బయటపరిష్కారానికి రాకుంటే బాధితులకు సత్వరన్యాయం అందటం అటుంచి ప్రాణహాని కూడా ఉంటుందనడానికి ఇలాంటి రాజీపరిష్కారాలే ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పకతప్పదు. ●

---

# పెరిగిన ధరలను నియంత్రించే మార్గమేది?


రుద్రరాజు

ప్రపంచాన్ని గడగడలాడించిన కొవిడ్ మహమ్మారి గండం నుంచి తప్పించుకునేందుకు ప్రపంచంలోని వివిధ దేశాల ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్యాకేజీలు ప్రకటించిన సంగతి మనందరికీ విదితమే. ఫలితంగా ఈ విపత్తు నుండి బయటపడి ఊపిరితీసుకుంటున్న సమయాన రష్యా,ఉక్రెయిన్ యుద్ధంతో పరిస్థితి మొదటికొచ్చింది. ఈ రెండింటి కారణంగా సరఫరా గొలుసులో అవాంతరాలు సంభవించి, ఆహార ధాన్యాలు, చమురు ధరలు విజృంభించాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం విజృంభించింది. దీనివలన ప్రజల ఆదాయాలు గణనీయంగా పడిపోవడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వృద్ధి మందగించిందని విభిన్న నివేదికలు చెబుతున్నాయి. 2022 మొదటి భాగంలో చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం అత్యంత గరిష్టస్థాయికి చేరుకుంది. 1980 నుంచి ఇంత ద్రవ్యోల్బణం భారీగా పెరగడం ఇప్పుడేనని ఎకనామిక్ అవుట్‌లుక్ నివేదిక పేర్కొనడాన్ని బట్టి ధరల పెరుగుదల తీవ్రత మనకు తెలిసింది. ఈ నేపథ్యంలో దీనిని కట్టడి చేయడం కోసం అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లు పెంచడం మొదలు పెట్టాయి. పరిస్థితి చక్కబడుతుంది అనే సమయంలో మాంద్యం అనే ముప్పు మళ్లీ తెరపైకి వచ్చింది. 2023 నాటికి ఈ మాంద్యం తీవ్రత పెరిగి ప్రపంచ దేశాలను చుట్టుముట్టనుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.ఈ మాంద్యం సామాన్యమైనదికాదని, అత్యంత ప్రమాదకరంగా, దీర్ఘకాలం పాటు ఉండబోతున్నదని ప్రముఖ ఆర్థికవేత్త, రోబిని పేర్కొన్నారు.అమెరికాలో ఈ ఏడాది చివరికల్లా ప్రారంభమయ్యే ఈ ఆర్థిక ఉత్పాతం వచ్చే 2023 సంవత్సరాంతం వరకు ప్రపంచ దేశాలను తీవ్రంగా కుదిపేస్తుందని రోబిని హెచ్చరించారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభ సమయంలో రోబిని చేసిన ఈ హెచ్చరిక ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన మొదలయింది. ఇంతకుముందు ఆర్థిక మాంద్యాల కంటే శరవేగంగా పడిపోతున్న ప్రస్తుత ప్రపంచ వృద్ధిరేటు మున్ముందు కూడా ఇలాగే కొనసాగితే ప్రపంచంలో అత్యధిక దేశాలు మాంద్యంలో కూరుకుపోవడంతోపాటు వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోవడం ఖాయం అనే హెచ్చరికలు కూడా వస్తున్నాయి. అయితే భారత్ మాత్రంగత మాంద్య ప్రభావాన్ని అధిగమించినట్లే ఇప్పుడు కూడా మాంద్య ప్రభావానికి దీటుగా నిలబడగలుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆర్థికవేత్తలు, ప్రపంచబ్యాంకు ఈ మాంద్యం ముప్పు ప్రపంచం అంతటా విస్తరిస్తోంది అని చెబుతూ ఉంటే భారత్‌కు మాత్రం ధోకా లేదని మాంద్యం మనల్ని ఏమీ చేయలేదనే గత అనుభవాల రీత్యా చూస్తే ఇదిస్పష్టం అవుతుందని వాదించే వాళ్లు లేకపోలేదు.దాని ప్రకారంచూస్తే 2008లో కూడా భారత్ మాంద్యం ప్రభావానికి భారత్ గురైంది. అయితే అది తీవ్రమైన ప్రభావం చూపలేదనే చెప్పవచ్చు. దాని ప్రతికూలతలను అనతి కాలంలోనే సరిదిద్దుకోవడానికి ఆనాటి పరిస్థితులు అనుకూలించాయి. మాంద్యం ప్రభావం అన్ని దేశాలపై పడుతూ ఉండగా భారత్‌పై దాని ప్రభావం తక్కువ ఉంటుందని విశ్లేషకులు చెప్పడానికి గల కారణాలు పరిశీలిస్తే భారత్ అనేది చైనా శ్రీలంకల వలే ఎక్కువగా ఎగుమతుల మార్కెట్‌పై ఆధారపడిన దేశం కాదు. దేశీయ మార్కెట్‌పైనే ఎక్కువ ఆధారపడి ఉంది. ఈసమయంలో మాంద్యం కారణంగా క్షీణించినా దాని వలన మన వ్యవస్థపై పెద్దహాని కలుగకపోవచ్చు అనేది నిపుణుల అభిప్రాయం. అంతేకాదు ఈ మాంద్యం అనేది పరోక్షంగా భారత్‌కు సహకరించవచ్చు అనే అభిప్రాయాలు కూడా లేకపోలేదు.ఎందుకంటే మన దేశం ఎక్కువగా చమురు దిగుమతులపై ఆధారపడి ఉంది. మాంద్యం నేపథ్యంలో రానున్న కాలంలో ముడి చమురు ధర మరింత తగ్గిపోయే అవకాశంఉంది.అప్పుడు మనకు ముడి చమురు బాగా చౌకగా లభించే అవకాశాలు ఉంటాయి. ఇది మనకు అనుకూల ప్రభావం కావచ్చు. దీని వలన విలువైన విదేశీ మారకద్రవ్యం మనకు ఆదాఅవుతుంది.అనేది మరి కొందరివాదన. 2008లో భారత్ మాంద్యాన్ని ఎదుర్కోగలగడానికి దేశంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుగా ఉండటం, ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రాధాన్యత ఎక్కువగాఉండటం వలన ధీటుగా మాంద్యాన్ని ఎదుర్కోగలిగాం. అయితే నేడు మాంద్యం ఎదుర్కోవడానికి ప్రభుత్వం చూపించే కారణాలు పరిశీలిస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ



లో అతిపెద్ద శక్తిగా భారత్ అవతరించబోతోందని ఆర్థికవేత్తలు చాలా కాలంగా అంచనా వేస్తున్నారు. అంతేకాదు 2025 నాటికి భారత ఆర్థిక వ్యవస్థను ఐదుట్రిలియన్ డాలర్లకువెళ్తుందని ప్రధాని కూడా ప్రకటించారు. ఈ దశలో ప్రస్తుతం తరుముకు వస్తున్న మాంద్యం వలన ప్రపంచ వృద్ధి గణనీయంగా తగ్గినా దాని ప్రభావం మనపై తీవ్రంగా ఉండదు అని ప్రభుత్వవాదన. ఈ అంశాలు దృష్టిలో ఉంచుకునే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చాలా దేశాలతో పోలిస్తే మన ఆర్థిక బేష్షుగా ఉందని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో మనది కూడా ఒకటని మాంద్యం ప్రభావం మనపై ఉండదని భయపడవలసిన అవసరం లేదని చెప్పుకొస్తున్నారు. బ్లూంబెర్గ్ సర్వే కూడా భారత్ మాంద్యంలోకి వెళ్లేందుకు అవకాశాలు శూన్యమని పేర్కొన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థికపర్యవేక్షణ సంస్థమెకెన్సీ సీఈవో భారత ఆర్థికవృద్ధిపై చేసిన వ్యాఖ్యలు కూడా భారత్ ఆర్థికప్రగతిపై మరోసారి ఆశల వెలుగులు నింపాయి. కేంద్రప్రభుత్వం చెబుతున్న గణాంకాల ప్రకారం మనదేశంలో జిఎస్టీ వసూళ్ల ద్వారా రికార్డు వృద్ధి కనిపిస్తోంది. నిరుద్యోగతి రేటు కొంతవరకూ తగ్గింది. ఈ సమయంలో ప్రతి దేశం ప్రపంచ మాంద్యం గురించి ఆందోళన చెందుతోంది. కానీ భారత్ మాత్రం అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అంటున్నారు మరి కొందరు ఆర్థిక నిపుణులు. భారతదేశం డిజిటల్ చెల్లింపు వ్యవస్థ జిఎస్టీ, ఎమ్‌ఎస్‌ఎమ్‌ఇలకు అదనపు ప్రయోజనాలు అందించడంతోపాటు మార్కెట్‌లో నగదు ప్రవాహాన్ని ముందుగానే కొనసాగించేందుకు అనేక చర్యలు తీసుకున్నందున ప్రపంచ మాంద్యం ఈ దేశాన్ని తాకదని, ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థపై బాబ్ చేసిన వ్యాఖ్యలు బలాన్ని చేకూర్చాయి. ఇవన్నీ ఇలా ఉంటే 2008లో మనదేశాన్ని కాపాడిన ప్రభుత్వరంగంలో ఉన్న బ్యాంకింగ్ రంగం బలహీన పడింది. కాదు కాదు బలహీన పరిచారు. బ్యాంకులు విలీనం, ప్రైవేటీకరణ పేరిట ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థ పగ్గాలు ప్రైవేట్‌వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినప్పుడు గతంలో వలే మాంద్యాన్ని ఎదుర్కొనే సామర్థ్యం నేటి బ్యాంకింగ్ వ్యవస్థకుఉందా అనేది నేటి ప్రధాన ప్రశ్న. ప్రభుత్వ అప్పులు గణనీయంగా పెరిగిపోయాయి. దీనితోపాటు మాంద్యం మనల్ని ఏమీ చేయలేదు అని ఆర్థికమంత్రి చెబుతున్న గణాంకాలన్నీసంఘటిత రంగానివే.సంఘటితరంగం వృద్ధి సాధిస్తున్న మాట వాస్తవమే. కానీ అసంఘటిత రంగంపరిస్థితి నానాటికీ క్షీణిస్తోంది. ఈ ప్రభావం త్వరలో సంఘటిత రంగంపైనా కనిపిస్తుంది. అప్పుడు మాంద్యం తీవ్రతను ఎదుర్కోవడం చిన్నవిషయం మాత్రం కాదు. మరొక దిశగా చూస్తే ఆనాడు ఉన్నంత బలంగా గ్రామీణ భారం నేడు లేదు అనేది వాస్తవం. గ్రామీణ, పట్టణ నిరుద్యోగం పెరిగిపోతుంది. జిఎస్టీ పరిధిలోనికి కొత్త పన్నులు తీసుకువచ్చి జిఎస్టీ ఆదాయం గణనీయంగా పెరిగింది అంటే ప్రజల కొనుగోలు శక్తి క్షీణించలేదు అని చెప్పిప్రభుత్వం ఘనంగా చెప్పుకోవడం ఎంత వరకు హేతుబద్ధం అనేది ఆలోచించుకోవాలి.మాంద్యం వేళ ప్రజలపై విధించే పన్నుల భారం తగ్గినప్పుడే కొనుగోలు శక్తి క్షీణించకుండా ఉంటుంది. అప్పుడు మాంద్యం ప్రభావం బలహీనపడుతుంది.అంటే ఈసమయంలో ప్రభుత్వ వ్యయం పెరగాలి. తక్షణ కర్తవ్యం వినియోగం తగ్గించడం కాకుండా ఉత్పత్తి పెంచే చర్యలు చేపడితేనే మాంద్యాన్ని అరికట్టగలం.సరఫరా గొలుసులో ఏర్పడిన అవాంతరాల కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి సరఫరాలు పెంచాలి తప్ప వడ్డీరేట్లు పెంచడం పరిష్కారం కాదని గుర్తెరగాలి. ఇప్పటికే ప్రపంచ ఆర్థికవ్యవస్థ ప్రస్తుతం ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా ప్రపంచంలోనే మూడు బలమైన ఆర్థిక వ్యవస్థలైన అమెరికా,చైనా, యూరోప్‌ల వృద్ధి నెమ్మదించడం ఆరంభమైందని ప్రపంచ బ్యాంకుపేర్కొంది.ఈక్లిష్ట పరిస్థితి నుంచి మనం బయటపడాలి అంటే ప్రభుత్వం విధిగా ద్రవ్య విధానపరమైన చర్యలుచేపట్టి డిమాండ్, వినియోగాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనాఉంది.ఈ సమయంలో ఏ రంగానికి ఖర్చు చేస్తున్నాం, ఎంత ఖర్చు చేస్తున్నాం అనే దానికన్నా ఖర్చు చేయడమేప్రధాన లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరించాలి. ప్రభుత్వ ప్రైవేట్‌రంగాలలో వినియోగాన్ని పెంచడంప్రధానం.అంటే వ్యయం పెంచడమే ప్రస్తుతం ఉన్న ఏకైక పరిష్కారం.ప్రభుత్వం చేసే ఈ వ్యయంలో కొంత భాగాన్ని పేదలకు నగదు రూపేణా బదిలీ చేయడం.మరికొంత భాగాన్నిమౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రభుత్వ మూలధన వ్యయాలకు వినియోగించాలి.ఇంకొంత భాగాన్ని వస్తుసేవలపన్ను నష్టపరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకులకు మూలధనాన్ని సమకూర్చేందుకు వినియోగించాలి. దీనివలన తమకుసమకూరిన నిధులతో మరింత మందికి రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకులకు వెసులుబాటు లభిస్తుంది. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 2785, మృతులు 12

## దేశంలో మొత్తం బాధితులు 4,46,09,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2785 కేసులు నమోదయ్యాయి. 12 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,09,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,51,228 మంది కోలుకోగా 29,251మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,778కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,23,819కి చేరగా,79,73,154మంది వరకు కోలుకున్నారు. 1,48,355మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,11,797కి చేరింది.అందులో 67,34,120మంది కోలుకున్నారు.71,234మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,537కి చేరింది.అందులో 40,22,590మంది కోలుకున్నారు. 40,286మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,86,218కి చేరింది. అందులో 35,43,194మంది కోలుకున్నారు.38,047మంది మరణించారు.

# రూ.1500 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత

## కేరళ తీరంలో 200 కిలోలు, గుజరాత్ తీరంలో 50 కిలోలు, ఆఫ్ఘన్ నుంచి పాకిస్థాన్ మీదుగా తరలించే యత్నం, పలువురు నిందితుల అరెస్ట్



**కొచ్చి:** భారత తీరప్రాంతంలోని రెండు చోట్ల భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసు కున్నారు. తీర ప్రాంతాల్లో పలు విభాగాలకు చెందిన అధికారుల సంయుక్తంగా నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో రెండు ముఠాలను అరెస్ట్ చేసి వారి నుంచి పెద్ద మొత్తంలో హెరాయిన్‌ను స్వా ధీనం చేసుకున్నారు. అక్రమంగా భారత్‌తోపాటు శ్రీలంకకు వాటిని తరలిస్తుండగా తీరప్రాంత రక్షణ దళాలు అడ్డుకొని జప్తు చేశాయి. కేరళ, గుజరాత్ తీరాల్లో మొత్తమ్మీద 250 కిలోల హెరాయిన్‌ను జప్తు చేశాయి. దీని మొత్తం విలువ రూ.1500 కోట్లమేర ఉంటుందని అంచనా.

అఫ్ఘనిస్థాన్ నుంచి పాకిస్థాన్ మీదుగా 200 కిలోల హెరాయిన్‌ను భారత్, శ్రీలంకకు తరలించాలని డ్రగ్స్ ముఠా యత్నించింది. గురువారం భారత నావికాదళం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి) నిర్వహించిన ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్ నౌక నుంచి డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1200 కోట్లు ఉంటుంది. ఈ సంఘటనలో ఆరుగురు ఇరాన్ జాతీయులను అరెస్ట్ చేశారు. హెరాయిన్‌ను మొదట పాక్ నుంచి బోట్‌లో తీసుకొచ్చి, ఆ తర్వాత దానిని ఇరాన్‌కు చెందిన నౌకలోకి మార్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత దానిని శ్రీలంక నౌకలోకి మార్చేందుకు యత్నిస్తుండగా భారత సముద్ర జలాల్లో మన నావికాదళం గుర్తించి పట్టుకుంది. ఈ ఘటనలో శ్రీలంక నౌక తప్పించుకుపోయింది. కేరళలోని కొచ్చి తీరంలో ఈ సంఘటన జరిగింది.

గుజరాత్ ఉగ్రవాద నిరోధక బృందం, తీర రక్షణ దళాలు సంయుక్తంగా నిర్వహించిన మరో ఆపరేషన్‌లో అరేబియా సముద్ర తీరంలో పాక్ బోట్ నుంచి రూ.360 కోట్ల విలువైన 50 కిలోల హెరాయిన్‌ను అధికారులు జప్తు చేశారు. ఈ ఘటనలో ఆరుగురిని అరెస్ట్ చేసి దర్యాప్తు కోసం జఖావు పోర్టుకు తరలించారు. ఈ ఆపరేషన్ శుక్రవారం అర్ధరాత్రి నిర్వహించారు.

# విద్యార్థుల్లో టాపర్లకు హెలికాప్టర్ విహారం

## అవకాశం కల్పించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం



**రాయ్‌పూర్ :** ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెలికాప్టర్‌లో ప్రయాణింపజే స్తామంటూ ఇచ్చిన హామీని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిలబెట్టుకుంది. 10,12 తరగతుల్లో టాపర్లుగా నిలిచిన వారిని గగన విహారం చేయించింది. దీంతో, విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తొలిసారి గాల్లో ప్రయాణించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు తెలిపారు. 10,12 తరగతుల్లో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిల్లో ర్యాంకులు సాధించినవారిని హెలికాప్టర్‌లో తిప్పుతామని మే నెలలో సిఎం భూపేశ్ బఘేల్ హామీ ఇచ్చారు. విద్యార్థుల్ని చదువుల్లో ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరణ ఇచ్చారు. గగన విహారం చేయాలని ఎవరైనా అనుకోవడం సహజం. విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లేందుకు ఇలాంటి రైడ్స్ ఉపయో గపడ్తాయని భావిస్తున్నట్లు బఘేల్ గతంలో అన్నారు. తాజాగా మరోసారి బఘేల్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. పిల్లలు చూడండి ఎంత ఆనందంగా ఉన్నారో..10,12 తరగతుల పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారిని హెలికాప్టర్‌లో తిప్పుతామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నాం. 125మంది విద్యా ర్థులు ఈ హెలికాప్టర్ రైడ్‌ను ఆస్వాదిస్తారు అంటూ బఘేల్ ట్వీట్ చేశారు.

# వెపన్ సిస్టమ్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం: వెల్లడించిన చీఫ్ మార్షల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఛండీఘర్ సుఖ్న కాంప్లెక్స్‌లో ఎయిర్ ఫోర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఎయిర్‌ఫోర్స్ స్థాపించి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఎయిర్ ఫోర్స్ ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించింది. ఈ వేడుకలను ఎయిర్ ఫోర్స్ చీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరీ కూడా హాజరయ్యారు. అయితే ఎయిర్‌ఫోర్స్ చరిత్రలో ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో కాకుండా వేరే ప్రదేశంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా ప్రసంగించిన చీఫ్ మార్షల్ ఎయిర్ ఫోర్స్ అధికారులకు గుడ్ న్యూస్ చెప్పారు. మన పూర్వీకుల కృషి, పట్టుదలతో గర్వించదగిన వారసత్వాన్ని ఎయిర్‌ఫోర్స్ పొందింది. ఈ వేడుకల కోర్స్‌ను ప్రారంభించిన అనుభవజ్ఞుల సహకారాన్ని గుర్తించాలి. ఇప్పుడు ఎయిర్‌ఫోర్స్ శతాబ్ది దశాబ్దంలోకి అడుగు పెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ చరిత్రాత్మక వేడుకల సందర్భంగా నేను మరో విషయం వెల్లడించాలని భావిస్తున్నాను. ఐఎఫ్ అధికారుల కోసం వెపన్ సిస్టమ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది అని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ బ్రాంచ్ ఏర్పాటు ద్వారా ఫ్లయింగ్ ట్రైనింగ్ వ్యయం తగ్గుతుందని, తద్వారా ఎయిర్ ఫోర్స్‌కు రూ.3,400 కోట్ల లాభం చేకూరుతుందని తెలిపారు. దాంతో పాటుగా డిసెంబర్ నెలలో దాదాపు 3వేల మంది అగ్నివీరులు ప్రాథమిక శిక్షణ కోసం రానున్నారని, వచ్చే యేడాది నుంచి ఎయిర్ ఫోర్స్‌లోకి మహిళా అగ్నివీర్స్ కూడా చేరనున్నారని అన్నారు.



# సల్మాన్‌ను చంపడానికి ప్లాన్ చేస్తోన్న ఇరువురు అరెస్ట్

**ముంబై, అక్టోబరు 8:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ హిట్ లిస్ట్‌లో ఉన్నాడు. సల్మాన్‌ను చంపడమే తమ లక్షమని కొంతమంది గ్యాంగ్‌స్టర్లు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే ఇటువంటి వార్తలు వినిపించగా, తాజాగా సల్మాన్ ఖాన్ చంపడానికి కొంత మంది తీవ్రవాదులు రెడీ అయ్యారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్త అందరినీ కలవరపెడుతోంది. వాస్తవానికి మే 9న మొహాలీలోని పంజాబ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌పై ఆర్‌పిజి దాడికి సంబంధించి ఢిల్లీ పోలీసులు కొంతమంది తీవ్రవాద నిందితులను అరెస్టు చేశారు. సల్మాన్ ఖాన్‌ను చంపే పనిని ఈ ఉగ్రవాదులకు అప్పగించినట్లు పోలీసులు చెబుతున్నారు. నివేదికల ప్రకారం, అర్ష్‌దీప్ అనే పేరుమోసిన షూటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో పాటు ఓ మైనర్‌ని కూడా అరెస్టు చేశారు. సిద్ధూ మూసేవాలా హత్య కేసుకు బాధ్యత వహించిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, సల్మాన్ ఖాన్‌ను అంతమొందించడానికి ఒక మైనర్‌కు టాస్క్ ఇచ్చాడని, తర్వాత ఈ పనిని ఆ మైనర్ నుంచి అమృత్‌సర్‌లో రాణా కండోల్వాలియాకు కాంట్రాక్ట్ ఇచ్చాడని పోలీసులు చెబుతున్నారు. మే 9న మొహాలీలోనిపంజాబ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌పై ఆర్‌పిజి దాడికి సంబంధించి మైనర్ సహా ఇద్దరు ఉగ్రవాద నిందితులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితులు తమ విచారణలో నటుడు సల్మాన్‌ఖాన్‌ను చంపడానికి ప్లాన్ చేస్తున్నామని చెప్పారని పోలీసులు తెలిపారు. ఆర్‌పిజి దాడిలో పాల్గొన్న మైనర్ ఈ సంఘటన సూత్రధారుల్లో ఒకడని, అతను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ నివాసి అని తెలుస్తోంది.

# రష్యాతో క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై భారీ పేలుడు

- ఉక్రెయిన్ సైన్యంపై అనుమానాలు
- రష్యా సైన్యానికి కీలకమైన సరఫరా చైన్‌కు విఘాతం
- రష్యా తీవ్ర ప్రతీకార చర్యకు దిగే అవకాశం?



**మాస్కో:** రష్యాతో క్రిమియాను కలిపే కెర్చ్ రోడ్డు, రైలు వంతెనపై శనివారం ఉదయం భారీ పేలుడు జరిగింది. వంతెనపై ట్రక్కు బాంబు పేలడంతో అటుగా వెళ్తోన్న చమురు ట్యాంకర్ల రైలుకు మంటలు అంటుకొని భారీ అగ్ని ప్రమాదం సంభవించిందని రష్యా తెలిపింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రష్యా ప్రకటించింది. ప్రమాదం కారణంగా వంతెనపై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. మంటల తీవ్రతకు వంతెనపై కొంతభాగం కూలి సముద్రంలో పడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనకు గల కారణాలను రష్యా అధికారులు ఇంకా వెల్లడించలేదు. అయితే, ఇది ఉక్రెయిన్ జరిపిన ప్రతీకార దాడిగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తన 70వ పుట్టినరోజును జరుపుకున్న మరుసటి రోజే ఈ ఘటన జరగడం గమనార్హం. తాజా ఘటనతో రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఏ రూపంలోకి మారుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇప్పుడు బాంబు పేలుడు జరిగిన ప్రాంతం రష్యాకు ఎంతో కీలకమైనది. ఈ మార్గం ద్వారానే తమ సైన్యాన్ని, ఆయుధాలను ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యా పంపుతోంది. ఈ ప్రాంతం క్రిమియాలో ఉంది. క్రిమియాను 2014లోనే రష్యా స్వాధీనం చేసుకుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన నల్ల సముద్రంపై ఆధిపత్యానికి రష్యా ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే క్రిమియాను రష్యా ఆక్రమించుకుంది. ఆ తర్వాత తమ దేశంతో క్రిమియాకు లింక్ ఏర్పర్చడం కోసం 2018లో 3 బిలియన్ డాలర్లతో కెర్చ్ జలసంధిపై రోడ్డు, రైలు వంతెనను రష్యా నిర్మించింది. అప్పట్లో పుతిన్ స్వయంగా దీనిపై ట్రక్కు నడిపించారు. అజోవ్ సముద్రాన్నీ, నల్ల సముద్రాన్నీ కెర్చ్ జలసంధి కలుపుతుంది.

కెర్చ్ వంతెనపై పేలుడు జరిపింది ఉక్రెయినే అని క్రిమియా అధికారి ఒకరు ఆరోపించారు. తమ లక్ష్యాల్లో ఈ వంతెన ఉన్నదని ఇటీవల ఉక్రెయిన్ మిలిటరీ కమాండర్ ఒకరు చెప్పారు కూడా. రష్యా తమ దళాలను తరలించకుండా చేయాలంటే దానిపై దాడి జరపాల్సిందేనని ఆ కమాండర్ అన్నారు. ఈ వంతెనను ధ్వంసం చేయాలని ఉక్రెయిన్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. రష్యా ఊహించనిరీతిలో ఉక్రెయిన్ ఈ ఆకస్మిక చర్యకు పాల్పడినట్లు నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇలాంటి చర్యకు ఉక్రెయిన్ దిగితే ప్రతిచర్య తీవ్రంగా ఉంటుందని రష్యా గతంలోనే హెచ్చరించింది. తాజా ఘటనతో రష్యా ఏస్థాయిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతుందోనని అంతర్జాతీయ పరిశీలకులు గమనిస్తున్నారు. మరోవైపు ఈ పేలుడు తమ పనే అన్నట్లుగా ఉక్రెయిన్ పరోక్ష వ్యాఖ్యలు చేస్తోంది. క్రిమియాను ఆక్రమించి, మాస్కో అక్రమంగా నిర్మించిన వంతెన ఇప్పుడు మంటల్లో కాలిపోయిందని ఉక్రెయిన్ వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటూ రష్యాను ఉక్రెయిన్ హెచ్చరించింది.

# నాపై తప్పుడు ప్రచారానికి బిజెపి వేలకోట్ల వ్యయం

## భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ

**తుముకూరు,(కర్ణాటక),అక్టోబరు 8:** తనపై తప్పుడు ప్రచారంకోసం బిజెపి వేలాదికోట్లు ఖర్చుచేస్తోందని, తనపై ప్రజల్లో విశ్వాసం తగ్గించాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి వేలాదికోట్లు ఖర్చుచేస్తోందని పేర్కొన్నారు. తురువేకెరే పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నిరంతరం కొన్ని సిద్ధాంతాలపైనే కొనసాగానని, అవి బహుశా బిజెపికి నచ్చవని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి ఇతర అనుబంధ సంస్థలకు ఆ సిద్ధాంతాలు నచ్చకపోవచ్చని ఆయన అన్నారు. అందువల్లనే తనను అపనమ్మకస్తునిగా తీర్చిదిద్దేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చుచేస్తోందని అన్నారు. తాను నిజాయితీపరుడిని కాదని, చిత్తశుద్ధిలేదని, తప్పుడు విధానాలున్నాయన్న అవాస్తవాలతో తనను చెడు నేతగా తీర్చిదిద్దే బాధ్యతలు బిజెపి చేపట్టిందని ఆయన ఆరోపించారు. ఇదిలాగే కొనసాగుతుందని, ఎందుకంటే తనపై తప్పుడు ప్రచారంచేసేది సంపన్న యంత్రాంగమని, తన నమ్మకాలు, వాస్తవాలు వేరుగా ఉంటాయని, ప్రజలు తానేమి చేసేది, తానెలా వ్యవహరించేదీ గమనిస్తున్నారని



రాహుల్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీకి ప్రజలకు మధ్య అంతరం పెరుగుతోందని, పార్టీపరంగా ఈ అంతరంనిర్మూలించి ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకే భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భారత్‌ను సమిష్టిగా తీర్చిదిద్ది సమైక్యంగా ఉంచేందుకే ఈ జోడో యాత్ర కొనసాగుతున్నదన్నారు. 2024 ఎన్నికల కోసం కాదని, ముందు దేశాన్ని విద్వేషం, విభజన తీరునుంచి పరిరక్షించేందుకు ఈజోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జోడోయాత్ర ముందు హింస, విద్వేషం, మతపరమైన విభజనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశంలో ప్రస్తుతం ధరలపెరుగుదల కొనసాగుతోందని, నిరుద్యోగ భూతం మరింత ఆవహిస్తోందని ఆయన ఆరోపించారు. ఇదంతా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ అచేతనం వల్లనే ఏర్పడిందని రాహుల్ దుయ్యబట్టారు.

# సిబిఐ తర్వాత ఇప్పుడు ఇడి వస్తుంది!

## తల్లిదండ్రులపై సిబిఐ ఛార్జిషీట్ పట్ల తేజస్వి విమర్శలు

**పాట్నా, అక్టోబరు 8:** ఇప్పటివరకూ సిబిఐ కేసులు నమోదుచేసి దర్యాప్తుచేసిందని, ఇకపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రావచ్చని బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌పేర్కొన్నారు. తన తల్లితండ్రులు రబ్రీదేవి, లాలూప్రసాద్‌యాదవ్‌లపై సిబిఐ తాజా ఛార్జిషీటు దాఖలుచేసిందని రాష్ట్రంలో బిజెపి అధికారంకోల్పోవడంపై ఆర్జేడీయే కారణమన్న కుట్రతో బిజెపి చేస్తున్న దురాగతాలే తన తల్లితండ్రులపై కేసులని ఆర్జెడినేత దుయ్యబట్టారు. తన తల్లి తండ్రులపై ఇప్పటికే అనేక కేంద్ర దర్యాప్తుసంస్థలు విచారణచేపట్టాయని, తన నివాసంలోనే ఈ ఏజెన్సీలు ఆఫీసులు ప్రారంభించాయని పేర్కొన్న తేజస్వి ఇక త్వరలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కూడా రావచ్చని ఎద్దేవాచేసారు. రాష్ట్రంలో బిజెపి అధికారం కోల్పోవడానికి తమతో ఉన్న సమస్యలేకారణమని అలాగే మహాఘటబంధన్‌కు వ్యతిరేకంగా తామేమీ చేయలేమని బిజెపికి కూడా తెలుసని అన్నారు. అందువల్లనే ఇపుడు దర్యాప్తుసంస్థలను ఉపయోగించి మళ్లీ విజృంభిస్తోందని తేజస్వి అన్నారు. సిబిఐ మాజీ సిఎంలు లాలూప్రసాద్, రబ్రీదేవి, మరో 14 మందిపై ఉపాధికి భూమి అన్న కుంభకోణంపై ఛార్జిషీటును దాఖలుచేసింది. లాలూ రైల్వేమంత్రిగాపనిచేసిన సమయంలో భారీ కుంభకోణాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలునమోదుచేసింది. సిబిఐ చర్యలు ఇప్పటివరకూ కొనసాగాయని ఇకముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వస్తుందని ఆయనజోస్యంచెప్పారర. ఆర్జెడి ఎమ్మెల్యేపై అనర్హతవేటు, బిజెపి ఎమ్మెల్యే మృతితో ఖాళీ అయిన రెండుస్థానాల్లోను తామే గెలుస్తామని ఆయన ప్రకటించారు. వచ్చేవారంలోనే ఆర్జేడీ జాతీయ కార్యవర్గసమావేశాలు జరుగుతున్నాయని తాను కూడా హాజరవుతానన్నారు. ఈ సమా వేశాల్లోనే ఆర్జెడి అధినేతగా లాలూప్రసాద్ యాదవ్‌ను



ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని ఆయన తెలిపారు. పార్టీపై అసమ్మతి వ్యాఖ్యలుచేసిన జగన్నాథ్‌సింగ్ ఈ సమావేశానికి హాజరవుతారా అన్న ప్రశ్నలకు అది ఆయన నిర్ణయమని వస్తారా లేదా అన్నది ఆయనే నిర్ధారించుకుంటారన్నారు.

# మంటల్లో బస్సు దగ్ధం, పలువురు దుర్మరణం

**ముంబై, అక్టోబరు 8:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని పోలీసులు సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడం వల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ ఘటన పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సుమారు 32 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి నాసిక్ నుంచి ఔరంగాబాద్‌కు బయలు దేరిన బస్సు, శనివారం తెల్లవారు జామున 5.15 గంటలకు ప్రమాదానికి గురైంది. వేగంగా వెళ్తున్న బస్సు ముందువెళ్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే బస్సులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా ఎగసిపడిన మంటల నుంచి తప్పించుకునేందుకు ప్రయాణికులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. 12 మంది మంటలకు ఆహుతి కాగా, మిగిలిన వారు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం తన ఇంటి సమీపం లోనే జరిగిందని, ఈ ఘటనతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపాడు. ఆ వెంటనే బస్సులో మంటలు అంటుకుని అందు లోని ప్రయాణికులు మరణించారని పేర్కొన్నారు. ప్రమాదాన్ని తాము ప్రత్యక్షంగా చూసినప్పటికీ ఏమీ చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ తర్వాత సమాచారం అందుకుని పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నట్లు చెప్పాడు. ఈ ప్రమాదంపై మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు అయ్యే చికిత్స ఖర్చులు భరిస్తా మని మంత్రి దాడా భుసే పేర్కొన్నారు. అలాగే ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించారు. మృతుల కుటుంబాలకు పిఎం ఎన్‌ఆర్‌ఎఫ్ కింద రూ.2 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వడోదరలో ఆప్ బ్యానర్లు చించి వేసిన బిజెపి

## ఎన్నికల ర్యాలీ తరుణంలో గుజరాత్‌లో ఉద్రిక్తతలు

**వదోదర, అక్టోబరు 8:** ఎన్నికలకు సిద్ధం అవుతున్న గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ఏర్పాటుచేసిన బ్యానర్లను బిజెపి మద్దతుదారులు చించివేసిన సంఘటన ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఆప్ మంత్రి ఢిల్లీలో హిందూ వ్యతిరేక సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలతో బిజెపి మద్దతుదారులు గుజరాత్‌లో తీవ్రనిరసనలు తెలిపారు. వదోదరలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్‌తోపాటు ఆప్ అధినేత కేజ్రీవాల్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వేలాడదీసిన బ్యానర్లను బిజెపి మద్దతుదారులు చించివేసారు. బిజెపి హిందూ దేవుళ్లను కూడా అవమానిస్తోందని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ హిందూ మతంలోని కొన్ని ఉదాహరణలతో చెప్పడంతో బిజెపి మద్దతుదారులు ఆగ్రహించారు. తిరంగా ర్యాలీకి మూడుగంటలముందే కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలకు అగ్రమం వ్యక్తంచేసిన బిజెపి మద్దతుదారులు బ్యానర్లను చించివేసి దగ్ధంచేసారు. కేజ్రీవాల్ తన వ్యాఖ్యల్లో మన శతృవులందరూ కంసుడు వంటి రాక్షసులేనని, రాక్షసత్వంతో ఉన్న తన కంసమామను కృష్ణుడు సంహరించేందుకు సహకరించాడని, అలాగే తానుసైతంకృష్ణజన్మాష్టమిరోజున పుట్టానని వ్యాఖ్యలుచేసారు. ప్రధానిమోడీ స్వీయరాష్ట్రంలో ఆప్ విస్తృత ప్రచారంచేస్తోంది. డిసెంబరులో ఇక్కడ ఎన్నికలు జరగాల్సి ఉంది.

సీనియర్ ఆప్‌నేత దుర్గేష్ పాథక్ మాట్లాడుతూ ఈ గుండాల చర్య రాష్ట్రంలో బిజెపి ఓటమిపట్ల భయంతో ఉందనే తెలుస్తున్నదన్నారు. ఢిల్లీమంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ సామూహిక బౌద్ధమత స్వీకరణ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపట్ల బిజెపి మద్దతుదారులు తీవ్ర ఆగ్రహంతోఉన్నారు. వేలాదిగా హాజరయిన ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ 22 ప్రవచనాలను చదివించారు. బ్రాహ్మణసాంప్రదయాలు, హిందూ దేవుళ్లను కూడా వీటిలో తక్కువచేసి ఉన్నవాటిని చదివించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే కేజ్రీవాల్ తన మంత్రి చేష్టలపై తీవ్ర అసంతృప్తి చెందారని, ఎవరి ఆధ్యాత్మిక భావనలను దెబ్బతీసినా అందుకు క్షంతవ్యుడినని మంత్రి చెప్పినా కేజ్రీవాల్ మాత్రం అసహనంతో ఉన్నారని తేలింది. ఢిల్లీమంత్రి వేలాదిమంది హిందువులను మతమార్పిడికి ప్రోత్సహించారని ఆరోపించారు. సుమారు ఏడువేలమందికిపైగా దళితులు బౌద్ధమతం స్వీకరించారు. అంబేద్కర్ మునిమనుమడు రాజరత్న అంబేద్కర్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

ఈకార్యక్రమంపై బిజెపి పోలీస్ ఫిర్యాదులు చేసింది. ఆప్ మంత్రి హిందువులపై విషం చిమ్ముతున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపణలు చేసింది.

# 62.62 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

## 65.59 లక్షలకు చేరిన వైరస్ మృతులు

## ప్రపంచదేశాలను కలవరపెడుతున్న కరోనా

**జెనీవా, అక్టోబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. తగ్గినట్లే తగ్గినట్లు కనిపించినా క్రమేపీ పెరుగుదల చిన్నదేశాలను కలవరపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 62.62 కోట్లమందికికరోనాసోకి 65.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,821 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 22.93 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.25 లక్షలమంది చనిపోయారు. మరో 9990 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 79047 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.75 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.08 లక్షలమందికి కరోనా సోకి వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. మరో 10,565 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదుకాగామరో 3.74 లక్షలమందితో మృత్యువు చెలగాటమాడుతోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,672 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగానమోదుకాగా మరో 40.06 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.ఇక 19ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లమం దికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,154 మంది చనిపోయారు.రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,27,399మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# బాల్య వివాహాలు జార్ఖండ్‌లోనే ఎక్కువ

**రాంచి, అక్టోబరు 8:** దేశంలో బాల్యవివాహాలు జార్కండ్‌రాష్ట్రంలోనే ఎక్కువ ఉన్నట్లు సర్వేలో తేలింది. అత్యధికశాతం తక్కువ వయసున్న బాలికల పెళ్లిళ్లు ఆరాష్ట్రంలోనే ఎక్కువ జరుగుతున్నట్లు కేంద్ర హోంమంత్రిత్వశాఖ తాజా భౌగోళిక సర్వేలో తేలింది. రాష్ట్రంలో మేజర్లు కాకముందే పెళ్లిచేసుకునే అమ్మాయిల శాతం 5.8గా ఉందని జనాభా విభాగం కమిషనర్, హోంవ్యవహారాల శాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. 18 ఏళ్లునిండకముందే దేశంలో 1.9 శాతం ఉంటే కేరళలో అసలు లేనేలేదు. జార్ఖండ్‌లో 5.8శాతం వరకూ ఉందని తేలింది. పట్టణప్రాంతాల్లో మూడుశాతం ఉంటే గ్రామీణప్రాంతాల్లో 7.3శాతంవరకూ జార్ఖండ్‌లో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తేలింది. 2020లో నిర్వహించిన ఈ సర్వే వివరాలు గత నెలాఖరులోనే విడుదలచేసారు. రెండురాష్ట్రాల్లో సగానికిపైగా మహిళలు 21 ఏళ్లు నిండకుండానే పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. అందులో మొదటిది జార్కండ్.రెండోది పశ్చిమబెంగాల్. బెంగాల్‌లో 54.9శాతం బాలికలకు 21 ఏళ్లునిండకముందే వివాహాలు జరుగుతుంటే జాతీయ సగటు 29.5 శాతంగా ఉన్న జర్ఖాండ్‌లో ఈసంఖ్య 54.6శాతంగా ఉందని వెల్లడి అయింది. ఇక జాతీయ నేర రికార్డుల బ్యూరో ప్రకారం జార్కండ్‌లో చేతబడి, క్షుద్రపూజల పేరుతో హత్యలు ఎక్కువగానే జరిగాయి. మంత్ర విద్యలపేరుతో 2015లో 32 మంది, 2016లో 278 మంది, 2017లో 19, 2018లో 18, తర్వాత రెండేళ్లలో 15మందిచొప్పున హత్యకు గురయ్యారు. జార్కండ్‌లో ఇటీవల అమ్మాయిల హత్యలు ఎక్కువ జరుగుతున్నాయి. తన ప్రేమను తిరస్కరించిందని ఒక బాలికను తగులబెట్టాడు. మరో యువతి చెట్టుకు ఉరివేసుకుని అనుమానాస్పదంగా మరణించింది. ఈ తరహా కేసులు జార్ఖండ్‌లోనే ఎక్కువ జరుగుతున్నట్లు కేంద్ర సర్వేలో తేలింది.

# శివయ్య దర్శనానికి కడలి తరంగాల్లా కదలి వచ్చిన భక్తులు

## సౌకర్యాల లేమితో ఇబ్బందులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో వెలసిన శివదర్శనం శ్రేష్టమని చెబుతారు. ఇక్కడి ఆలయంలో దర్శనం చేసుకుంటే శాంతి సౌఖ్యాలు కల్గుతాయనే నమ్మకం ఉంది.అయితే దక్షిణ భారత దేశంలోని శైవ క్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. అయితే భక్తిభావంతో పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు బస సదుపాయం లేకుండా తిప్పలు పడుతున్నారు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు తండోపతండాలుగా కదలి వచ్చిన జనం శనివారం శ్రీకాళహస్తికి కడలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో



ఆలయంలో శివయ్యదర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శివనామస్మరణతో పునీతమైంది. ఉదయం నుంచి ఇసుకేస్తేరాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలు, మరో వైపు అభిషేకాలు శనివారం కావటంతో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. ఉదయం 12 గంటల వరకు భక్తులు రంగుల గోపురం దాటి క్యూలో కనబడ్డారు.ఈ నేపథ్యంలో తిరుమలేశుని దర్శనం తరువాత శ్రీకాళహస్తికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే ఇక్కడ బస సదుపాయాల్లేకుండా తల్లడిల్లిపోయారు. దేవస్థానం కొత్తగా సత్రాలు నిర్మిస్తున్నప్పటికి సరైన సమాచారం లేక, ప్రారంభించినా ప్యాచ్ పనులు పూర్తి కాకపోవటంతో గదులు ఇవ్వటం లేదు. దాంతో వచ్చిన భక్తులు ప్రైవేటు లాడ్జిల్లో బస కోసం జేబులకు చిల్లులు వేసుకకుంటున్నారు. ఇక్కడ దళారులు,లాడ్జిల యజమానులదే హావా సాగుతుంది. శుక్రవారం రాత్రి 9గంటలకే పట్టణంలోని లాడ్జిలన్ని ఫుల్ అయ్యాయి. తరువాత తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.పసిబిడ్డలు, వయోవృద్ధులతో వచ్చిన కుటుంబాలు కనీసం కునుకు తీయలేక తల్లడిల్లిపోయారు.కొందరు అయితే ఓ వైపు వర్షం కురుస్తుంటే కనీసం కూర్చొటానికి కూడా స్థలం లేక ఇబ్బందులు పడ్డారు.భక్తులు శివయ్య దర్శనానికి వేకువ జామున 4గంటలకు వెళ్ళె వరకు టీ దుకాణం వద్ద తలదాచుకున్నారు.

సమాచార లోపం: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కొత్తగా లోబావిలో కైలాలసదన్ 125గదులతో ప్రారంభించారు. అలాగే దేవస్థానం అతిధి గృహాలు నెహ్రూవీధి, జయరారామావువీధి, టూరిస్టు బస్టాండు లోబావిలో టిటిడి అతిధి గృహాలున్నాయి. అయితే వచ్చిన భక్తులకు సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫల మౌతుంది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులు మొదట ఆటోల డ్రైవర్ల మాట నమ్ముతున్నారు. దాంతో వారు ఇదే అదను అనుకొని వారి కాంటాక్టులో ఉన్న లాడ్జిలకు తరలిస్తూ నిలువుదోపిడి చేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి రేట్లు ఖరారు చేసి దోచుకుంటున్నారు. అయితే భక్తి భావంతోవచ్చిన వారు ఇక్కడి లాడ్జిల దోపిడికి సంబంధించి దేవస్థానం అదికారులకు తెలియనిది కాదు. కానీ ఎందుకో స్పందించరు. ఇక్కడకు వచ్చిన భక్తుల నుంచి రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా ఆదాయాల్ని పరిగణలోకి తీసుకోవటం తప్ప వచ్చిన భక్తులు పడుతున్న అగచాట్లు ముఖ్యంగా 'బస' సదుపాయాల కల్పనలో విఫలమౌతున్నారు.

సమాచార కార్యాలయాలు అయితే ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్, కృష్ణారెడ్డి మండపం బిక్షాల గాలిగోపురం వద్ద సమాచార కేంద్రాలు ఏర్పాటు ఉన్నాయి కానీ అవి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి.వాటి వల్ల ప్రయోజనం లేదు. భక్తుల సమాచారం కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీసం సమాచారం ఇచ్చే వారు కూడా కరువయ్యారు.

దాంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక ఆలయంలో వెళ్ళిన తరువాత పూజలు చేయించుకోవటానికి నిరీక్షించుటకు సరైన సదుపాయాల్లేదు. పూజలు జరిపించుకొని దర్శనానికి వెళ్ళటానికి సరైన పందిళ్ళ సదుపాయాల్లేకపోవటంతో తడుస్తూ వెళ్ళాల్సి వస్తుంది.



# విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలి

### - ఎస్ఆర్ఎం స్నాతకోత్సవంలో డిఎస్టీ సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్

### - 1147మంది విద్యార్థులకు డిగ్రీలు, 22మందికి గోల్డు మెడల్స్ ప్రదానం

**మంగళగిరి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ పట్టభద్రులైన విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ సూచించారు.దేశ సమగ్రత,ఔన్నత్యాన్ని ఇనుమడింపచేసే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రపంచదేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలపాలని పేర్కొన్నారు.శనివారం సాయంత్రం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ చంద్రశేఖర్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను,పతకాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ,ప్రపంచ దేశాలన్నింటిలోనూ కోవిడ్‌కు ముందు,తర్వాత జీవన విధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని,ఈ పరిణామం వల్ల భారత్‌లో పరిశోధన రంగం ఎంతో మెరుగైందన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు,విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు.అన్ని దేశాల కంటే ముందుగా కోవిడ్ వ్యాక్సిన్ తయారు చేసి వంద దేశాలకు పైగా ఎగుమతి చేసిన ఘనత భారత్ కు దక్కిందన్నారు.దేశ గౌరవాన్ని,ప్రతిష్టను పెంచే విధంగా విద్యార్థులు మనుగడ సాధించాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీఆర్ పారివేందర్ మాట్లాడుతూ,పట్టభద్రులైన విద్యార్థులు సైతం ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొంటూ ఉన్నతంగా ఎదగాలన్నారు.పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీని ఏర్పాటు చేసిన విధానాన్ని వివరిస్తూ,ఇక్కడ ప్రొఫెసర్లు,లేబోరేటరీలు,వాతావరణం అంతా బాగున్నప్పటికీ,రోడ్డు సరిగా లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు.ప్రభుత్వంతో సంప్రదించి కనెక్టివిటీ రోడ్లను బాగు చేయించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.కొత్త లక్ష్యాలు ,విజన్‌తో విద్యార్థులు ఉన్నత వ్యక్తులుగా మారి చదువుకున్న యూనివర్సిటికీ,కన్న తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు.వర్సిటీ విసి ప్రొఫెసర్ మనోజ్ ఆరోధా మాట్లాడుతూ రెండో స్నాతకోత్సంలో 1147మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తున్నామన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎస్ఆర్ఎం విద్యార్థులకు ఉద్యోగాల కల్పనకు ఎదురు చూస్తున్నాయన్నారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిన ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ అనివార్య కారణాల వల్ల రాలేకపోతున్నట్లు సమాచారం అందజేశారు.ఆయన పంపిన సందేశాన్ని యూనివర్సిటీ సలహాదారు ఆచార్య వజ్జా సాంబశివరావు విద్యార్థులకు వినిపించారు.మైలు రాళ్ళవంటి స్నాతకోత్సవాలు విద్యార్థుల లక్ష్యాలను నిర్ధేశిస్తూ ఉంటాయని పేర్కొన్నారు.ఆనంతరం యూనివర్సిటీ ప్రొఫెసర్ విసి డి.నారాయణరావు డిఎస్టీ సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్ ఉన్నతంగా ఎదిగిన వైనాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ డాక్టర్ చంద్రశేఖర్‌కు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసి సత్కరించారు. 8మంది విద్యార్థులకు బంగార పతకాలు ... ఈ సందర్భంగా ఎంబిఏ,బిటెక్,బిబిఏ కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన 20మంది పట్టభద్రులకు యూనివర్సిటీ పతకాలను బంగారు,వెండి పతకాలను ప్రధానం చేసింది.వీరిలో విద్యార్థులు ఇందువల్లి,గుంటూరు హేమంత్ సాయకుమార్,గుర్రాల గీతాంజలి, పరుచూరి ప్రణతి,వెల్లంపల్లి మాధవ్,పెద్దరెడ్డి నాగ కార్తీక్,సాయికృష్ణారెడ్డి,రవితేజ రెడ్డి,పులిమి మహితా రెడ్డి,నారదాసు వెంకటసురేష్,వంగా స్నిగ్ధ, జయ లక్ష్మీయ భావన ఉన్నారు.



## శివయ్య సేవలో క్రికెట్ అల్‌రౌండర్ కేదార్ జాదవ్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం పెరటాసి నెల అతిధులతో కిట కిట లాడుతుంది.ఈ నేపథ్యంలో నేడు యువతనే కాకుండా సమాజాన్ని ఉర్రూతులూగిస్తున్న క్రికెట్ క్రీడాకారుడు భారత్ క్రికెట్ జట్టు అల్రౌండర్ కేదార్‌జాదవ్ కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సూచనలతో ఆలయ నిర్వాహాకులు స్వాగతం ఏర్పాటు చేసారు. కాగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి స్వాగతం పలికారు. కాగా కేదార్‌జూదవ్ కుటుంబసభ్యులు ఇక్కడి ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు జరిపించుకోవాలని కోరారు.ఈ మేరకు వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వారికి ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద రాహుకేతుదోష నివారణ పూజలను వేదపండితులు నిర్వహించారు. తరువాత వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.స్వయంభువు నిజరూపదర్శనాన్ని ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేద పండితులు ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల తతీర్థప్రసాదాలను అందించారు.తరువాత వారికి శ్రీకాళహస్తిలో ప్రసిద్ధి గాంచిన కలంకారి కళాఖండం కండువాలను కప్పి సత్కరించారు.చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా జూదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనం ఎంతో ప్రశాంత కల్గించిందని తన స్పందనను వివరించారు. ఇక్కడి ఆలయంలో ఉన్నంత సేపు ఎంతో మనస్సు నిర్మలంగా ఉందని తెలిపారు. ఇక్కడ ఏర్పాట్లు పూజా విధానాలు ఎంతో చక్కగా ఉందన్నారు.అతిధి గౌరవం కూడా ఎంతో హుందాగా ఉందన్నారు.ఈ సందర్భంగా బోర్డు సభ్యులు సుమతి, మున్నారాయల్, పవన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధమే స్నేహితుడి ఉసురు తీసింది!

## హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు:** అక్రమ సంబంధమే ఒక వ్యక్తి ఉసురు తీసింది. తమ వివాహేతర సంబంధానికి సదరు మహిళ భర్త అడ్డుగా వున్నాడనే ఉద్దేశ్యంతో విచక్షణ మరిచి ఒక పథకం ప్రకారం అతనిని అంత మొందించి ఎవరికీ అనుమానం రాకుండా బాపట్ల జిల్లా అప్పికట్ల గ్రామంలో గల యారా కాలువలో మృతదేహాన్ని పడేశారు. అయితే భర్త ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన భార్య విజేత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఏలూరు వన్‌టౌన్ పోలీసులు ఎంతో చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి శనివారం సాయంత్రం ఏలూరులోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ వివరాలు వెల్లడించారు. ఏలూరులోని చాటపర్రు రోడ్డులో గల వీవర్స్ కాలనీకి చెందిన మోర్తా తిమోతి జోసెఫ్ తంబికి తెనాలి పట్టణం 21వ వార్డులోని మారిస్‌పేట ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ భాషాతో గత ఏడాదికాలంగా పరిచయం వుంది. ఆ పరిచయం కాస్త స్నేహంగా మారడంతో తంబికి అవసరమైనప్పుడు భాషా డబ్బు సహాయం చేసేవాడు. ఆ చనువుతోనే భాషా తరచూ తంబి ఇంటికి వచ్చి పోతుండేవాడు. అలా రాకపోకలు జరుగుతున్న సమయంలో తంబి భార్య విజేతకు భాషాకు మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోనే విజేతతో భాషా పిల్లల్ని కనాలని ఆశించి అనుకున్నదే తడవుగా విజేతకు ఇష్టం లేకపోయినా ఐవిఆర్ పరీక్షలు జరిపించి ఆ విషయాన్ని తంబికి తెలిపాడు. అయితే దీనికి తంబి నిరాకరించడంతో పాటు రూ.5 లక్షలు సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేయడమే కాకుండా విజేతను భాషాతో కలవనివ్వకుండా కట్టుదిట్టం చేశాడు. దీంతో ఎలాగైనా తంబిని అడ్డు తొలగించుకుని విజేతను దక్కించుకోవాలని భాషా పన్నాగం పన్నాడు. ఇందుకు తెనాలి మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన తన మేనల్లుడు షేక్ రబ్బాని, తెనాలి పట్టణం 21వ వార్డు మారిస్ పేటకు చెందదిన కల్లూరి భార్గవ్ రెడ్డిలతో కలిసి తంబిని హత్య చేసేందుకు పథకం రచించాడు. అనుకున్న ప్రకారం ఈ ఏడాది అక్టోబరు 1వ తేదీన తంబికి భాషా ఫోన్ చేసి పందెం కోళ్ళు కొనుగోలు చేయడానికి ఏలూరు వస్తున్నట్లు చెప్పాడు. అనుకున్న ప్రకారం ఈ నెల 2వ తేదీన భాషా, రబ్బాని, భార్గవ రెడ్డిలు కలలిసి ఏపి39ఎన్‌జె 4175 నెంబరు గల తెలుపు రంగు కారులో బయలుదేరి తమ వెంట ముందుగానే తయారు చేయించి పెట్టుకున్న కోడి కత్తులు తీసుని ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌కు వచ్చారు. అనంతరం తంబికి ఫోన్ చేసి కోళ్ళు కొనుగోళ్ళకు వెళ్ళాలని చెప్పడంతో తంబి పాతబస్టాండ్‌కి చేరుకుని భాషా కారులో బయలుదేరి రామశింగవరం వెళ్ళి అక్కడ రూ.60 వేలు పెట్టి రెండు పందెం కోళ్ళు కొనుగోలు చేశారు. అక్కడ నుండి కామవరపుకోట మండలం వెంకటాపురం గ్రామం వెళ్ళి చీకటిపడే వరకు అక్కడే వుండి అనంతరం బయలుదేరి వీరిశెట్టిగూడెం సమీపంలోకి చేరే సరికి భాషా తన వద్ద వున్న కోడి కత్తితో తంబి గుండెల్లో బలంగా పొడిచాడు. తర్వాత షేక్ రబ్బాని, భార్గవ్ రెడ్డిలు సైతం తంబి పీక కోయడంతో పాటు పొట్ట భాగం, గుండెల్లో విచక్షణా రహితంగా పొడిచి హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా వుండేందుకు తంబి మృతదేహాన్ని అదే కారులో తీసుకుని వెళ్ళి బాపట్ల జిల్లా అప్పికట్ల గ్రామం సమీపంలో వున్న యారా కాలువలో బ్రిడ్జిపై నుండి పడవేసి పరారయ్యారు. అనంతరం



ఏలూరు వన్‌టౌన్ పిఎస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ

నిందితులు మోర్తా విజేతకు జరిగిన విషయం వివరించి నచ్చజెప్పి తనతో తీసుకువెళ్ళేందుకు ఈ నెల 7వ తేదీన వీవర్స్ కాలనీలోని మృతుడి ఇంటికి వస్తున్నారనే సమాచారంతో ఎస్పీ శర్మ ఆదేశాల మేరకు ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ జివి.పైడేశ్వరరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సిఐ బోనం ఆది ప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది చాటపర్రు గంగానమ్మ దేవాలయం సవమీపంలో భాషా, రబ్బాని, భార్గవ్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కి తరలించి అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితులు ఇచ్చిన వాంగ్మూలం మేరకు యారా కాలువలో గజ ఈతగాళ్ళతో తంబి మృతదేహాన్ని వెలికి తీయించారు. నిందితుల నుండి కారు, మూడు జతల దుస్తులు, కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు లేని మిస్సింగ్ కేసుని ఎంతో చాకచక్యంగా దర్యాప్తు చేసి చేధించిన డిఎస్పీ పైడేశ్వరరావు, సిఐ ఆదిప్రసాద్, ఎస్ఐ రామకృష్ణ, సిబ్బందిని ఎస్పీ శర్మ అభినందించారు.

## తెలుగుదేశం దుశ్శాసనుల పార్టీ

### - మంత్రి రోజా

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్త** ప్రతినిధి: ఏపీలో ప్రధాన ప్రతిపక్షం పార్టీ అరాచకాలు శృతి మించుతున్నాయని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు.ఆ పార్టీని తెలుగు దుశ్శానుల పార్టీగా అభివర్ణించారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నేతలే అత్యాచారాలకు, అరాచకాలకు పాల్పడుతునారని ఆరోపించారు.రాష్ట్రంలో యువతులు,మహిళలపై టీడీపీ నేతలు పాల్పడుతున్న దారుణ చర్యలను ఆ పార్టీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.టీడీపీ నేత వేధింపులు వల్లే ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆడవాళ్ళను వేధించిన వారికే టీడీపీలో పదవులు ఇస్తున్నారన్నారు.టీడీపీ హయంలోనే రిషితేశ్వరిపై ఘోరం జరిగిందన్నారు.వనజాక్షి లాంటి మహిళా అధికారిని ఇసుకలో వేసి కొట్టడం జరిగిందని రోజా వ్యాఖ్యానించారు.ఇప్పుడు కుడా టీడీపీ వల్లే మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు.



## చిన్నారి మృతికి కారణమైన టిడిపి నేతను కఠినంగా శిక్షించాలి

### - అనకాపల్లిలో నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

**అనకాపల్లి, ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లాలోని టీడీపీ నేత లైంగిక వేధింపులకు చిన్నారి బలి అవ్వడానికి నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అనకాపల్లిలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాపరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కె కోటపాడు మండల జెడ్పీటీసీ సభ్యులు ఈర్లె అనురాధ మాట్లాడుతూ టీడీపీ నేతల దాష్టికాలు అధికమయ్యాయన్నారు. దసరా రోజున ఓ చిన్నారిపై లైంగిక వేధింపులు చేపట్టిన టీడీపీ నేతపై ఆ పార్టీ అధ్యక్షులు తీవ్ర చర్యలు చేపట్టాలన్నారు. ఆ చిన్నారి మృతికి కారణమైన టీడీపీ నేతను కఠినంగా శిక్షించడంతో పాటు... ఆ చిన్నారి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం తోడుగా వుంటోందని, అన్నివిధాలుగా ఆదుకుంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, విశాఖ జిల్లాపరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ భీశెట్టి సత్యవతి తదితరులు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అన్ని స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల మహిళా ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాల అధ్యక్షులు మహిళా సర్పంచులు ఎంపీటీసీలు మహిళా విభాగం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# దసపల్లా భూముల వ్యవహారాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దు

### - భూ టైటిల్‌పై సుప్రీంకోర్టు క్లారిటీ ఇచ్చింది

### - కోర్టు ఆదేశాలతోనే రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం

### - దసపల్లా అపార్టుమెంట్స్ రెసిడెన్షియల్ అసోసియేన్ ప్రతినిధి వెల్లడి

**విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** దసపల్లా భూ వ్యవహారంలో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, రాజకీయాలతో ఈ వ్యవహారాన్ని ముడిపెట్టొద్దని ఆ భూ యజమానులు, బిల్డర్లు, దసపల్లా అపార్డుమెంట్స్ రెసిడెన్షియల్ అసోసియేన్ ప్రతినిధి స్పష్టత ఇచ్చారు. ఆ భూముల్లో కొంత 22ఎలో ఉన్నప్పటికీ తాము న్యాయస్థానాల్ని ఆశ్రయించామని, త్వరలోనే తమకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. యూఎల్‌సికి సంబంధించి కూడా పెండింగ్‌లో ఉంటే తాము న్యాయపరంగా పోరాడుతున్నామని స్పష్టంచేశారు. సర్వే నంబర్లు,రాణి కమలాదేవీ నుంచి తీసుకున్న సంతకాలు, భూ యజమానులు, డెవలపర్ మధ్య జరిగిన ఒప్పందాలకు సంబంధించి ఓ ప్రకటన కాపీ కూడా విడుదల చేశారు. ప్రభుత్వ అతిధి గృహనకు సంబంధించి ఎప్పుడో పరిహారం చెల్లించేశారని, అక్కడున్న జీవీఎంసీ రిజర్వాయర్ ట్యాంకులు, ఇతర విషయాల్లో న్యాయపరంగా చిక్కుల్లేకుండా అందరితోనూ మాట్లాడామని, ఆ సమస్యలు కూడా త్వరలో తీరిపోతాయన్నారు. ఈ భూములతో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదని వారు స్పష్టంచేశారు. ఈ భూముల అంశంపై రాజకీయ రంగు పలుమొద్ద అని పేర్కొన్నారు. దసపల్లా భూముల వ్యవహారంలో గత కొన్నాళ్ళగా మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో శనివారం సాయంత్రం హోటల్ మేఘాలయాలో దసపల్లా ప్లాట్ల యాజమానులు దసపల్లా రాఘవేంద్రరావు, దసపల్లా కోటేశ్వరరావు, జాస్టి బాలాజీ, దసపల్లా అపార్టుమెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి కంకటాల మల్లిక్, రాణికమలాదేవి అద్వకేట్ సుబ్బరాజు సహా డెవలపర్స్ అయిన ఉమేష్, గోపినాధ్ రెడ్డి తదితరులు విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకమందే ఈ లావాదేవీలు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఆయా భూ యజమానులతో మాట్లాడి.. అపార్ట్‌మెంట్లు నిర్మించేందుకు వీలుగా ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు మాజీ ఐఆర్ఎస్ అధికారి, డెవలపర్ అయిన ఉమేష్ వివరించారు. ఈ లావాదేవీలకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక, న్యాయపరమైన అంశాలతో పాటు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న నేపథ్యంలో వాటాలు వేసుకున్నామని ఆయన వివరించారు. 22ఎలో కొన్ని భూములే వున్నాయని, అయినప్పటికీ వాటిని.. ఆ జాబితా నుంచి తొలగించడంపై అధికారుల నిర్లక్ష్యంపై కోర్టులో వ్యాజ్యాలు నడుస్తున్నాయని వివరించారు. సుప్రీంకోర్టు 2014లో తీర్పునిచ్చినా.. ఆ తీర్పును అధికారులు అమలుచేయకపోవడంతో కోర్టు ధిక్కారణ పిటిషన్ కూడా వేశామన్నారు. ఒకేసారి పెద్ద పెద్ద అపార్టుమెంట్లు నిర్మించే సమయంలో ప్లాస్టిక్ తదితర చేయాల్సి వస్తోందని, ధరలు కూడా పెరుగుతుంటాయని, వడ్డీలు కట్టాల్సి వస్తోందని, కొన్ని సందర్భాల్లో అమౌంట్ డెడ్ అవుతుందని, వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని డీజీపీఏ లో ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు ఆయన వివరించారు. ఎంపీ విజయసాయిరెడ్డి తనకు 1996 నుంచి పరిచయమని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ప్రగతి భారత్ ట్రస్ట్ ద్వారా అనేక సేవలందించామని, అప్పుడే వ్యాపారి గోపినాథ్‌రెడ్డి పరిచయమయ్యారని, ఆయన్ను డైరెక్టర్‌గా పెట్టి అస్యూర్ ఎల్‌ఎల్‌పీ ప్రారంభించామని వివరించారు. తనకు హైదరాబాద్‌లో అనేక వ్యాపారాలున్నాయని, తన వ్యవహారాలకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని ఉమేష్ వివరించారు. డెవలపర్ అయిన గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ, తాను విశాఖలో వ్యాపారం నిమిత్తం వచ్చిన నాటి నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేద్దామనే భావిస్తూ వచ్చానని, ప్రగతి భారత్ ట్రస్టు ద్వారా పరిచయం అయిన ఉమేష్ ద్వారా ఎల్‌ఎల్‌పీ పెట్టామని తెలిపారు. వ్యాపారం, ప్రకటనలు, ఆర్థిక లావాదేవీల విషయంలో తాను అన్నీ చూసుకుంటాననే ఒప్పందం మేరకే తాను పనిచేస్తున్నానన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి, కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారం విషయంలో ఈ డీల్ కుదరకముందే జరిగాయని, ఈ భూములకు, రాజకీయాలకు, ఎంపీ కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. దసపల్లా భూ వ్యవహారాలకు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ తమ వద్ద వున్నాయని, ఇందులో అనుమానాలేవీ వద్దని ఆయన స్పష్టంచేశారు. భూ యజమాని జాస్టి బాలాజీ



మాట్లాడుతూ, ప్రభుత్వంతో ఉన్న చిక్కుముడులు, భవన నిర్మాణాల విషయంలో తాము ఇబ్బందులు పడలేక, ఎవరికైనా థర్డ్‌పార్టీకి డీల్ అప్పగిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ ఎల్‌ఎల్‌పీతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. గజం స్థలమిస్తే 12 అడుగుల చొప్పున నిర్మాణంలో ఇస్తామని, అంతా మాట్లాడుకున్నాకే సంతకాలు చేశామన్నారు. చాలా మంది ఇతర ప్రాంతాలోల స్థిరపడిన కారణంగా ఒప్పందాలు, రిజిస్ట్రేషన్లు లేటయ్యాయని ఆయన వివరించారు. రాణి కమలాదేవి అద్వకేట్ సుబ్బరాజు మాట్లాడుతూ దసపల్లా భూముల విషయంలో యజమానులకు, డెవలపర్లకు మధ్య జరిగిన లావాదేవీల్లో ఎలాంటి న్యాయపరమైన చిక్కులూ తలెత్తకుండా ఉండేందుకు తాను కొన్నిసార్లు మధ్యవర్తిత్వం వహించాల్సి వచ్చిందని వివరించారు. మొత్తం 75,600 గజాలకు సంబంధించి గజానికి 12 అడుగుల చొప్పున ఇచ్చే విషయంలో అందరూ మాట్లాడి నిర్ణయం తీసుకున్నారని, ఇందులో ఇతరులకు ఎలాంటి సంబంధం లేదని, యూఎల్‌సి, 22ఎకు సంబంధించి మాత్రం అధికారుల నిర్లక్ష్యంపై మాత్రం ఎప్పటినుంచో వాదనలు జరుగుతున్నాయన్నారు. త్వరలో కోర్టు నుంచి అనుకూలమైన తీర్పు వస్తుందన్నారు. తమకు న్యాయపరంగా రావాల్సిన విధంగా రాలేదు కాబట్టే, రిఫ్యూజ్ చేసిన అంశంపై కోర్టుల్ని ఆశ్రయించామన్నారు. ఇదిలావుండగా, డెలపర్స్‌కు ప్లాట్ల యాజమానులకు సంబంధించిన వాటాల అంశం.. వాళ్ళ మధ్య అంతర్గతంగా జరిగిన ఒప్పందమని పేర్కొన్నారు.



# మూడు రాజధానులకై ఆలయంలో ప్రత్యేక పూజలు

**- మోకాళ్లపై వెంకన్న ఆలయంలో ప్రదర్శన - వికేంద్రీకరణతోనే అభివృద్ధి - వైఎస్సార్సీ నేత వీసం**

**నక్కపల్లి (అనకాపల్లి జిల్లా), అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రాంతానికై పరిపాలన పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల్లో పరిపాలన సాగాలనే ఉద్దేశ్యంతో మూడు రాజధానుల నిర్ణయానికి పిలుపునిచ్చిన నిర్ణయాన్ని ఆనాడు, ఈనాడు కూడా స్వాగతిస్తున్నామంటూ శనివారం మండలంలోని ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకాపా శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండల నలుమూలల నుంచి వచ్చిన సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఆలయ ప్రాధాన రాజగోపురం ఎదురుగా ఉన్న అఖండం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి, అధికార వికేంద్రీకరణకై నినాదాలు చేశారు. అనంతరం ఆలయ ఆస్థాన మండపం వద్ద మూడు రాజధానులకు మద్దతుగా మోకాళ్లపై ప్రదర్శన చేసి స్వామివారిని దర్శించుకున్నారు. మూడు రాజధానుల ప్రక్రియ వేగవంతం కావాలని, విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఉండాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దేవుడు ఆశీర్వదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈమేరకు రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ వలన రాష్ట్ర అభివృద్ధి వేగంగా అన్ని విభాగాల్లో జరుగుతుందని, ముఖ్యమంత్రి ఆలోచన ఒక ప్రాంతమే అభివృద్ధి కాకూడదని, అని ్నప్రాంతాలు అభివృద్ధి కావాలని ఈ అధికార వికేంద్రీకరణకు సిద్ధమయ్యారని, కానీ ఈ ప్రయత్నాన్ని తప్పుదారి పట్టించాలని ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రకు ఉత్తరాంధ్ర ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కావడం వలన అటు గిరిజన ప్రాంతంతోపాటు మిగతాప్రాంతాలన్ని అభివృద్ధి చెందుతాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశాలున్నాయని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణకు ఎవరైతే అడ్డుపడతారో, అటువంటి వారిని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రాంతం నుంచే దూరం చేయాలని, తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులను ప్రజల గుమ్మంలో చేరుకొనే సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన వ్యక్తని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదప్రజల్లో ఆదర్శవంతుడిగా నిలుస్తారని, అందులో ఎటువంటి సందేహం లేదని వీసం అన్నారు. ప్రతిపక్షాల అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వారు ప్రయత్నిస్తున్నారని, వారి ప్రయత్నాలకు 2024 ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచే కనుమరుగైపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోసల కాసులమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్‌లు నేతల జయరత్నకుమారి, తల్లా భార్గవ్, పెదపూడి శంకరరావు, కె.సురేష్‌వర్మ, ఎంపిటిసిలు కొల్నాటి బుజ్జి, గంటా తిరుపతిరావు, తోట సత్తిబాబు, ఉపసర్పంచ్ వీసం రాజు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, వైకాపా నాయకులు కొప్పిశెట్టి రమణ, దేశెట్టి గంగా నాగేశ్వరావు, కర్రి బాబ్జీ, రోకళ్ల శ్రీను, వెదుర్ల రమణ, అల్లాడ కొండబాబు, తూము అప్పారావు, వెంకటేశ్వరావు, పి.బాబ్జీ, ఒరిస్సా రమణ, కొల్నాటి తాతాజీలతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## దాల్మియా సిమెంట్ కడప యూనిట్‌కు సిఐఐ ప్రతిష్టాత్మక అవార్డులు

**విజయవాడ, అక్టోబరు 8, ప్రభాతవార్త :** భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), ఆంధ్రప్రదేశ్‌లోని కడప తయారీ విభాగం కోసం ఉద్గారాలను తగ్గించడానికి, వ్యర్థాలను నిర్వహించడానికి మరియు నీటి సానుకూలతను పెంపొందించడానికి చేసిన నిర్విరామ కృషి ఫలితంగా శక్తి నాయకత్వం మరియు శక్తి శ్రేష్టత 2021-22 ఈవెంట్‌లలో దాల్మియా కడప యూనిట్ సిఐఐ యొక్క (దక్షిణ ప్రాంతం) 2వ సంచిక సందర్భంగా జరిగిన ' ఘన వ్యర్థ పదార్థాల నిర్వాహణ' పోటీల్లో మొదటి బహుమతిని పొందింది. వరుసగా మూడు సత్కారాలను సృష్టిస్తూ డిసిబిఎస్ కడప యూనిట్‌కు 2022లో జరిగిన ఒక కార్యక్రమంలో సిఐఐ జాతీయ అవార్డ్ అత్యుత్తమ శక్తి సమర్థత విభాగంలో ' కంచె లోపల' అనే విభాగంలో న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమం ద్వారా ప్రసిద్ధమైన నీతి సమర్థత విభాగం' అవార్డు లభించిందని దాల్మియా సిమెంట్స్ విజయవాడ బ్రాంచ్ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలుపడమైనది.

## పార్టీ ఆంతరంగిక విషయాలు బయటపెట్టొద్దు

**మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్**

**జగ్గయ్యపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలో అంతర్గతంగా జరిగే చర్చలు, విషయాలు, అభిప్రాయాలను వక్రీకరించి ప్రచారం చేసి పార్టీ ప్రయోజనాలకు భంగం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తిలేదని మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ హెచ్చరించారు. శనివారం రఘురామ్ జగ్గయ్యపేటలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణను అధిగమిస్తే తగిన చర్యలు తప్పవన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏవైనా సమస్యలు ఉంటే సామాన్య కార్యకర్తను సైతం కలిసేందుకు అవకాశం ఇస్తున్నామని,



వారు తమ దృష్టికి తీసుకువచ్చే అంశాలను అంతరంగికంగా జరిగే మాటలను వక్రీకరించటం మంచి సంప్రదాయం కాదన్నారు. పార్టీ అధ్యక్షునిగా తనతో చెప్పే విషయాలను పత్రికలకు, సోషల్ మీడియాకు వక్రీకరించి ప్రకటనలు చేయటం సమంజసం కాదన్నారు. ఇటీవల తిరువూరు నియోజకవర్గానికి చెందిన కొందరు టిడిపి నాయకులు తనని కలిసి పలు అంశాలు చర్చించారని, ఈసందర్భంగా చెప్పిన మాటలను వక్రీకరించి సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను మార్చాలని కోరినట్లు ప్రచారం చేయడాన్ని ఖండించారు. తన వద్ద ప్రస్తావనకు రాని అంశాలతో ప్రకటనలు ఇవ్వటం సమంజసం కాదని, పార్టీ ప్రయోజనాల రీత్యా ఇకపై ఇలాంటి చర్యలను అంగీకరించమన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని నాయకులంతా ఇలాంటి విషయాలలో అప్రమత్తంగా ఉండాలని, పార్టీకి ఇబ్బంది కలిగించే వారిని ప్రోత్సహించవద్దని సూచించారు.

## బాలారంలో యువతి హత్యపై సిఎం జగన్ స్పందన

**విజయవాడ,అక్టోబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ నగర సమీప బిక్కవోలు మండలం బాలారం ఘటనపై ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్రంగా స్పందించారు.ఈ కేసులో హతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ ఘటనపై దిశ చట్టపరిధిలో కేసును నమోదు చేయాలన్నారు. బాలారంలో సూర్యనారాయణ అనే యువకుడు తనను ప్రేమించడం లేదనే పగతో దేవిక అనే యువతిపై దాడి చేసి,గొంతు కోసి హత్య చేసాడు.,ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలన్నారు.నిందితుడితో పాటు అతన్ని ఈ దుశ్చర్యకు ఎవ్వరు ప్రోత్సహించారనే అంశంపై విచారణ జరపాలన్నారు.ఈ ఘటనకు సంబంధించి గతంలో హతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసారా? లేదా అనే అంశంతో పాటుగా నిందితునిపై తీవ్ర చర్యలు తీసుకోవాలన్నారు. హతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.ఈ హత్య ఘటనకు సంబంధించి ఏపీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి తీవ్రంగానే స్పందించారు. కేసు విచారణను వేగవంతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

## పాపట్ల వంశీ హత్యా నేరంపై నలుగురు అరెస్ట్

సంఘటన వివరాలు వెల్లడించిన సిఐ అడపా నాగమురళి



**జగ్గయ్యపేట అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం సుబ్బా య గూడెం గ్రామానికి చెందిన పాపట్ల వంశీ (24)ని హత్యచేసిన నేరంలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేశారు. శనివారం జగ్గయ్యపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ అడపా నాగమురళి సంఘటన వివరాలు వెల్లడించారు. వివాహేతర సంబంధం కారణంగా వత్సవాయి మండలం చిన్నమోదుగపల్లి గ్రామానికి చెందిన రాయల జదీష్, రాయల నాగరాజు, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన బాణావత్ బాల, తులసి పూర్ణచంద్రరావు నలుగురు కలిసి వంశీని హత్యచేసినట్లు సిఐ నాగమురళి వివరించారు. గోపినేనిపాలెం గ్రామానికి చెందిన కోమటి వెంకటేశ్వరరావు వద్ద డోజర్, జెసిబి, ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తున్న నిందితులు జగదీష్, నాగరాజు మృతుడికి ఒక అమ్మాయితో వివాహేతర సంబంధం ఉన్నట్లు గమనించారు. జగదీష్ ఈవిషయంలో బెదిరించాడు. ఈకారణంగా తనకు ప్రాణహాని ఉన్నదని నిందితుడు జగదీష్ మిగిలిన నిందితులతో కలిసి విజయదశమి సందర్భంగా తమ యజమాని వద్ద దసరా మామూలు తీసుకుని వల్లభి గ్రామానికి వెళ్ళి లిక్కర్ ఖరీదుచేసి అందరూ కలిసి గంగ్రాయి ఎన్ఎస్‌పి కాల్వవద్దకు వచ్చి లిక్కర్ సేవించారు. ఈసందర్భంలో మృతునితో జగదీష్ గొడవపడుతూ కర్రతో తలపై కొట్టటంతో స్పృహ కోల్పోయాడు. అనంతరం తన స్నేహితులు, జువెనైల్ సహాయంతో మృతుని వంటిమీది వస్త్రాలు తొలగించి కాల్వలో పడవేశారు. మృతదేహం గౌరవరం గ్రామంలోని ఎన్ఎస్‌పి కాల్వలో తేలట ంతో గుర్తించి మృతుని నాయనమ్మ ఇచ్చిన ఫిర్యా దుపై కేసు నమోదుచేశారు. నందిగామ డిసిపి నాగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ నాగ మురళి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు మోటార్‌సైకిళ్ళు, మృతుని వస్త్రాలు, దాడికి వాడిన కర్రను స్వాధీన పర్చుకున్నారు. కోర్టులో హాజరుపర్చి నిందితులను రిమాండ్‌కు పంపామన్నారు.

## రాజాసింగ్‌ను తక్షణమే విడుదల చేయాలి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 8, ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పెట్టిన పీడీ యాక్ట్‌ను తక్షణమే తొలగించి, ఆయనను బే షరతుగా విడుదల చేయాలని వివిధ హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో యుగతులసి ఫౌండేషన్, హైం దవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాజాసింగ్ కోసం మేము సైతం అనే నినాదంతో మహానిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి యుగ తులసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కే.శివకుమార్ మాట్లాడుతూ తనకు పార్టీ కన్నా హిందూ ధర్మ రక్షణే ముఖ్య మంటూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడుతున్న రజాసింగ్ పై అక్రమకేసులు, పీడీ యాక్ట్ పెట్ట వలసిన అవసరం ఏమిటని ప్రశ్నిం చారు. టీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని, ఎంఐఎం ఇచ్చిన డైరెక్షన్ తోనే రాజాసింగ్‌ను అరెస్ట్ చేసి జైలులో పెట్టారని ఆరోపించారు. ఒక రాజా సింగ్‌ను అరెస్ట్ చేస్తే వేలాది మంది రాజాసింగ్‌లు తయారవుతారని, తక్షణమే రాజాసింగ్ పై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేసి, ఆయనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజులలోగా రాజాసింగ్‌ను విడుదల చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇకపై భవిష్యత్తులో ఒక్క హిందువుపై కూడా దాడి జరగకుండా కాపాడుకుంటామని అన్నారు. రాజాసింగ్ కోసం వేలాది మంది హిందువులు చేస్తున్న ధర్మ పోరాటానికి టీటీడీ వారే వేదిక ఏర్పాటుచేశారంటే, వెంకటేశ్వరుని ఆశీస్సులు కూడా మనకి ఉన్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. హిందూ దేవి దేవతలను అవమానించిన మునావర్ ఫరూః కార్యక్రమంకోసం రెండు వందల మంది పోలీస్‌లతో రక్షణ కల్పించి, శిల్పకళా వేదికలో ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. హిందూ మనోభావాలు దెబ్బ తీసే చర్యలకు పాల్పడవద్దు అని విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా, హిందూ దేవతలను కించ పరిచిన వారికి పెద్ద పీట వేస్తూ, వారి కోసం ఒక ప్రజా ప్రతినిధిపై పీడీ యాక్ట్ పెట్టి, జైలుకి పంపించటం అన్యాయమని ధ్వజమెత్తారు. రాజా సింగ్ కోసం హిందువులంతా జాగృతమై ధర్మ పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, హిందువులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయనే విషయం కేసీఆర్ కు తెలియచేద్దామని అన్నారు. ఈ నిరసన దీక్షలో హిందూ జన జాగృతి సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ చేతన్ గాడ్, హిందూ జేఏసీ నాయకులు లలిత్ కుమార్, రాష్ట్రీయ శివాజీ సేన నాయకులు శ్రీనివాస్‌చారి, మంత్రాలయం నుండి మాతా అనంతానంద్‌గిరి, జాంబాగ్ కార్పోరేటర్ రాకేష్ జైస్వాల్, రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, హిందూ వాహిని, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, రాష్ట్ర హిందూ పరిషద్ నాయకులు మరియు వివిధ జిల్లాలు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వేలాది మంది రజాసింగ్ అభిమానులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖపై రెవెన్యూ పెత్తనమా?

**- వ్యక్తిగత ప్రాబల్యం కోసం పాకులాడుతున్నారు - కోర్టు వ్యాజ్యాలను పక్కనపెట్టి ఉద్యోగస్తులు ఏకం కావాలి - దేవాదాయశాఖ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి**



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** దేవదాయశాఖపై రెవెన్యూ పెత్తనం ఎక్కువైందని, అందుకు కారణం దేవదాయశాఖలోని అంతర్గత కలహాలు, వ్యక్తిగత ప్రాబల్యం పెరగడమే కారణమని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేం ద్ర స్వామి అన్నారు. రాష్ట్ర దేవదాయశాఖ, దేవస్థానాల్లో రెవెన్యూ అధికారులు నియామకానికి వ్యతిరేకంగా దేవదాయశాఖ అధికారులు సింహాచలంలో శనివారం ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. దేవదాయశాఖలో ఉద్యోగుల తీరును వ్యతిరేకిస్తూ స్వామీజీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వ్యక్తిగత దూషణలు, అంతర్గత కలహాలతో శాఖ పరువును దిగజారుస్తున్నది మీరుకాదా అంటూ స్వామీజీ ప్రశ్నించారు. పదోన్నతులు లేకుండా ఒకరిపై ఒకరు రాగద్వేషాలను పెంచుకుని, న్యాయస్థానాలను ఆశ్రయించి తప్పు చేస్తున్నారన్నారు. 12 ఏళ్ళుగా పదోన్నతులు లేకుండా కాలం వెళ్ళబుచ్చడానికి కారణాలేంటని ప్రశ్నించారు. 11 మంది రీజనల్ జాయింట్ కమిషనర్‌లు, 56 మంది అసిస్టెంట్ కమిషనర్‌లు, 168 మంది గ్రేడ్ 1 ఈవోలు అవసరం కాగా 5 ఆర్జేసీలు, 5డీసీలు శాఖను నడిపిస్తున్నారని స్వామి అసహనం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి కారణమైన వారు సిగ్గుపడాలంటూ అధికారులను మందలించారు. దేవస్థానాల్లో రోజు రోజుకు పెరుగుతున్న భూ ఆక్రమణలు, భూ వివాదాల నేపధ్యంలో రెవెన్యూ అధికారులు ప్రమేయం అవ సరమే అయినప్పటికీ ఆ ముసుగులో దేవాదా యశాఖ ఉద్యోగులను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 590, 245 జీవోల పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను స్వామీజీ వ్యతిరేకించారు. దేవదాయశాఖలో రెవెన్యూ అధికారులపెత్తనాన్ని పదిహేనేళ్ళుగా శారదాపీఠం వ్యతిరేకిస్తూనే ఉందని స్వామీజీ గుర్తుచేశారు. దేవస్థానాలపై రెవెన్యూ అధికారులకు ఏమి అవగాహన ఉంటుందని స్వామీజీ ప్రశ్నించారు. అనేక దేవస్థానాల్లో రెవెన్యూ అధికారులు ఎదుర్కొన్న ఆరోపణలను ఈ సందర్భంగా స్వామీజీ గుర్తు చేశారు. రెవెన్యూ అధికారులు దేవస్థానాలను ఆదాయ మార్గాలుగా చూస్తున్నారు తప్ప భక్తి, ప్రవత్తి కొరవడ్డాయని స్వామీజీ పలు దేవస్థానాల్లో చోటు చేసుకున్న పరిణామాలను ఉదహరించారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని ఐకమత్యంతో ముందుకు వెళితే శారదాపీఠం మీ వెన్నంటే ఉంటుందని స్వామీజీ దేవాదాయశాఖ అధికారులకు భరోసా ఇచ్చారు.

ఈ నేపధ్యంలో న్యాయస్థానాల్లో ఉన్న కేసులను ఉపసంహరించుకుంటామని అప్పన్న సాక్షిగా ప్రమాణం చేయాలని స్వామీజీ సూచిం చారు. దేవాదాయశాఖలో పనిచేయడం పూర్వజమ్మ పుణ్యమని అన్నారు. లోకం బాగుండాలంటే దేవదాయశాఖ బాగుండాలని అన్నారు. అందుకు ముందుగా దేవదాయశాఖ అధికారులు, దేవ స్థానాల ఉద్యోగులే ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్వామీజీ హితబోధ చేశారు. రెవెన్యూ అధికారుల చొరబాటుపై దేవదాయశాఖ మంత్రి కూడా సుముఖంగా లేరని స్వామీజీ అన్నారు. ఆత్మశుద్ధితో పనిచేసి దేవదాయశాఖ భవిష్యత్తును కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన హితవుపలికారు.

ఇందుకోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు శారదాపీఠం సంపూర్ణ సహాయ సహకారాలందిస్తుందని స్వామీజీ హామీ ఇచ్చారు. సభలో రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ అజాద్ మాట్లాడారు.

ప్రభుత్వంలోని అనేకశాఖలో ఖాళీలు ఉన్నాయని అంతమాత్రాన పక్కశాఖ నుంచి అధికారులను నియమించలేదని గుర్తుచేశారు. దేవస్థానాలకు ఇన్‌చార్జిలుగా దేవదాయాశాఖ అధికారులనే నియమించాలని అజాద్ డిమాండ్ చేశారు.

# చర్యలు తప్పవు: సిఎం

>> తీసుకుని వస్తున్నామన్నారు.విశాఖలో డేటా సెంటరును ఏర్పాటు చేస్తున్నామన్నారు.త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.శ్రీకాకుళం జిల్లా బడగట్ల పాలెంలో మేజర్ ఫిషింగ్ హార ్బర్‌ను, అదే జిల్లాలోని మంచినీళ్ళపేటలో ఫిష్ ల్యాండ్ నిర్మాణం చేస్తారు.విశాఖ జిల్లా పూడిమాడకలోను,పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోను, కృష్ణాజిల్లా మచిలీ పట్టణంలోను, గుంటూరు జిల్లా నిజాం పట్టణంలోను,ప్రకాశం జిల్లా కొత్త పట్టణంలోను, నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో మేజర్ ఫిషింగ్ హార ్బరులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేసో ్తందన్నారు.ఇదే సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా పశుస ంవర్థక శాఖలో ఖాళీలుగా ఉన ్న 6099 వెటర్నరీ డాక్టర్ల(విహెచ్ఎ) పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ తక్షణం పూర్తి కావాలన్నారు.ప్రభుత్వ పశువైద్యులు విధిగా నిర్ణయించిన తమకు నిర్ణయించిన షెడ్యూల్డ్‌ను అనుసరించి రైతు భరోసా కేంద్రాల్లో సేవలను అందించాలని ఆదేశించారు. నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలను ఆధునీకరించాలని,అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు.పశువులకు సైతం అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చిన క్రమంలో అందుకు అనుగుణంగా విస్తృత ప్రయోజనం కల్పించాలని కోరారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున ్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.అందులో భాగంగానే ఆక్వా రంగాన్ని ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు.రాష్ట్ర సమాచార శాఖ.సీఎంవో ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మన ప్రభుత్వం అంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు. అదే సందర్భంలో ఆక్వా రంగానికి అండగా నిలవాలన్నారు.రైతుల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు,రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. గ్రామాల్లో ఏదీ కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకుని రావాలన్నారు.ఆక్వా రంగంలో ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ పెరగడానికి వీలుగా నాణ్యమైన విత్తనం అందే విధంగాను చర్యలు ఉండాలన్నారు.ఆక్వా రంగానికి ప్రభుత్వం వ్యవసాయరంగంతో పాటుగా పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.

## చిత్తూరులో భూ అక్రమ రిజిస్ట్రేషన్ల దందా కేసు

**- సబ్ రిజిస్ట్రార్‌తో పాటు తహసీల్దారు, ముగ్గురు విఆర్‌ఓలు అరెస్టు**


**చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిసరాల్లో జరిగిన భూ అక్రమ రిజిస్ట్రేషన్ల దందా కేసు ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, రెవెన్యూ కార్యాలయ అధికారుల మెడకు చుట్టుకొంటోంది. ఈ కేసులో శనివారం పోలీసులు చిత్తూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌గుప్తాతో పాటు ఇది వరకు చిత్తూరు తహసిల్దారుగా విధులు నిర్వర్తించి ప్రస్తుతం పుత్తూరు తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం, చిత్తూరులో ఇది వరకు విఆర్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎం.శివనారాయణ, కె.బాబు, ధనంజయలను అరెస్టు చేశారు. చిత్తూరు కట్టమంచిలోని తన భూమిని కొంతమంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఆక్రమించుకొంటున్నారని కట్టమంచికి చెందిన ఓ బాధితుడు ఇటీవల చిత్తూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ నరసింహారాజు విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో చిత్తూరు పరిసర ప్రాంతాల్లోనే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ భూ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్న ఓ ముఠాను పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొన్న వ్యక్తులు, బ్రోకర్లు కలిపి మొత్తం ఏడు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు కేసును మరింత లోతుగా విచారించారు. ఈ విచారణలో అక్రమ భూ రిజిస్ట్రేషన్ల దందా నిర్వహించే ముఠాకు సహకరించిన రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ శాఖల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణను పోలీసులు ముమ్మరం చేయడంతో త్వరలో మరికొంత మంది అధికారులు అరెస్టు అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇటీవల చిత్తూరు కట్టమంచికి చెందిన ఓ బాధితుడు తమ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ జరిగి కబ్జాకు గురైందని చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ నరసింహారాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కేసు దర్యాప్తు చేపట్టిన వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ నేతృత్వంలో ఎస్ఐ సుమన్, సిబ్బంది అనేక కోణాల్లో విచారించి అక్రమ భూ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వారిని గుర్తించారు. అక్రమ భూ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన ఏడు మంది నిందితులను గుర్తించి చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు ఇది వరకే అరెస్టు చేయడంతో పోలీసుల విచారణలో వీరు వెల్లడించిన వివరాల మేరకు ప్రస్తుతం అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకారం అందించిన అధికారులను అరెస్టు చేశారు.

## బిఎస్‌పి అధినేత కాన్షీరామ్ ఆశయాలను నాశనం చేసిన మాయవతి

మాజీ ఎంపి ప్రమోద్‌కురీల్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 8, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షిరామ్ అశయాలను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి మాయవతి నాశనం చేసిందని రాజ్యసభ మాజీ సభ్యుడు ప్రమోద్ కురీల్ ఆరోపించారు. దీంతో కాన్షిరాం మద్దతుదారులు, అభిమానులు, దళిత బహుజనులు, బ హుజన ఉద్యమ కారులు అయోమంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌జెపి, ఎఐఎంఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్‌లోని విక్టరీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాన్షిరామ్ 16వ వర్థంతి సభలో ఆయన ప్రసం గించారు. ఈ తరుణంలో బిఎస్‌పికి ప్రత్యామ్నాయంగా కాన్షిరాం అభిమా నులు, మద్దతుదారులు, దళిత ఉద్యమ కారులు ఐక్యమై సరికొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. కాన్షిరామ్ ఏ అశయాలతో అయితే బిఎస్‌పిని ఏర్పాటు చేశారో ఆ అశయాలను మాయవతి తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు.




కాన్షీరామ్ దళితులు రాజ్యాధికారంలోకి రావాలే గోప్ప అశయంతో బిఎస్‌పిని ఏర్పాటుచేసి దేశంలో గొప్ప మార్పు తీసుకువచ్చారని, దళితులకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారని ఆయన సేవలు మరువ లేనివని కొనియాడారు. ఈ సమావేశానికి తెలంగాణ బిసి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగులూరి శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షత వహించగా హైకోర్టు న్యాయవాది, ఆర్‌జెపి జాతీయ కన్వీనర్ ఎంఎ ముజీబ్, పద్మారావు, లచ్చన్న, ప్రొఫెసర్ రామనర్సయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# కొత్త ప్రాజెక్టుపై సర్వత్రా ఆసక్తి



యంగ్‌హీరో ఎన్టీఆర్ తర్వాతి ప్రాజెక్టు ఎపుడెపులా అని ఆయన అభిమానులు వెయిట్ చేస్తున్నారు.. కాగా తారక్ కెరీర్‌లో30వ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఈచిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఎన్టీఆర్ కొరటాల కాంబినేషన్‌కావటంతో సర్వత్రా ఆసక్తి ఏర్పడింది.. అయితే ఈచిత్రం టీంనుంచి చిన్న అప్‌డేట్ వస్తుందని భావిస్తున్నారు.. తాజాగా ఓ ఆసక్తికరమైన టాక్ విన్పిస్తోంది.. ఈ నెల 10న ఈచిత్రానికి సంబందించి ఒక అప్‌డేట్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.. ఈ భారీ ప్రాజెక్టుకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని తెరకెక్కించబోతున్నాయి. పూర్తి వివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# వన్ ఆఫ్‌ది బెస్ట్ మూవీ అవుతుంది: నిర్మాత ప్రసాద వి.పొట్లూరి

యంగ్ హీరో విశ్వక్ సేన్ , మిథిలా పాల్కర్ , ఆశాభట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఓరిదేవుడా.. ఈసినిమాను అనౌన్స్ చేసిన రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షించింది.. ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా, అశ్వత్ మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. స్టార్ హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో కన్పించబోతున్నారు.. ఈసినిమానుదీపావళి సందర్భంగా అక్టోబర్ 21న



విడుదల చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ ను విడుదల చేశారు. డైరెక్టర్ మాట్లాడుతూ, నన్ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తున్న పివిపిగారికి ముందుగా ధన్యవాదాలు అని అన్నారు. తెలుగు లో సినిమా చేయాలనేది నా డ్రీమ్ అని అన్నారు. ఓరి దేవుడాతో పూర్తయిందన్నారు. తెలుగు ఆడియెన్స్ అందరికీ ఈసినిమాను డేడికేట్ చేస్తున్నానని అన్నారు.. అందరికీ ట్రైలర్ నచ్చిఉంటుందని అనుకుంటున్నానని అన్నారు.. నిర్మాత ప్రసాద్ వి. పొట్లూరి మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవచ్చిన ఊపిరి, ఎవరు, క్షణం, ఘాజీ, బలుపు, మహర్షి అన్నింటినీ ఆదరించారన్నారు.. ప్రతి సినిమాకు డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో చేసుకుంటూ వచ్చామన్నారు.. అయితే ఓ యూత్‌ఫుల్ సినిమా చేయలేదే అని అనుకునేవాడినని అన్నారు. మంచి క్వాలిటీ ఉన్న సినిమా అన్నారు. అక్టోబర్ 21న విడుదల చేస్తున్నామని తెలిపారు.. కార్యక్రమంలో ఆశాభట్, మిథిలా పాల్కర్, హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఈచిత్రంలో కాన్ఫిడెంట్‌తో ఉన్నామన్నారు. ట్రైలర్ అందరికీ నచ్చి ఉంటుందని, సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే నమ్మకం ఉందన్నారు.

# నిన్నే పెళ్లాడతా...రిలీజ్ డేట్ ఫిక్స్


ఈశ్వరీ ఆర్ట్స్, అంబికా ఆర్ట్స్ పతాకాలపై స్టార్ హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్‌హీరోగా నటిస్తున్న చిత్రం నిన్నే పెళ్లాడతా... సిద్ధికా శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. వైకుంత బోను దర్శకత్వం వహిస్తున్నారు. వెలుగోడు శ్రీధర్‌బాబు, బొల్లినేనిరాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన ట్రైలర్‌కు, పాటలకు మంచి స ్పందన వచ్చింది. అన్ని



కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం ఈనెల 14న విడుదల కాబోతోంది.. ఈసందర్భగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. సాయికుమార్ మాట్లాడుతూ, దర్శకుడు ఈచిత్రా న్ని చాలా బాగా తీశారన్నారు.. ఇందులోమంచి డైలాగులు ఉన్నాయన్నారు. నిర్మాతలు మంచి కథను, మంచి టైటిల్‌ను , మంచి క్యాస్టింగ్‌ను సెలక్ట్‌చేసకుని తీసిన సినిమా అన్నారు. సాంగ్స్ అద్భుతంగా ఉంటాయన్నారు.. ఈనెల 14న వస్తున్న ఈచిత్రం బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటు న్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హీరో విశ్వక్‌సేన్, హీరో సిద్దు జొన్నలగడ్డ, చిత్ర నిర్మాతలు బొల్లినేని రాజశేఖర్ చౌదరి, వెలుగోడు శ్రీధర్‌బాబు, చిత్ర దర్శకుడు వైకుంత బోను, చిత్ర హీరో అమన్, కోప్రొడ్యూసర్ సాయి కిరణ్ కోనేరి, నటుడు గగన్ విహారి,సంగీత దర్శకుడు నవనీత్ మాట్లాడారు.

# 'శరపంజరం' నుంచి పాట విడుదల

గంగిరెద్దుల అబ్బాయి జోగిని అమ్మాయిప్రేమలో పడితే ఏం జరిగింది.. ఆ ఊరి దొర , గ్రామప్రజలు వీరిపై ఎలాంటి వ్యతిరేకత కనపరిచారు.. అనే పల్లెటూరు నేపథ్యంలో సాగే కథాంశంతోవస్తున్న జీనో బడ్జెట్ చిత్రం శరపంజరం.. దోస్తాన్‌ఫిలిమ్స్ పతాకంపై టి.గణపతిరెడ్డి, మామిడి హరికృష్ణ సహకారంతో నవీన్‌కుమార్ గట్టు, లయ జంటగా నవీన్‌కుమార్ గట్టు దర్శకత్వంలోవస్తున్న ఈచిత్రం



లోని రావయ్యానందనా రాజానందన.. రెండవ పాటను ప్రముఖ జానపద కళాకారుడు గిద్దె రాంనర్స య్యరాసి పాడిన ఈ పాటను ఇటీవల లేడీ సూపర్‌స్టార్ విజయశాంతి విడుదల చేశారు. ఈసందర్భంగా విజయశాంతిమాట్లాడారు. పల్లెదనం కళ్లకు కట్టినట్టు కనబడుతుంది అన్నారు. ఆనాడు దొరలు తమ స్వార్థం కోసం ఆడవాళ్లను ఎలా వాడుకుంటున్నారో అందరికీ తెలిసిన విషయమే.. ఈనాటి దొర కూడ ఎలా చేస్తున్నారో తెలియని విషయంకాదన్నారు.. ఈ సినిమా ఒక నిదర్శనంగా నిలుస్తుం దన్నారు. ఈ జీరో బడ్జెట్ సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.. కార్యక్రమం లో గణపతిరెడ్డి, సంగీత దర్శకుడు మల్లిక్, దర్శకుడు నవీన్‌కుమార్ గట్టు మాట్లాడారు.

# 'నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా'

జివిఆర్‌ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై హుషారు లాంటి సూపర్‌హిట్ చిత్రంలో నటించిన తేజ్ కూరపాటి , అఖిల ఆకర్షణ జంటగా వెంకట్ పందెల దర్శకత్వం లో ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారధ్యలోముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా' ఈచిత్రం నుంచివిడుదలైన పాటలకుమంచి స్పందన వచ్చింది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసు కుని అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు




నిర్మాతల మండలి కార్యదర్శి మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందన్నారు. ఈ చిత్రం తప్పకుండా హిట్ అవ్వా లని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌సి వడ్లపట్ల చౌదరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, చిత్ర నిర్మాతలు ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరావు, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, చిత్ర హీరో తేజ్ కూరపాటి, హీరోయిన్ అఖిల తదితరులు మాట్లాడారు.




## అందరికీ నచ్చుతుంది: మాళవిక సతీషన్

విశ్వంత్ దుడ్డుంపూడి, మాళవిక సతీషన్ ప్రధానపాత్రల్లో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలోతెరకెక్కిన రోమ్ కామ్ బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్..స్వస్తిక సినిమా , ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వేణుమాధవ్ పెద్ది, కె.నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ మాళవిక సతీషన్ మీడియాతో మాట్లాడారు..



**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ కథలోమీకు నచ్చిన అంశాలు?**

సినిమా టైటిల్ చూసి ఇది బోల్డ్ ఫిలిం అనుకుంటారు.. కానీ ఇది చాలా క్లీన్ మూవీ యుబైఎ మూవీ.. నటనకు చాలా ఆస్కారం ఉండే సినిమా ఇది.. ఎమోషన్, కామెడీ ఇలా అన్ని కోణాలు ,

## తెలుగు గొప్పతనం అదే

చూపించే అవకాశం దొరికింది.. చాలా వైవిధ్యమైన కాన్సెప్ట్ ఉంటుంది..

**ఇందులోమీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో దివ్య అనే పాత్రలో కన్పిస్తా.. నా రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉండే పాత్ర ఇది.. చాలా బబ్లీగా ఉంటుంది.. బేసిగ్గా సినిమాల్లో అమ్మాయి వెనుక అబ్బాయి తిరుగుతాడు.. కానీ ఇందులో అమ్మాయే అబ్బాయి వెనుక తిరుగుతుంది.. కథలోమంచి ఎమోషనల్ జర్నీ ఉంటుంది.. కాన్సెప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఉన్న సినిమా ఇది... కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికీ ముందు అనుకున్నట్టే థియేటర్లలోనే విడుదల చేస్తున్నాం..

**హీరోవిశ్వంత్ గురించి?**

తను ఇంట్రోవర్ట్.. నేను ఎక్స్ ట్రోవర్ట్... ఇద్దరిమధ్య టామ్ అండ్‌జెర్రీ గేమ్‌లా ఉంటుంది.. నేను జర్రీ(నవ్వుతూ)

**ఈ కథలో మిమ్మల్ని తీసుకోవటానికి కారణం?**

నా కవర్ వీడియో సాంగ్ చూసి డైరెక్టర్ సంతోష్‌గారు ఆడిషన్స్‌కు పిలిచారు.. ఆడిషన్స్ ఇచ్చాను..ఆ పాత్రకు నేను సరిపోతానని ఫైనల్ చేశారు.. ఆయనతోనే మరో సినిమాకూడ చేస్తున్నాం..

**నిర్మాతల గురించి?**

వేణుగారు, నిరంజన్‌రెడ్డిగారు ఈచిత్రానికి బ్యాక్‌బోన్స్.. వేణుగారు ఈసినిమా కోసంచాలా కష్ట పడ్డారు. ఎక్కడా రాజీపడకుండా సినిమానునిర్మించారు.

**మీ జర్నీలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

నా జర్నీచాలా హాయిగా జరుగుతోంది.. తెలుగు సినిమా పరిశ్రమ ఎవరికైనా స్వాగతిస్తుంది.. తెలుగులో ఉన్నగొప్పతనం అది..

**ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

పాత్రల విషయంలో నాకు ఒక విష్‌లిస్టు ఉంది.. డిఫెన్స్ ఆఫీసర్‌గా చేయాలని ఉంది.. అలాగేమంచి స్పోర్ట్స్ సినిమా, బయోపిక్ చేయాలని ఉంది.. అలాగే రాజమౌళిగారిసినిమాలో చేయాలని ఉంది.. అడివిశేష్, నటన నచ్చుతుంది.. అలాగే నాగశౌర్య, అఖిల్ అంటే ఇష్టం.

# తెలుగు రాష్ట్రాల్లో అద్భుతమైన స్పందన

ప్రభాస్ శ్రీరాముడు పాత్రలో నటిస్తున్న ఇతిహాసిక చిత్రం ఆదిపురుష్... ఈ సినిమా త్రీడీ వెర్షన్ టీజర్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 60థియేటర్లలో విడుదల చేశారు. ఈటీజర్‌ను త్రీడీ ఫార్మాట్‌లో చూసిన ప్రేక్షకులు అద్భుతంగా ఉందంటూ ప్రశంసిస్తున్నారు. టీజర్ గూప్ బంప్స్, త్రీడీలో టీజర్‌ను బాగా ఎంజాయ్ చేశారు.. టీజర్ చూస్తుంటే సినిమా ఎంత అద్భుతంగా ఉండబోతుందో అర్ధమవుతోంది.. అంటూ వాళ్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ఇటీవల టీజర్‌ను అయోధ్య నగరంలో విడుదల చేసిన టీం త్రీడీ వెర్షన్ టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రభాస్ అండ్ టీం మాట్లాడుతూ ప్రేక్షకులనుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈచిత్రాన్ని పౌరాణిక గాథ రామాయణం నేపథ్యంతో దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు.. టిసిరీస్, రెట్రోఫైల్స్ ప్రొడక్షన్స్ పతాకంపై వంశీ ప్రమోద్, నిర్మాతంలో భాగమయ్యారు.. కృతిసనోన్ సీతగా , సైఫ్ ఆలీఖాన్‌రావణాసుడు పాత్రల్లోనటిస్తున్నారు. ఐమాక్స్ ,త్రీడీ ఫార్మాట్‌లో వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోందన్నారు.

# శ్రీ సింహా కొత్త చిత్రం 'బాగ్ సాలే'

నేటి తరం ప్రేక్షకులను అలరించే సరికొత్త కథతో యువ హీరోశ్రీ సింహా కొత్తచిత్రం బాగ్ సాలే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రణీత్ సాయి దర్శ కత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రానిన వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అరుజన్ దాస్యన్, యష్ గంగినేని , కళ్యాణ్ సింగనమల నిర్మిస్తున్నారు. టైటిల్ , ఫస్ట్‌లుక్ విడుదల సందర్భంగా నిర్మాత అరుజన్ దాస్యన్ మాట్లాడారు.. ఈతరం ప్రేక్షకులను అలరించే కథతో థ్రిల్లింగ్ క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న మా చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ప్రణీత్‌సాయి దర్శకత్వంలో యువ హీరో శ్రీసింహా, అర్జున్ పాత్రలో నటిస్తున్నాడని తెలిపారు. ఏం చేసైనా సరే అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్రచుట్టూ తిరిగే కథే ఈచిత్రమ న్నారు.. ఇందులో రాజీవ్‌కనకాల, వైవా హర ్ష, సత్య సుదర్శన్, వర్ ్షిణి తదితరులు నటిస్తున్నారని తెలిపారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటూ విడుదలకుసిద్ధంగా ఉందని తెలిపారు.



# ధార్వి క్రియేషన్ తొలి చిత్రం

తెలుగులో మరో సస్పెన్స్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది.. ధార్వి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం స్క్రిప్టు పూజా కార్యక్రమం ఇటీవల లాంఛనంగా జరిగింది.. ఉత్తేజ్, బ్రహ్మాజీ, ప్రభాస్ శీను, ప్రొఫెసర్ దేవన్న, బేబి ధార్వి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని లెక్కల మహేంద్రారెడ్డి నిర్మిస్తున్నారు.



వూర శ్రీను దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాపూజా కార్యక్రమంలో డైరెక్టర్ వి.సముద్ర, నిరా ్మత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, మన్నెపల్లి అప్పారావు, శ్రీలక్ష్మి, పి.జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథుల చేతులమీదుగా స్క్రిప్టును డైరెక్టర్‌కు అందజేశారు. ఈనెల 25నుంచి ఈసినిమా రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభించనున్నారు. హీరోహీరోయిన్లు కొత్తవారు నటిస్తున్నారు.

# వరుస చిత్రాలతో బోలెడు ఆశలు

యంగ్ బ్యూటీ శ్రీలీల.. పెళ్లి సందడి సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈ భామ మంచి అవకాశాలను సొంతం చేసుకుం టోంది.. మాస్‌మహారాజా రవితేజతోకలిసి ధమానా చిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రా నికి సంబంధించి ఆమె ఫొటోలు వైరల్ అయి కూర్చున్నాయి కూడ.. అంతేకా కుండా వారాహి చలనచిత్రం బ్యానర్‌లో ఓ ప్రాజెక్టుకు కమిట్ అయ్యింది.. ఈచిత్రం తెలుగు, కన్నడ, భాషల్లో రూపుదిద్దు కోనుంది.. కాగా ఈచిత్రంఅమ్మడికి కన్నడలో ఐదో సినిమాగా రాబోతోంది.. వీటితోపాటు రామ్, బోయపాటి కాంబో ఓ ప్రాజెక్టులో ఆఫర్ దక్కించుకుంది.. ఏదెలా ఉన్నా ఆమెచేస్తున్న చిత్రాలు కెరీర్ విజయపథంలో నడిపిస్తాయని భావిస్తున్నారు.



# వర్షాకాలంలో ఫేస్ ప్యాక్స్

వర్షాలు కురుస్తున్నాయి దాని ప్రభావం చర్మ సౌందర్యంపైన పడుతుంది. చర్మ సంబంధిత సమస్యలు రాకుండా ఫేస్‌ప్యాక్ వేసుకోవడం ద్వారా సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. వర్షాకాలంలో చర్మ సంరక్షకు ఉపయెగపడే ఫేస్‌ప్యాక్‌లు.. మీరు కూడా వీటిని ప్రయత్నించి చర్మాన్ని సంరక్షించుకుంటారు కదూ..!



**రోజ్‌వాటర్‌తో..** పావు కప్పు రోజ్‌వాటర్‌ని తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ చందనం పొడి, పావు చెంచి పసుపుని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ట్యాన్, పొక్కుల వంటివి తొలగిపోయి ముఖ చర్మం నిగారింపును సంతరించు కుంటుంది. పసుపు, చందనంలో ఉన్న ఔషధ గుణాలు చర్మ సంబంధిత అలర్జీలు రాకుండా చేస్తాయి.



**గ్రీన్‌టీతో..** రెండు టేబుల్‌స్పూన్ల గ్రీన్ టీపొడి తీసుకోవాలి. దీనికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, రెండు చుక్కల బాదం నూనె జత చేసి బ్లెండర్‌తో బాగా మెత్తగా అయ్యే వరకు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమంలో బాదం నూనెకు బదులు మీ చర్మతత్వానికి సరిపడే ఇతర అత్యవసర నూనెల్ని సైతం ఉపయో గించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ వేసు కోడం వల్ల దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు దరి చేరవు.



**ముల్లంగితో..** ముల్లంగిలో సగభాగం తీసుకొని దాన్ని మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి దీనికి కొద్ది నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని పది నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖ చర్మానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. నిమ్మలో ఉన్న విటమిన్ 'సి' చర్మానికి పోషణ నివ్వడంతో పాటు అలర్జీలు రాకుడా చూస్తుంది.



**కోడిగుడ్డు తెల్ల సొనతో..** గుడ్డులోని తెల్లసొనకు చెంచా తేనె జతచేసి బ్లెండర్‌తో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి దట్టంగా పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం క్లెన్సర్‌గా పని చేసి ముఖాన్ని శుభ్రం చేస్తుంది. అలాగే మేను జిడ్డుగా మార కుండా కాపాడుతుంది.

**పుదీనాతో .....** గుప్పెడు పుదీనా ఆకు లను తీసుకొని మెత్తగా చేసు కోవాలి. అరటిపండులో సగభాగాన్ని తీసుకొని దాన్ని కూడా మెత్తగా చేసుకోవాలి. ఈ రెండిటినీ బ్లెండర్‌తో బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఫేస్‌ప్యాక్ బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. అరటి చర్మానికి పోషణనిచ్చి తేమను కోల్పోకుండా చేస్తుంది. అలాగే బ్యాక్టీరియా నుంచి చర్మాన్ని రక్షించే గుణాలు పుదీనాలో ఉన్నాయి. ❑



# లక్షల జీతం వద్దని.. షూ లాండ్రీ తెరిచింది..

**యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ.. ఇలంటి అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఎవరైనా వదులుకుంటారా? కానీ బిహార్‌కు చెందిన షాజియా ఖైజర్ బంగారం లాంటి ఈ ఉద్యోగాన్ని వదులుకుంది. కారణం.. వ్యాపారం చేయాలన్న తపనే! ఈ పట్టుదలతోనే విదేశాల నుంచి స్వదేశానికి చేరుకున్న ఆమె.. చెప్పులు శుభ్రం చేసే లాండ్రీని ప్రారంభించాలనుకుంది. అప్పుడందరూ 'ఇంత చదువు చదివి చెప్పులు కుట్టే పని చేస్తావా? కుటుంబం పరువు తీస్తావా?' అని నానా మాటలూ అన్నారు. అయినా వెనకడుగు వేయని ఆమె.. 'కాలమే సమాధానం చెబుతుంద'ని నిర్ణయించుకుంది. ఈ ధైర్యమే ఇప్పుడు షాజియాను నలుగురిలో ఒక్కరిగా నిలబెట్టింది. వేల వ్యాపారం కాస్తా లక్షలకు పడగెత్తింది. ప్రస్తుతం సామాన్యులకే కాదు.. ప్రముఖులకూ పాదరక్షల సేవలు అందిస్తోన్న షాజయా కథ..**



ఎంతో మంది ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలకు స్ఫూర్తిదాయకం. షాజియాది బిహార్‌లోని భగల్పూర్. ఆమె తండ్రి ప్రభుత్వ అధికారి. ఉన్నత విద్యావంతుల కుటుంబమే అయినా సంప్రదాయ ముస్లిం నేపథ్యం కావడంతో చిన్ని వయసులోనే పెళ్లి చేసి ఆమెను అత్తారింటికి పంపాలనుకున్నారు ఆమె తల్లిదండ్రులు. కానీ అది ఆమెకు ఇష్టం లేదు. ఉన్నత చదువులు చదవాలని, ఆర్థిక స్వాతంత్రం పొందాలనేది ఇషాజియా కోరిక. అందుకే ఇక్కడుంటే మళ్లీ పెళ్లి ప్రస్తావన తీసుకొస్తారన్న ఉద్దేశంతో ఉన్నత చదువులు కోసం విదేశాలకు పయనమైందామె. ముస్లిం యువతిగా, ఆడపిల్లగా అక్కడా ఆమెకు కొంత వివక్ష ఎదురైంది. వాటన్నింటినీ ఎదుర్కొని చదువు కొనసాగించింది. ఫిజియోథెరపీలో డిగ్రీ పూర్తిచేశాక పెళ్లి చేసుకుంది షాజియా.

**అందుకే ఉద్యోగం వదిలేసింది!...** పెళ్లైనా తన భర్తపై ఆధారపడకూడదని నిర్ణయించుకున్న ఆమె.. రెండేళ్లపాటు స్థానిక పాఠశాలలో టీచర్‌గా పనిచేసింది. ఆపై యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థల్లో పనిచేసే అవకాశం చేజిక్కించుకుంది. కానీ ఇవేవీ ఆమెకు సంతృప్తి నివ్వలేకపోయాయి. ఎందుకంటే ఆమె మనసంతా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచన పైనే ఉంది. ఇందుకు భర్త ప్రోత్సాహం కూడా ఉండడంతో విదేశాల్లో ఉద్యోగం వదిలేసి స్వదేశానికి చేరుకుందామె. బిజినెస్ అయితే చేయాలనుకుంది. కానీ అందులోనూ అందరికంటే భిన్నంగా, అందరికీ ఉపయోగపడేలా ఉండలనుకుంది. ఈ క్రమంలోనే ఓ చిన్న పాటి పరిశోధన చేసింది షాజియా. అప్పుడే ఓ పత్రికలో షూ క్లీనింగ్ గురించి తెలుసుకుంది. వెంటనే నచ్చేయడంతో అదే తన వ్యాపార అంశంగా నిర్ణయించుకుందామె.



**'చెప్పులు కుడతావా?' అన్నారంతా !** వ్యాపార ప్రారంభానికి ముందు దీని గురించి మరికొంత పరిశోధన చేసింది షాజియా. ఈ క్రమంలో చెన్నైలోని 'సెంట్రల్ ఫుట్‌వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్'ను సందర్శించి ఫుట్‌వేర్ డిజైనింగ్ టెక్నాలజీ గురించి తెలుసుకుంది. మరోవైపు నోయిడాలోని 'ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్'లో లెదర్ షూస్, దీనికి సంబంధించిన ముడి సామగ్రి గురించి మరిన్ని విషయాల్లో అవగాహన పెంచుకంఉది. ఇలా సంపూర్ణ అవగాహన పెంచుకున్న ఆమె. 2016లో పాట్నాలో 'రివైవల్' పేరుతో తొలి షూ లాండ్రీ షాపు తెరిచింది. సాధారణంగా చెప్పుల వ్యాపారమంటే అందరూ చులకనగా చూస్తారు. షాజియాకూ ఇలాంటి చెదు అనుభవాలే ఎదురయ్యాయి. బంధువులు, ఇరుగుపొరుగు వాళ్లు.. 'ఫిజియోథెరపిస్ట్‌గా హాయిగా ఏదైనా ఆసుపత్రిలో ఉద్యోగం ఏసుకోక.. ఇంత చదువు చదివి.. చెప్పుల వ్యాపారం చేస్తావా? అయినా పేరేదైతేనేం.. అదీ చెప్పులు కుట్టే వ్యాపారమేగా?' అంటూ దెప్పిపొడిచేవారు. 'ఇవన్నీ విని నా మనసు చివుక్కుమన్నా. కలమే వారి మాటలకు సమాధానం చెబుతుంది అనుకునేదాన్ని' అంటుంది షాజియా. సామాన్యుల దగ్గర్నుంచి సిఎం దాకా! కేవలం ఇద్దరే ఇద్దరు ఉద్యోగులతో తన స్టార్టప్‌ని ప్రారంభించిన షాజియా.. వేలల్లో ఉన్న వ్యాపారాన్ని ఇప్పుడు లక్షల్లో లాభాలొచ్చేలా అభివృద్ధి చేసింది. ఇదంతా తన తపనతోనే సాధ్యమైందంటోందామె. 'రివైవల్.. ఆ పేరులోనే ఉంది. తిరిగి పూర్వ కళ తీసుకురావడం అని' చెప్పులు, షూస్‌కు అవసరమైన రిపేర్లు చేసి.. శుభ్రం చేసి కొత్త వాటిలా మెరిపించమే మా లాండ్రీ సంస్థ ముఖ్యోద్దేశంజ క్రమంగా ఈ వ్యాపారాన్ని ఇతర లెదర్ ఉత్పత్తులకే విస్తరించా. ప్రస్తుతం మా వద్ద చెప్పులు/ షూస్‌తో పాటు లెదర్ జాకెట్స్, బ్యాగ్స్, సోఫా, కార్పెట్, కుర్చీలు.. వంటివి కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. కేవలం సామాన్యుల నుంచే కాదు. ప్రముఖుల నుంచీ మాకు ఆర్డర్లు అందుతున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఇతర ప్రభుత్వ అధికారుల షూస్ కూడా సర్వీసింగ్ కోసం మా వద్దకొస్తుం టాయి. ఆన్‌లైన్‌లో ఒక్క రిక్వెస్ట్ పెడితే చాలు. వస్తువులు సేకరించడం, కొత్త వాటిలా చేసి తిరిగి వినియోగదారుల వద్దకు చేర్చడం మాదే బాధ్యత! అంతేకాదు. కస్టమర్ల ఆసక్తిని బట్టి ప్రత్యేకంగా షూస్/ ఫుట్‌వేర్‌ని తయరు చేసే సదుపాయం కూడా మా వద్ద అందు బాటు లో ఉంది. అంటూ తన సంస్థ కార్యకలాపాల గురించి చెప్పుకొచ్చింది లాండ్రీ లేడీ.

**ఉపాధి కల్పిస్తూ...** తనతో పాటు నలుగురూ అభివృద్ధి చెందాలనుకునే నైజం షాజియాది. అందుకే ఫుట్ సర్వీసింగ్ నైపుణ్యాల్ని మరింతమంది మహిళలకు పంచుతోంది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లో అవగాహన సదస్సులు, వర్క్‌షాప్స్ ఏర్పాటు చేస్తూ దీనికి సంబంధించిన మెలకువలు నేర్పిస్తోందామె. ఈ క్రమంలో కొందరు మహిళలు స్థానికంగా షూ లాండ్రీ షాపులు పెట్టుకొని ఉపాధి పొందుతున్నారు. మరోవైపు.. పేదలకు ఉచితంగా పాదరక్షలు అందించేందుకు త్వరలోనే 'ఫుట్‌వేర్ డొనేషన్ క్యాంప్' కూడా ఏర్పాటు చేయనుననట్లు చెబుతోంది షాజియా. ఇలా తన వ్యాపార దక్షతకు, సేవలకు గుర్తింపు 'బిహార్ ఇంర్ట్రీస్ అసోసియేషన్' నుంచి బెస్ట్ స్టార్టప్ అవార్డు కూడా అందుకుందామె ( ఒకవేళ నేను షూ లాండ్రీ ప్రారంభించకుండా ఉద్యోగంలోనే కొనసాగితే ఇప్పుడు ఇంతమందికి నా పేరు తెలిసేదే కాదు. కాబట్టి ఎలాంటి అవాంతరాలు ఎదురైన సానకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడు అనుకున్నది సాధించగలం..' అంటూ తన మాటలతోనూ స్ఫూర్తి నింపుతోంది సక్సెస్‌ఫుల్ షాజియా. .❑

## చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.

# మనసు తేలికపరచుకోండి !

పంచుకోండి.. ఆలోచనైనా, బాధైనా మనలో చాలా మందికి లోపలే దాచుకోవడం అలవాటు. చెబితే ఏమనుకుంటారో, హేళన చేస్తారేమోననే భయం. కానీ మాట్లాడండి. చిన్నచూపు చూస్తారనిపిస్తే జనరల్ అంశంగా అయినా చర్చించండి.

2. పెయింటింగ్ .. అయ్యో నాకు రాదే! అనుకోకండి. పోటీలకేం వెళ్లడం లేదు. సరదాకి ప్రయత్నిస్తున్నారంతే తోచిందల్లా గీయండి ఇది మనసును అనవసర విషయాలవైపు వెళ్లకుండా ఆపుతుంది. మనసునూ ప్రశాంతంగా ఉంచడం మీరే గమనిస్తారు.



**ధ్యానం, సంగీతం..** వీటి గొప్పదనం ప్రయత్నిస్తేనే తెలుస్తుంది. తరచూ చేస్తోంటే మనసు తేలికవుతుంది. నచ్చిన సంగీతం వినొచ్చు. శాస్త్రీయమే కావాల్సిన పని లేదు. అయితే విషాద గీతా లను మాత్రం వినొద్దు. హుషారైన, మనసును తేలికపరిచే సాహిత్యాలను ఎంచుకోవచ్చు. కాలూ కదిపితే ఇంకా మంచిది.

**స్వీయ శ్రద్ధ...** అందంగా కనిపించడమూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఇక్కడ ఉద్దేశం మేకప్ వేసుకోమని కాదు. స్కిన్ కేర్, డ్రెసింగ్ మీద దృష్టి పెట్టండి చిన్న చిన్న వ్యాయామాలు చేయండి. నడక, చిన్నచిన్న స్ట్రెచెస్ సరిపోతాయి.

**గార్డెనింగ్.. మానసికమే కాదు..** శారీరక సమస్యలకూ ఇది మంచి పరిష్కారం. తేలిగ్గా పెంచగలిగే మొక్కల్ని తెచ్చిపెట్టుకోండి. వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి. తేడా మీకే తెలుస్తుంది.


# అనారోగ్యాలను నివారించే..



దానిమ్మ రసానికి ప్రధానమైన తొమ్మిది రకాల అనారోగ్యాలను నివారించే గుణం ఉంది. ప్రతిరోజూ ఒక గ్లాసు దానిమ్మరసం తాగినట్లయితే..

- ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడడనికి సహకరిస్తాయి. క్యాన్సర్ వంటి రోగాలను నివారిస్తాయి.
- రక్తనాళాలు, గుండె గదులు పటిష్టమవు తాయి. గుండె సంబంధిత రోగుల మీద చేసిన పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది. కరోనరీ హార్ట్ డిసీజ్ పేషెంటు మూడు నెలలపాటు రోజుకు 250 మి.లీ. దానిమ్మ రసం ఇచ్చినప్పుడు వారిలో రక్తనాళాల పనితీరు, రక్తప్రసరణ 17 శాతం వృద్ధి చెందినట్లు ఇటలీలోని హెల్త్ యూనివర్సిటీ నిర్ధారించింది.
- కీళ్ల మధ్య ఉండే జిగురు వయసు పై బడేకొద్దీ తగ్గుతుంటుంది. దాంతో ఆస్టియె ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తుంటాయి. దానిమ్మ రసం తీసుకుంటే జిగురు తగ్గకుండా ఉంటుంది.
- ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉండే శరీరానికి అవసరమైన రసాయనాలు క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తాయి.❑

# దీంతో పళ్లకు మెరుపు



**ముత్యాల్లాంటి తెల్లని పలువరుస మీ అందానికి అదనపు ఆభరణం అవుతుంది. అయితే పచ్చటి దంతాలు ఆ అందాన్ని పోగొడతాయి. అలా కాకుండా ఉండాలంటే..**

**కారణాలివీ...**
- టీ, కాఫీ, శీతలపానీయాలు ఎక్కువగా తాగడం, అనారోగ్య కరమైన ఆహారపుటలవాట్లు.
- జన్యులోపాలు -యాంటీబయాటిక్స్, యాంటీ హిస్టమైన్స్, రక్తపోటు మందులు, మానసిక అనారోగ్యానికి వాడే మందులు
- తీపి ఎక్కువగా తినడం వంటివి దంతాల అందాన్ని తగ్గిస్తాయి.

గుర్తుంచుకోండి ....
- కూల్‌డ్రింక్స్‌ను స్ట్రాతోనే తాగాలి.

**జింక్‌ఫుడ్‌కు** బదులు తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలి. పాలు, పెరుగు, మజ్జిగ, క్యారెట్, స్ట్రాబెర్రీ, కొత్తిమీర లాంటి వాటిని బాగా తీసుకోవాలి.

**వేప ..** వేప పుల్లలను టూత్ బ్రష్‌గా వాడండి. టూత్‌పేస్ట్‌లో కొన్ని చుక్కల వేప నూనె వేసుకుని తోమినా ప్రయోజనం ఉంటుంది.

**యాపిల్ సిడార్ వెనిగర్...** దీనికి సమాన పరిమాణంలో నీటిని కలిపి ఆ ద్రావణంతో కాసేపు పుక్కిలించాలి. ఇలా చేస్తే దంతాల పసుపుదనం పోతుంది.

**అరటిపండు తొక్కలు..** వీటితో దంతాలపై క్రమం తప్పకుండా మృదువుగా రుద్దితే పసుపు రంగు పోతుంది. చిగుళ్ల గట్టిపడతాయి.

- పదిహేను, ఇరవై తులసి ఆకులను మెత్తగా నూరి బొగ్గుతో కలిపి పళ్ల తోము కోవాలి. ఇలా క్రమం తప్పక చేస్తే తెల్లటి పలువరుస మీ సొంతమవు తుంది.
- చెంచా చొప్పున ఆలివ్ నూనె, నిమ్మరసాన్ని కలిపి అయిదు నిమిషాలు దంతాలను తోమాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. రోజూ పడుకోబోయే ముందు ఇలా చేస్తే మార్పు కనిపిస్తుంది. ❑

## అంతర్వాణి

# వారి అవసరాల్లో మనవంతు సాయంగా..

'తెల్లవారినప్పుడు యోసేపు వారి యొద్దకు వచ్చి వారిని చూడగా వారు చింతాక్రాంతులై యుండిరి. అతడు-ఎందుచేత నేడు మీ ముఖములు చిన్నబోయి యున్నవని తన యజమానుని యింట తనతో కావలియందున్న ఫరో ఉద్యోగస్థులనడిగెను'. (ఆది 40:6,7). ఈ వాక్యభాగాలు మనలో చాలామందికి తెలుసు. యోసేపు చెరసాలలో ఖైదీగా ఉన్నాడు. తాను ఉన్న పరిస్థితి ఎంతో నిరాశ, నిర్వేదంతో కూడిన సన్నివేశం. అయినా యోసేపు తన తోటి ఖైదీల మంచిచెడ్డలను విచారించే మనసు ఉన్నవాడు. తన కష్టాలను, అన్యాయంగా ఏ నేరం చేయకపోయినా చెరసాలలో వేయబడ్డాననే చింతా, బాధ ఒకవైపు ఉండిఉండవచ్చు. అయినా ఎదుటివారి బాధల్ని పంచుకోవా లనే గొప్ప మనసు యోసేపుకు ఉంది. ఈ మనసే అతడిని గొప్పవ్యక్తిగా చేసింది. 'మీ ముఖాలెందుకు చిన్నబోయాయి, మీకు ఏమైంది, మీరెందుచేత బాధగా ఉన్నారు?' అని వారిని అడిగాడు. తద్వారా ఈ ఇద్దరు (పానదాయకుడును, భక్ష్యకారుడును) తమకు వచ్చిన కలల గురించి చెప్పారు. యోసేపు ఆ కలల భావాన్ని వారికి వివరించి చెప్పాడు. పానదాయకుల అధిపతి తన ఉద్యోగాన్ని తిరిగి పొందాడు, భక్ష్యకారుల అధిపతిని ఉరితీశారు. తర్వాత రాజుకు కల వచ్చినప్పుడు యోసేపు గురించి పానదాయకుల అధిపతి రాజుకు వివరించి చెప్పాడు. తద్వారా ఒక్కరోజులోనే యోసేపు జీవితం మారిపోయింది. ఐగుప్తు దేశంలోనే రాజు తర్వాత రాజంతటి వ్యక్తిగా మారాడు. యోసేపును దేశంలో ఉన్నతమైన స్థానంలో ఉండేందుకు దేవుడు సహాయం చేశాడు. ఇదంతా యోసేపు ఆ ఇద్దరు అధికారులు బాధలో, విచారంగా ఉన్నప్పుడు వారివద్దకు వెళ్లి మీరెందుకు విచారంగా ఉన్నారని అడిగాడు. నేడు సంఘంలో, సమాజంలో మనచుట్టూ ఉండే విశ్వాసులు, క్రైస్తవులు కష్టాల్లో, బాధల్లో ఉన్నప్పుడు వారిగురించి మనకెంతమాత్రం పట్టింపులేనివారంగా ఉంటున్నాం. ఎంతసేపు నేను, నా కుటుంబం, నా బిడ్డలు ఇదే ప్రవాహంలో కొట్టుకునిపోతున్నామే తప్ప బాధల్లో ఉన్నవారి చెంతకు వెళ్లి, వారి అవసరాలు, ఇబ్బందులు ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చాలా కొద్దిమందే చేస్తున్నారు. మనం ఇతరుల సమస్యల్ని ఎప్పుడైతే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామో, దేవుడు మన సమస్యల్ని పరిష్కరిస్తాడు. అబ్రాహాము ఎప్పుడైతే తనకు సంతానం లేకపోయినా అబీమెలెకు సంతానం కావాలని ప్రార్థించినప్పుడు దేవుడు అబ్రాహాముకు ఇస్సాకు అనే కుమారుడిని ఇచ్చాడు. అవును మనం ఇతరుల సమస్యలు, ఇబ్బందుల్లో మనవంతుగా మాటసాయం, ఇతర అవసరాల్ని తీరిస్తే, దేవుడు కూడా మన సమస్యల్ని ఇట్టే పరిష్కరిస్తాడు. వారి గురించి తప్పనిసరిగా ప్రార్థన చేయాలి, అదేసమయంలో వారి అవసరాల్ని కూడా తీర్చాలి.



-పి.వాణిపుష్ప

# వంటగ్యాస్‌తో జాగ్రత్తలు

- గ్యాస్ స్టవ్ వద్ద కిరోసిన్, కట్టెలపొయ్యి కిరోసిన్ స్టౌ పెట్రోలు వగైరా ఇంధనాలు పెట్టకూడదు.
- స్టౌవ్ రెండున్నర అడుగుల ఎత్తయిన బల్లపైకాని, రాతితో కట్టిన అరుగుపైగాని పెట్టాలి. స్టౌవ్ పెట్టుకొనే స్టాండుతో సహా ఉపయోగించడం మంచిది. సిలిండర్‌ని స్టౌ వున్న బల్లకింద కాకుండా పక్కగా రెండు అడుగుల దూరంలో ఉంచడం మంచిది. అగ్గిపుల్ల కాల్చి పారేసేటప్పుడు మంట ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి సిలిండర్ని ఎప్పుడూ నిలబెట్టి ఉంచాలి పడుకోబెట్టడం పక్కకు వొరిగించటం చేయరాదు.
- చాలామంది రెగ్యురేటర్ స్విచ్ వదిలి స్టౌవ్‌నే, కట్టేస్తారు ఇది తప్పు ఎంచేతనంటే కట్టివేసినంత మాత్రాన గ్యాస్ ఆగదు రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. కొంతమంది స్టౌను అలాగే విడిచి రెగ్యులేటర్ నాబ్ మాత్రం కట్టేస్తారు. ఈ పద్ధతి ప్రమాదకరం.



- ఒకవేళ రబ్బరు ట్యూబ్ ఎలుకలు కొరికినా, మెత్తబడినా, లీక్ అయినా మనకు తెలియ కుండా గ్యాసు బయటకు వచ్చినప్పుడు అగ్గిపుల్ల గీస్తే గదిలోనున్న గ్యాస్ అంటుకొని మండే ప్రమాదం ఉన్నది.
- సిలిండర్ని ఎప్పుడూ మీరే ఊడదీయకూడదు. ఊడదీసినా దొర్లించకూడదు. ఏదైనా లోపం ఉన్నట్లు అనిపిస్తే డీలర్‌కి తెలియ చేయాలి. వారు మెకానిక్‌ను పంపుతారు.
- ప్రతి మహిళ తప్పకుండా వంటగది దగ్గర ఒక బకెట్‌గాని, ఒక కెజీ నిప్పునార్పే యంత్రంగాని ఉంచుకోవాలి.
- స్టౌవ్ వెలిగించేటప్పుడు అగ్గిపుల్లకన్నా లైటర్ వాడకం శ్రేయస్సు. వంటగదిలోకి వెళ్లగానే గ్యాసు వాసన వచ్చినట్లయితే ఎక్కడ లీక్ అవుతున్నదో చూద్దాం అని అగ్గిపుల్ల, లైటర్ వెలిగించకూడదు. లైట్ వేయకూడదు. అలా చేస్తే గ్యాస్ మండే ప్రమాదం ఉంది అందువల్ల వెంటనే డీలరుకు కబురు చేయడం మంచిది. ❑

# స్వీట్ కార్న్ కేక్

**కావల్సినవి :** స్వీట్‌కార్న్ గింజలు- రెండున్నర కప్పులు, చిక్కటిపాలు- కప్పు కొబ్బరిపాలు-కప్పు, మొక్కజొన్న రవ్వ- రెండు కప్పులు, పంచదార-కప్పున్నర, నూనె-ముప్పావుకప్పు, గుడ్లు-నాలుగు, కొబ్బరికోరు- కప్పు, ఉప్పు- తగినంత, బేకింగ్‌సోడా- అరచెంచా

**తయారీ :** ముందుగా అవెన్‌ని 350 డిగ్రీల ఫారిన్‌హీట్ దగ్గరవేడిచేసి ఉంచుకోవాలి. బేక్ చేయాలనుకుంటున్న పాన్‌కి బటర్ రాసి సిద్ధం చేసి పెట్టుకోవలి. మిక్సీ జార్‌లో మొక్కజొన్న గింజలు, పాలు వేసి మెత్తగా పేస్ట్‌లా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఇందులోనే కొబ్బరిపాలు, మొక్కజొన్న రవ్వ, పంచదార, నూనె, గుడ్లు, ఉప్పు వేసి అన్నీ దానితో ఒకటి కలిసేటట్టుగా బాగా కలుపుకోవాలి. చివరిగా బేకింగ్ సోడా వేసి కలిపి ఈ మిశ్ర మాన్ని బేకింగ్‌పాన్‌లో వేసి 50 నిమిషాలపాటు బేక్ చేసుకోవాలి. చివరిగా టూత్‌పిక్‌ఓ గుచ్చి చూస్తే పిండి టూత్‌పిక్‌కి అంటు కోకుండా ఉండాలి. అవెన్ నుంచి తీసి.. అంచుల నుంచి కేక్‌ని తవేరుచేసి చల్లార్చుకోవాలి. ❑



# సిరీస్‌ను నిర్ణయించే రెండో వన్డే నేడే




## రాంచిలో దక్షిణాఫ్రికా వర్సెస్ భారత్

**రాంచి:** రెండురోజుల విరామం తర్వాత యంగ్ ఇండియా మరోమ్యాచ్ అంటే రెండో వన్డేకు సిద్ధం అవుతోంది. వన్డేసిరీస్‌లో తప్పక గెలవాల్సి న పరిస్థి తుల్లో టీమిండియా ఉంది. రాంచీ వేదికగా జరిగే రెండో వన్డేలోభారత్ తప్పకుండా గెలిచేపరిస్థితిలో ఉంది. ఓడిపోతే మాత్రం సిరీస్ ఇక్కడితోనే చేజారిపోతుంది. దాంతో తొలి వన్డేలో చేసిన పొరపాట్లను ఇక్కడచేయకుండా రెండో వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను సమంచేయాలనే పట్టుదలగా శిఖర్‌ధావన్ కెప్టెన్సీలో టీమ్ ఉంది. అదేసమయంలో తొలి వన్డేలో నెగ్గిన సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌లోనూ నెగ్గి సిరీస్‌ను సొంతంచేసుకోవాలనే పట్టుదలతో ఉంది. కెప్టెన్ బవుమా ఫామ్ కంగారుపెడుతున్నా మిల్లర్‌సూపర్‌ఫామ్‌తోపాటు క్లాసెన్ క్లాసీటచ్ డీకాక్ నిలకడ జట్టుకు ప్రధాన బలంగా ఉన్నాయి. ఇక బౌలింగ్‌కూడా భారత్‌కంటే మెరుగ్గా కనిపిస్తుంది.

ఈ క్రమంలో రెండో వన్డేలో హోరాహోరీపోరు తప్పకపోవచ్చు. తొలి వన్డేలో భారత్ ఓటమికి ముఖ్యకారణం టాపార్డర్. ఓపెనర్లు శిఖర్‌ధావన్, శుభమన్‌గిల్‌లతోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్‌లు విఫలం అయ్యారు. రుతురాజ్, ఇషాన్ కిషన్‌లు టెస్టుతరహా బ్యాటింగ్‌తో భారత్‌కు ఇబ్బం దులు తెచ్చిపెట్టారు. ఈక్రమంలో వీరిద్దరికి రెండో వన్డేలో తుదిజట్టులో చోటు ఉండేదికూడా కష్టమే. ముఖ్యంగా అరంగేట్రం మ్యాచ్‌ల్లో విఫలం అయిన రుతురాజ్ రవిబిష్ణోయ్‌లను పక్కకు తప్పించి వారిస్థానాల్లో వేరేవారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. అదేజరిగితే రజత్‌పటీదార్, రాహుల్ త్రిపాఠిల్లో ఒకరు అరంగేట్రం చేస్తారు. వెన్ను గాయంతో దీపక్‌చాహర్ రెండు వన్డేలకు దూరం అయ్యాడు. ఆతడిస్థానంలో వాషింగ్టన్‌సుందర్‌జట్టు లోకి వస్తున్నాడు. తొలివన్డేలో భారత్‌తరపున సంజుశాంసన్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్‌లు అద్భుతంగాఆడారు. వీరు రెండో వన్డేలోకూడా తనఫామ్ కొనసాగించేపట్టుదలతో ఉన్నారు. ఇక తుదిజట్టుపరంగా రెండోవన్డేకు శిఖర్ ధావన్, శుభ్‌మన్‌గిల్, రుతురాజ్‌గైక్వాడ్/రాహుల్‌త్రిపాఠి/ రజత్‌పటీదార్, ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్; శార్దూల్‌ఠాకూర్, రవిబిష్ణోయ్/వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్ ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.

## బిసిసిఐ అధ్యక్షపదవికి రోజర్ బిన్నీ!


రోజర్‌బిన్నీ


రాజీవ్‌శుక్లా


జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అధ్యక్షపదవిలోనికి భారత మాజీ ఆల్‌రౌండర్ రోజర్‌బిన్నీ వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మాజీ క్రికెటర్ గంగూలీ తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు కాబోతున్నాడు. ఆతని ఎంపిక కూడా లాంఛనమేనని తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్‌సంఘం అధ్యక్షుడిగా ఉన్న బిన్నీ ఇటీవలే బిసిసిఐ ఎజిఎంలో కెఎస్‌సిఎ ప్రతినిధిగా వచ్చాడు. దీనితో ఆయన బిసిసిఐ చీఫ్‌కి పోటీచేసే అర్హత కూడా పొందాడు. ఇకపోతే భారత్ తరపున రోజర్‌బిన్నీ 27 టెస్టులు, 72 వన్డేలు ఆడాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో రోజర్‌బిన్నీ కీలకప్లేయర్‌గా ఉన్నాడు. ఆయన కుమారుడు స్టువర్ట్‌బిన్నీ కూడా భారత్ తరపున ఆడాడు. ఇక బిసిసిఐ చీఫ్‌కోసం రాజీవ్ శుక్లా పేరుకూడా వినిపిస్తోంది. ఒకరు బిసిసిఐ ఛీఫ్ అయితే మరొకరు ఐపిఎల్ ఛైర్మన్‌గా ఎంపికవుతారని సమాచారం. ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శిగా ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషా కోశాధికారి అరుణ్‌ధుమాల్ తమపదవులను కొనసాగించే అవకాశం ఉంది. ఇటీవలే ఆఫీసు బేరర్ల పదవీకాలానికిమధ్య తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్‌లో సవరణలను సుప్రీంకోర్టు అనుమతిం చడంతో జైషాపోస్టుకు ఎలాంటి సమస్యలేకుండాపోయింది. జైషా తన పదవిని మరోమూడేళ్లు పొడిగించుకునే వీలుంది. ఈనెల 18న ముంబయిలో బిసిసిఐ ఎన్నికలు జరగనున్నాయి. క్రికెట్‌సంఘం ఈనెల 15న వివిధపోస్టులకు అభ్యర్థుల జాబితాలను విడుదలచేస్తుంది. బిసిసిఐ ఉన్నతాధికారులు గంగూలీ, ధుమాల్, జైషా, రాజీవ్‌శుక్లా, ఎన్‌శ్రీనివాసన్ సమావేశమయి ఎన్నికల పరంగా చర్చలుజరిపారు. ఇక ప్రస్తుత అధ్యక్షుడు గంగూలీ ఐసిసి ఛైర్మన్ పదవికి వెళతారని అంచనా.

## కోహ్లీ, రోహిత్ రికార్డులు
# సమంచేసిన పాక్ కెప్టెన్




**కరాచి:** క్రికెట్‌లో తిరుగులేని ఫామ్‌తో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ మరో మైలు రాయిని అందుకున్నాడు. న్యూజిలాండ్‌పై రెండో టి20లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న ఈ బ్యాట్స్‌మాన్ ఏకకాలంలో భారత స్టార్ బ్యాట్స్‌మన్లు కోహ్లీ, రోహిత్ శర్మ రికార్డులను సమంచేసాడు. న్యూజిలాండ్ వేదికగాజరుగుతున్న న్యూజిలాండ్, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌ట్రైసిరీస్‌లో తన జట్టుకు వరుసగా రెండో విజయం అందించాడు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజమ్ ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. 148 పరుగుల లక్ష్యంతోబరిలోకి దిగిన పాకిస్థాన్ 10 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యం పూర్తిచేసింది. బాబర్ అజమ్ 53 బంతుల్లో 79 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. క్రిస్ట్‌చర్చ్ వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో బాబర్ ఆజమ్ 28వ అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు. ఈ క్రమంలో టి20ల్లో వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా కోహ్లీపేరుతో ఉన్న రికార్డును సమంచేసాడు. ఈ ఇరువురు ఆటగాళ్లు విరాట్, బాబర్ 84 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌సాధించారు. ఇదేమ్యాచ్‌లో బాబర్ మరో రికార్డుసాధించాడు. రోహిత్‌శర్మ రికార్డునుసమంచేసాడు. టి20ల్లో ఛేదనలో 12 అర్ధసెంచరీల ఆటగాడిగా రోహిత్‌తో కలిసి సమంగా రికార్డుసాధించాడు. ఛేదనలో అత్యధిక అర్ధసెంచరీలుచేసిన ఆటగాడిగా కోహ్లీ 19 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. తర్వాతస్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్‌వార్నర్ ఉన్నాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల జరిగిన టి20 సిరీస్‌లోనూ బాబర్ ఆజమ్‌మం చి ఫామ్‌చూపించాడు. తాజా మ్యాచ్‌లో ఆతడి ప్రదర్శనచూస్తే మరిన్ని రికార్డులుబ్రేక్‌చేసే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.




# బంగ్లాపై భారత్ విక్టరీ
## 59 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి
## పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానం

**సిల్‌హైటి:** బంగ్లాదేశ్‌లోజరుగుతున్న మహిళల ఆసియాకప్‌లో భారత మహిళలజట్టు గాడిలోపడింది. వరుసగా మూడు విజయాల తర్వాత పాక్‌చేతిలో ఓడిన టీమిండియా కీలకపోరులో బంగ్లాదేశ్‌పై విక్టరీనమోదుచేసింది. సెమీస్ అవకాశాలు మరింత మెరుగుపరుచుకుంది. పాక్ మ్యాచ్‌లో విఫలం అయిన టాపార్డర్ ఈసారి చెలరేగింది. ఓపెనర్లు షెఫాలీవర్మ 55 అర్ధశతకం సాధించగా కెప్టెన్ స్మృతి మంధాన 47 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. హార్మన్‌ప్రీత్‌స్థానంలో స్మృతి నాయకత్వ బాధ్యతలుచేపట్టింది. ఓపెనర్లు తొలి వికెట్‌కు 96 పరుగులుజోడించారు. తర్వాత రోడ్రిగ్స్ 35పరుగులుతోరాణించింది. రిచాఘోష్‌నాలుగు, కిరణ్ నవ్‌గిరే పరుగులులేకుండానే క్రీజును వీడారు. దీప్తిశర్మ పదిపరుగులుచేసింది. బంగ్లా బౌలర్లలో రుమానా అహ్మద్‌మూడు, సల్మాఖాతున్ ఒకవికెట్ తీసారు. అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్ ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్‌స్టేజిలో టీమిండియా నాలుగో విజయం నమోదుచేసింది. బంగ్లాదేశ్‌పై 59 పరుగులతేడాతో ఘనవిజయం సాధించి పాయింట్లపట్టికలో మొదటిస్థానం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో భారత బౌలర్ల దెబ్బకు బంగ్లాదేశ్ 20 ఓవర్లలో ఆరువికెట్లను నష్టపోయి 100 పరుగులు మాత్రమేచేసింది. నిగర్‌సుల్తానా 36, ఫర్గానా హక్ 30, ముర్షిదా ఖాతున్ 21 పరుగులతో పర్వాలేదనిపించారు. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో బంగ్లా ఏదశలోనూ విజయం వైపు రాలేదు. షెఫాలీవర్మ రెండు, దీప్తిశర్మ రెండు, రేణుకాసింగ్, స్నేహరాణాలు చెరొక వికెట్‌తీసారు. లీగ్‌దశలో భారతక్ష్ తన చివరిమ్యాచ్‌ను ఈనెల 10న థాయిలాండ్‌తో ఆడుతుంది.

## సిఎస్కే కెప్టెన్ చెన్నైలో ప్రత్యక్షం!



**చెన్నై:** భారత మాజీ కెప్టెన్ మహీంద్ర సింగ్ ధోనీ హటాత్తుగా చెన్నైలో కనిపించాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కి గుడ్‌బై చెప్పిన ధోనీ తర్వాత కేవలం ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతున్నాడు. గత ఏడాది సీజన్ ఆరంభంలో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పుకున్న ధోనీ టీమ్‌పేలవ ప్రదర్శనకారణంగా మళ్లీమధ్యలో కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. కానీ అప్పటికి జరగాల్సి న నష్టం జరిగిపోగా చెన్నైటీమ్ కనీసం ప్లేఆఫ్స్‌కి కూడా చేరుకోలేకపోయింది. ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు భారత్‌లోనే జరుగుతాయని బిసిసిఐ చీఫ్ గంగూలీ వెల్లడించాడు. టోర్నీలోని ప్రతి జట్టు సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు ఆడుతుందని దాదా అన్నాడు. దాంతో 2019 తర్వాత మళ్లీచెన్నైలోని చేపాక్ స్టేడియంలో సీఎస్కే టీమ్ వచ్చే ఏడాదిమ్యాచ్‌లు ఆడుతుంది. ఐపిఎల్ 20202, 2021 సీజన్లను యుఎఇ వేదికగా నిర్వహిస్తే 2022 సీజన్‌ని కేవలం నాలుగు వేదికల్లో నిర్వహించారు. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌వచ్చే ఏడాది మార్చిలోప్రారంభం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసీజన్‌కి సంబంధించిన ఆటగాళ్ల మినివేలం మాత్రం ఈ ఏడాది చివరిలో జనవరిలో జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

వాణిజ్యం

# తగ్గనున్న సబ్బులు, డిటర్జెంట్ల ధరలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి కంపెనీ హిందుస్థాన్ యూని లీవర్ సబ్బులు, డిట ర్జెంట్ ధరలు తగ్గించింది. ప్రొడక్ట్ బట్టి 2 నుంచి 19శాతం మేర ధరలు తగ్గించినట్లు తెలిసింది. ముడిసరకు ధరలు పెరుగుదల నేపథ్యంలో హిందుస్థాన్ యూని లీవర్ సహా ఇతర కంపెనీలు గత కొన్ని నెలలుగా విడతల వారీగా ధరల ను పెంచిన సంగతి విదితమే. ముడిసరకు ధరలు కాస్త అదుపులోకి రావడంతో తగ్గింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సవరించిన ధరలు కలిగిన స్టాక్ నెలాఖరుకు మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. హిందుస్థాన్ యూని లీవర్ విక్రయించే సర్ఫ ఎక్సెల్ లిక్విడ్ 500 ఎంఎల్ ధర ప్రస్తుతం రూ.115 ఉండగా, రూ.112కి తగ్గనుంది. రిన్ డిట ర్జెంట్ కేజీ పౌడర్ ధర రూ. 103 నుంచి రూ.99కి తగ్గనుంది. లైఫ్‌బాయ్ 125 గ్రాముల 4 సోప్‌లు ఉండే ప్యాక్ ధర రూ.140 నుంచి రూ.132కి తగ్గనుంది. 50గ్రాముల డవ్ సబ్బు ధర రూ.27నుంచి రూ.22కి చేరనుంది. తగ్గించిన ధరల సమాచారం ఆ కంపెనీ ఇప్పటికే డిస్ట్రిబ్యూటర్లకు చేరవేసింది. తగ్గించిన ధరలు కలిగిన ఉత్పత్తులు 15 రోజుల తర్వాతే మార్కెట్లోకి వస్తాయని ఒకరు తెలిపారు. సబ్బులు తయారు చేసే మరో కంపెనీ గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ తొలుత ఈ ధరలు తగ్గింపు నిర్ణయం తీసుకుంది. గత నెలలో ఆ కంపెనీ కొన్నింటికి ధరలు తగ్గించగా, మరికొన్ని ఉత్పత్తుల పరిమాణం పెంచింది. రూ.10కు లభించే నం.1 బస్సు బరువును 41 గ్రాముల నుంచి 50 గ్రాములకు పెంచింది.

## 5జికి మారాలంటూ వస్తున్న లింకులపై జాగ్రత్త




**ముంబై, అక్టోబరు 8:** భారత్‌లోని పలు నగరాల్లో 5జి సేవలు అందుబాటు లోకి వచ్చాయి. ఈ 5జి సేవలను అక్టోబర్ 1న నరేంద్ర మోడీ ప్రారంభిం చారు. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ సహా 13 మెట్రో నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే దీన్ని అనువుగా మార్చుకోవాలని సైబర్ నేరగాళ్లు భావిస్తున్నా రు. 4జి నుంచి 5జికి మారాలని మెసేజ్‌ల ద్వారా లింకులు పంపుతున్నారు. ఇది నిజమే అనుకుని చాలా మంది లింక్‌లు క్లిక్‌చేస్తే అంతే సంగతని సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. దేశంలో ప్రధానంగా ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, జియో, బిఎస్‌ఎన్‌ఎల్ టెలికం సంస్థలు ఉన్నాయి. విడియోలో ప్రస్తుతం ఎయిర్‌టెల్, జియో మాత్రమే పలు నగరాల్లో 5జి సేవలు అందిస్తోన్నాయి. ఎయిర్‌టెల్, జియో సిమ్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు ఎపికే ఫైల్స్‌ను లింకుల ద్వారా గంపగుత్తగా పంపిస్తున్నారని సైబర్ నిపుణులు చెబుతున్నారు. అవి మాల్‌వేర్ ఫైల్స్ కావడంతో రహస్యంగా సెల్‌ఫోన్‌లోకి చొరబడతాయని హెచ్చరిస్తున్నారు. ఒక్కసారి చొరబడితే వినియోగదారుడి ఫోన్‌లోని సమాచారం మొత్తం సైబర్ నేరగాళ్లకు చిక్కుతుందని చెప్పారు. అందులో వ్యక్తిగత చిత్రాలు, ఇతర రహస్యాలున్న పక్షంలో వాటిని ఉపయోగించుకుని వాళ్ల బెదిరింపు లకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. గతంలో 3జి నుంచి 4జికి మారినప్పుడు సిమ్ మార్చాల్సి వచ్చే దని, ఇప్పుడా అవ సరం లేదని నిపు ణులు చెబు తున్నారు. 4జి సిమ్‌పైనే 5జి సేవలు పొందే సాంకేతికతను టెలికం కంపెనీలు అందుబాటులోకి తెచ్చాయని వివరించారు. సూచనలకు అను గుణంగా సెల్‌ఫోన్ సెట్టింగుల్లో మార్పులు చేసుకుంటే 5జి సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870


(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 291 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

# కెనరా బ్యాంకులో కొత్త ఎఫ్‌డి స్కీమ్




**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు డిపాజిట్లను పెంచేందుకు తాజాగా ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రకటించింది. 666 రోజుల కాలవ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డి) పథకంపై అత్యధికంగా సాధారణ ఖాతాదారులకు 7శాతం వరకు, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు బ్యాంకు తెలి పింది. రూ. 2కోట్ల కంటే తక్కువ మొత్తం ఎఫ్‌డిలకు ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం వర్తిస్తుందని పేర్కొంది. అలాగే సాధారణ ఎఫ్‌డిల్లో 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య ఎంపిక చేసిన వివిధ కాలవ్యవధు లపై వడ్డీరేట్లను 135 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఈ ఎఫ్‌డిలపై వడ్డీ 2.90 శాతం నుంచి 5.75 శాతం మధ్య ఉంది. సీనియర్ సిటిజన్లకు అదనంగా 50 బేసిస్ పాయిట్ల వడ్డీ లభిస్తుంది. అదేవిధంగా గృహ రుణాలతో పాటు వివిధ లోన్‌లపై కెనరా బ్యాంకు వడ్డీరేట్లను సవరించింది. ఇందులో బ్యాంకు రెపో లింక్డ్ లెండింగ్ రేటు, మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటులను పెంచింది. బ్యాంకు వివరాల ప్రకారం, ఆర్‌ఎల్‌ఎల్ఆర్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 8.80శాతానికి చేరుకుంది. ఎంసిఎల్ఆర్ విషయానికి వస్తే, అన్ని కాలవ్యవధులపై 15 బేసిస్ పాయింట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా ఓవర్‌నైట్, నెల రోజుల కాలపరిమితిపై ఎంసిఎల్ఆర్ రేటు 7.05శాతానికి, మూడు నెలల ఎంసిఎల్ఆర్ 7.40శాతానికి, ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 7.80శాతానికి, యేడాది కాలవ్యవధి ఎంసిఎల్ఆర్ 7.90 శాతానికి పెంచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.